* శ్రీ పి. సుందరయ్య (గన్నవరం) — అధ్యక్షా, వ్యవసాయపద్దు, పశు సంపద పద్దుక్రింద అనవసరమైన స్కీములపై ఎంతో డబ్బు ఖర్చుపెడుతున్నారు. వాటిని తగ్గిస్తే, ఏటేటా సుమారు 2 కోట్ల రూపాయలు మూడవ ప్రణాళికలో మిగిల్చే దానికి వీలుంటుంది. ఆ డబ్బును ఇరిగేషన్‌కొరకు, పంటతెగుళ్లను పోగొట్టటానికి ఖర్చుపెట్టాలి. కోళ్లు, బాతులు, మేకలకొరకు ఖర్చుపెట్టే కార్యక్రమాన్ని నాలుగవ ప్రణాళిక, ఐదవ ప్రణాళికవరకు వాయిదా వేయాలని సూచిస్తున్నాము కమ్యూనిటీ డెవలప్‌మెంట్ కొరకు 5 కోట్ల 76 లక్షల రూపాయలు ఖర్చుపెడుతున్నారు. అందులో 2 కోట్ల, 65 లక్షల రూపాయలు పంచాయితీసమితుల హెడ్‌క్వార్టర్స్ ఆఫీసర్స్‌కు ఖర్చుపెట్టటం జరుగుతున్నది. 30 లక్షల రూపాయలు సోషల్ ఎడ్యుకేషన్‌కోసం ఖర్చుపెడుతున్నారు. ఈ సోషల్ ఎడ్యుకేషన్‌ను కూడ మామూలు ఎడ్యుకేషన్‌లో ఒక భాగంగా కలిపివేసి, ఆ డబ్బును ఇంకా ఎక్కువ స్కూల్స్ నడపటానికి, సమర్థవంతంగా నడపటానికి ఖర్చుపెడితే బాగుంటుంది. ఈ సోషల్ ఎడ్యుకేషన్ స్టాఫ్ కూడ టీచింగ్ స్టాఫ్ యే కాబట్టి, వారినికూడ ఎడ్యుకేషన్ స్టాఫ్‌లో ఇంటిగ్రేట్ చేసి, ఆ మొత్తం డబ్బును ఎడ్యుకేషన్ డెవలప్‌మెంట్‌కొరకు ఖర్చుపెడితే బాగుంటుంది. ఎగ్రికల్చర్ పేరుతో చాలా వాటిపై ఖర్చుపెడుతున్నారు. ఎక్కడైనా ఎగ్రికల్చర్‌లో పెస్టిసైట్స్‌కోసం డబ్బు ఖర్చుపెడితే నాకు అభ్యంతరంలేదు; వెటర్నరీ హాస్పటల్స్ పెట్టే దానికి నాకు అభ్యంతరం లేదు. ఎగ్రికల్చర్ పేరుతో ఇంకా వేటివేటిపై ఖర్చుపెడుతున్నారో ఆ వివరాలు ఇప్పుడు చెప్పలేనుగాని చాలా వాటిపై ఖర్చుపెడుతున్నారు. పంచాయితీసమితులకు ఇచ్చే 5 కోట్ల 76 లక్షల పద్దులో 3 లక్షల రూపాయలు ఇరిగేషన్‌కొరకు ఖర్చుపెడుతున్నారు. కమ్యూనిటీ డెవలప్‌మెంట్, నేషనల్ ఎక్‌స్టెన్‌షన్ కార్యక్రమాలలో వేటికి ప్రైయారిటీ ఇవ్వాలి అన్నదిచూడకుండా, అనవసరమైన వాటిపైనకూడ ఖర్చుపెట్టటం జరుగు

తున్నది. అదేరీతిగా 15 లక్షల 46 వేల రూపాయలు ఫామిలీ వెల్ ఫేర్ సెంటర్స్‌కు ఖర్చుపెడుతున్నారు. కుటుంబనియంత్రణం గురించి ప్రచారంచేయవచ్చును. అది కావలసినవారు ఆపరేషన్ చేయించుకొంటూనే ఉన్నారు. కాబట్టి అందుకొరకు ఖర్చుపెట్టే డబ్బును మెటర్నటీ సెంటర్స్‌కొరకు ఖర్చుపెట్టితే, ఎక్కువ మిడ్ వైవ్స్‌ను వేయటానికి ఖర్చుపెట్టితే ఉపయోగం ఉంటుంది. రూరల్ హౌసింగ్ స్కీముక్రింద ఇళ్లకోసం అప్పులివ్వటానికి ఇదివరకు 30 లక్షల రూపాయలు కేటాయించబడగా, యీ సంవత్సరం 20 లక్షల రూపాయలకు తగ్గించారు. గ్రామసీమల్లో ఇళ్లకొరకు 500 రూపాయలు అప్పుక్రింద ఇచ్చి, పడిపోయే పద్ధతిలో ఇళ్లు కట్టించేదానికన్నా, ఇళ్లస్థలాల కొరకు ఆ డబ్బు వినియోగిస్తే బాగుంటుందని ముఖ్యమంత్రిగారు అన్నారు. అది అమలులో పెట్టమని నేను కోరుతున్నాను ఇళ్లుకట్టుకోమని ప్రతిఒకరికి 500 రు సబ్సిడీఇచ్చి, ఒక స్పెసిఫికేషన్‌లో కట్టుకోమంటే-ప్రభుత్వం ఇచ్చే స్పెసిఫికేషన్‌లో వాళ్లు ఆ 500రు. పెట్టి ఇళ్లుకట్టుకోవటం అసంభవం. అందుచేత ఈ 30 లక్షల రూపాయలు ఇళ్లకొరకు ఇచ్చేదానికన్నా, ఇళ్లస్థలాల కొరకు ఇచ్చినట్లయితే వాళ్లు గుడిసెలు వేసుకొనే దానికైనా వీలుంటుంది. ఇళ్లస్థలాలు ఎక్వయిర్ చేయటానికి ఆరేడు లక్షలకన్నా హెచ్చు ఖర్చుపెట్టటానికి ప్రభుత్వానికి వీలులేనప్పుడు - కనీసం సంవత్సరానికి 30 లక్షల రూపాయలు ఇండ్లస్థలాలకొరకు అప్పులిచ్చినట్లయితే కొంతవరకు యీ ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం అవుతుంది పి డబ్ల్యు డి, బిల్డింగ్స్ హైవేస్ వారు బడ్జెట్‌లో చూపించినదానికి వారు ఖర్చుపెట్టేదానికి ఏమీ సంబంధంలేకుండా ఉంది. ఆడిట్ రిపోర్టుబట్టిచూస్తే-58-59 లో బడ్జెట్ ప్రొవిజన్‌లేకుండా 102 వాటిల్లో, 59 లో 86 వాటిల్లో, 60 లో 133 వాటిల్లో ఖర్చుపెట్టినట్లు తెలుస్తున్నది. ఈ విధంగా బడ్జెట్‌లో ప్రొవిజన్ చూపించకుండా అనేక స్కీమ్సుపై ఖర్చుపెడుతున్నారు. బడ్జెట్‌లో చూపించినవి మానివేసి, కొత్తవాటికి ఖర్చుపెడుతున్నారు, వేసిన బడ్జెట్‌కు ఖర్చుపెట్టేవాటికి ఏమీ సంబంధంలేకుండా ఉంది దానికి కారణాలేమిటో ప్రభుత్వం చెప్పటంలేదు. ప్రభుత్వం సెక్రటేరియట్ బిల్డింగ్స్‌కొరకు కోటి రూపాయలు ఖర్చుపెట్టటానికి నిర్ణయించుకొంది. ఇంతవరకు 10 లక్షల రూపాయిలు ఖర్చుపెట్టారు. ఇంకా 22 లక్షల రూపాయలు యీ సంవత్సరానికి శాంక్షన్‌చేసి ఉన్నారు.

*(Mr Deputy Speaker in the Chair)*

దీన్నిగురించి కమిటీ వేస్తామని అన్నారు. ఆ కమిటీ ఎప్పుడు వస్తుందో, ఏమిచేస్తారో తెలియదు ఈ లోపల డబ్బుమాత్రం ఖర్చుపెడుతున్నారు. ఒక కోటి రూపాయలు అన్నారు. దానిని air condition చేయాలని ఇంకొక proposal ఉన్నది. అంటె మొత్తము ఒక కోటి, యాభై లక్షలతో ఆరంభమై, అది పూర్తి అయ్యేటప్పటికి రెండు కోట్లు అయితే ఆశ్చర్యపడనవసరంలేదు. ఈ రోజు మనకు ఉన్న ఆర్థిక పరిస్థితులలో దీనికొరకు రెండు కోట్లు ఖర్చు పెడుతున్నామన్నమాట. రెండు కోట్లు పెట్టి ఒక Electricity Thermal Stat on కానివ్వండి, లేకపోతె ఒక irrigation project గాని కట్టినట్లయితే, ఒక 20 వేలు ఎకరాలు దానిక్రింద సాగు అవుతుంది. ఎకరాకు 10 బస్తాలు వేసుకొన్నా, రెండు లక్షల బస్తాలు పండుతుంది. బస్తా

ఒకటికి 20 రూపాయలు చొప్పున అమ్ముకొన్నా, సుమారు ఒక 50 లక్షల రూపాయలు ప్రతిసంవత్సరం కూడా వస్తుంది అంటె ఒక సంవత్సరం మీరు పెట్టినటువంటి పెట్టుబడివల్ల రెండు ఏళ్ళలోపలనే మన సంపద అంతాకూడా పెరిగేటట్లు ఉన్నప్పుడు తరువాత ప్రతిసంవత్సరం అది మనకు production గా ఉంటున్నప్పుడు, ఈ విధంగా buildings మీద unproductive expenditure ఎందుకు పెట్టుకోవాలని అడుగుతున్నాను ఈ వేళ అద్దెకు ఇచ్చుకున్న ఇళ్ల కన్నిటికి సంవత్సరానికి ఒక 10 లక్షరూపాలు మిగిలించుకొంటున్నాము. అంటె 5 per cent మిగిలించుకుంటున్నాము కాని ఊరికె 10 లక్షల రూపాయలు వస్తుందని చెప్పి మొత్తము దేశముయొక్క సంపద, సంవత్సరం సంవత్సరం 50 లక్షలో, కోటి రూపాయలో, ఒక irrigation project ద్వారా, వచ్చేటటు వంటిదాన్ని పోగొట్టుకొంటున్నాము. అటువంటి projects కు డబ్బు లేదని నానా కష్టాలుపడుతున్నప్పుడు, ఈ విధముగా డబ్బు ఖర్చుపెట్టడం న్యాయం కాదు. కనుక దీనిని చాలా serious గా ఆలోచించవలెనని కోరుతున్నాను. ఈ సందర్భంలో వారు ఇంకొకటి చెప్పుతున్నారు. ఈరోజు మంత్రులకు ఉండే దానికి కూడా ఇళ్లు దొరకడంలేదు. 1,200 రూపాయలు పెట్టుకొంటేగాని దొరకడంలేదు అని చెప్పుతున్నారు. కాని ఇప్పుడుకూడా, ప్రభుత్వముయొక్క ఇళ్లు ఇతరులకు చౌకగా అద్దెకు ఇస్తున్నారు. ఇతరులయొక్క ఇళ్లు మాత్రము ఎక్కువ ధరలుపెట్టి తీసుకొంటున్నారు. మనకు offices కు కావలసిన space లేకుండా పోతున్నప్పుడు. ఎందుచేత ఈ విధంగా మనము ఎక్కువ డబ్బు ఇచ్చి ఇతరుల buildings తీసుకోవడం, మనం ఇతరులకు అద్దెకు ఇచ్చేటప్పుడు మాత్రం తక్కువధరలకు ఇవ్వడం ! కనుక ఈ విషయాన్ని examine చేస్తే, ఈ ఇళ్ల సమస్య, office accommodation సమస్య కూడా కొంత పరిష్కారం అవుతుందని నా సూచన. తరువాత గ్రామసీమలలో, పట్టణాలలోను మంచినీటి సరఫరాకోసం, drainage కోసం చాలా తక్కువ డబ్బు ఖర్చుపెడుతు న్నారు, drainage సౌకర్యం లేనిదానివల్ల, పట్టణాలు నివాసయోగ్యం కాకుండా అయిపోతున్నాయి. గ్రామాలు చాలావరకు ఇప్పటికే దాదాపు అవుతున్నాయి అనుకోండి ముఖ్యంగా డెల్టాప్రాంతములో ఏ గ్రామానికి వెళ్లాలనుకొన్నా, ఒక ½ మైలు, ఒక మైలు దూరంలోనే ఇక గ్రామం రాబో తుందని ఆ దుర్గంధమే సూచిస్తుంది. గ్రామాలలో ఒకటి సులభమైన పనిచేయవచ్చును. గ్రామానికి 4 మూలల 4 ఎకరాలు భూమికొని ఆ ప్రదేశ ములో గాంధీమహాత్ముడు సూచించినటువంటి latrines లాంటివి, French latrines లాంటివి, గోతులుత్రవ్వి మట్టివేసి పూడ్చేటటువంటివి, ఏర్పాటుచేస్తే చాలా శుభ్రంగా ఉంటుంది. అదొకటే గ్రామాలలో సులభంగా చౌకగా చేయ గలిగిన పని. ఈ స్కీము తప్పితే, ఇంకొకటి అమలుచేయడం సాధ్యంకాదు. దీనివల్ల గ్రామాలలో ఆరోగ్యం బాగుపడుతుంది. కనుక గ్రామంయొక్క నలుమూలలా కొంతభూమి కొనేదానికి ప్రభుత్వము చర్యతీసుకోవలసియుంటుంది.

ఇక పెద్ద పెద్ద పరిశ్రమల విషయానికి వచ్చినపుడు, హైదరాబాదు ప్రభుత్వము ఇదివరకు ఖర్చుపెట్టినటువంటి యేడు కంపెనీలు ఇప్పటికే దివాళా తీశాయి.

ఇంకా యేడు కంపెనీలు liquidation లో ఉన్నాయి. ఇంకొక రెండు ఉన్నాయి. Hyderabad Construction Company ఇది దివాళా తీస్తుందో లేదో, మొత్తానికి దాని purspose అంతా పోయింది. Hyerabad Chemicals and Fertilizers Ltd దీని మీద 25, లక్షలు, 62 వేలు పెట్టుబడి అయితే, దాని యొక్క book value 2 లక్షలు, 66 వేలుకు దిగింది. ఈ రెండు కంపెనీలు ఏ రీతిగా సవ్యంగా పని చేస్తూన్నాయో అది ఆశ్చర్యంగా ఉన్నది. దాంట్లో ప్రభుత్వము పెట్టిన డబ్బుపోతున్నది. సరే చిన్న చిన్న వాటిని వదలివేయండి ఈ రోజు సిరిసిల్లా బిర్లాగారికి స్వాధీనం చేసిన కంపెనీలు ఉన్నవి. ఈ బిర్లాగారికి ఎంత పలుకుబడి ఉన్నదంటే, అతనని ఎవరు పట్టి పగ్గం కట్టడానికి వీలు అవుతుందో చెప్పడానికి వీలులేదు. నిన్న కార్మికుల గురించి కాంగ్రెసు పార్టీలో ఉన్నవాళ్లు చెప్పారు. ఇతరులుకూడా చెప్పారు. ఆయన చేస్తున్నటువంటి పనులు. పోనీ కార్మికుల సంగతి వదలివేయండి. 1953 లో ఆయనకు మిల్లు స్వాధీనంచేస్తూ 3 కోట్లు, 45 లక్షలు, దానిమీద మనం పెట్టిన అప్పులు కొంత తీసివేసుకొని సంవత్సరానికి 19 లక్షలు రూపాయలు చొప్పున అసలు మీద instalment కట్టాలని, వడ్డీ సంవత్సరానికి కొంత కట్టాలని ఇస్తే, గత 4, 5 ఏళ్లుగా ఆయన కట్టడంలేదు. దాని పర్యవసానంగా ఈ రోజు 2 కోట్లు 67 లక్షలు అప్పు ఇంకా మన ప్రభుత్వానికి కట్టాలి అదికాకుండా, ఉంటె సంవత్సరం సంవత్సరం కట్టవలసిన instalments కాకుండా, interest క్రింద 78 లక్షలు కట్టవలసి యుంటుంది. కాని, గత అయిదేళ్లుగా వారు కట్టడంలేదు. అసలు మొత్తం కంపెనీకి ఉన్నటువంటి పెట్టుబడి, 1959 సెప్టెంబరు ఆఖరుకు రెండు కోట్ల 94 లక్షలు, మొత్తం paid up capital అని ఉన్నది. దాంట్లో మన ప్రభుత్వానికి 2 కోట్లు, 65 లక్షలు అప్పు క్రింద ఇచ్చుకోవలసియున్నది. దీనికి ఇంకా అనేక ఇతర facilites ఇచ్చిన విషయంకూడా ముఖ్యమంత్రిగారికి తెలుసును. అటువంటప్పుడు, ఆయన మనకు ఇవ్వవలసినటువంటి డబ్బు ఇవ్వడంలేదు. interest కూడా కట్టడంలేదు. కాని, బిర్లా చాలా పెద్ద శతకోటీశ్వరుడు కాబట్టిఅతనిని ఏమీ అనలేని పరిస్థితిలో ఉండడం అనేది ఏవిధంగా సవ్యమో ఆలోచించవలసిందని కోరుతున్నాను. తరువాత, కార్మిక సంఘాల విషయమై, నిన్న కార్మిక మంత్రిగారు చెప్పుతూ, ఒక్కొక్క పరిశ్రమకు ఒక్కొక్క యూనియన్ ఉండడం మంచిదని చెప్పారు. కాని ఈ విధంగా అనేక యూనియన్లు వస్తున్నప్పుడు, వీటికి code of discipline ఒకటి ఉండాలని చాలామంది సభ్యులు చెప్పారు. దానిని పభుత్వము ఎందుకు అమలు జరపడంలేదు ? ఏ యూనియన్‌లో ఎక్కువమంది సభ్యులు ఉంటారో, దానితోనే సంప్రతింపులు జరుపుతామని అంటున్నారు. మేము మొట్టమొదటనుంచి ఒక విషయం చెప్పుతున్నాము. ఏ యూనియన్ అయినా సరే, నూటికి పదిహేనుమంది, 20 మంది కార్మికులను పెట్టుకొనిఉంటె, అటువంటి యూనియన్స్‌లో ఉన్నటువంటి కార్మికుల ప్రతినిధులతో సంప్రదించే విధముగా చేయకుంటే దానిని తీసిపారేసి ఏ యూనియన్‌లో ఎక్కువమంది సభ్యులు ఉంటారో దానినే recognise చేస్తాము, అదేవిధంగా ప్రభుత్వము code of discipline పెట్టారు. పోనీ ఆ విధంగా చేసినా, కార్మికులకు కొంత మేలు

ఉంటుందేమో అనుకొంటె, సింగరేణి కాలరీస్ దగ్గర, ఇంకా అనేకచోట్ల branches లో తక్కువ సభ్యులు ఉన్నప్పటికీ కూడా వారితో సంప్రతిస్తున్నారు. వారిని పిలవవద్దు అని అనను కాని అటువంటప్పుడు మిగిలిన కేంద్రాలలో, మిగిలిన పరిశ్రమలలో ఉండేటటువంటి I. N. T. C. కి సంబంధించినటువంటి, A. N. T. C. కి సంబంధించినటువంటి H. T. C. కి సంబంధించినటువంటి యూనియన్లు ఉంటె, వాటికీ కూడా అటువంటి హోదా యివ్వాలికదా. వారిని కూడా ఎందుకు పిలవరు? code of discipline ఎందుకుగాను అమలు జరపకూడదు? పోనీ, కొత్త code of discipline ప్రకారం అయినా, ఏ యూనియన్‌లో అయినాసరే, కార్మికులు 10, 15 మంది సభ్యులుగా వున్నట్లయితే, అటువంటివి సంప్రదించి, ఒక పరిష్కారం కావాలని చేసినట్లయితే, మాకేమీ అభ్యంతరం లేదు. కాని అన్నిటిని సమానంగా implement చేయవలసిందని మేము కోరుతున్నాము. తరువాత రాయలసీమ కరువు గురించి మరొక పర్యాయం నేను ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకురావలసి యుంటుంది. ఈ సంవత్సరం మరల దురదృష్టవశాత్తు వర్షాలు ఇదివరకు పడలేదు. గత నాలుగేళ్ళతోపాటు ఈ సంవత్సరం కూడా అదేవిధంగా ఉంటున్నది పరిస్థితి. ఈరోజు అక్కడ పరిస్థితులు ఏ విధంగా వున్నాయనే విషయం గురించి నిన్ననే ఒక మిత్రుడు జాబు వ్రాశాడు. ఇతర విషయాలతోపాటు ఈ కరవు పరిస్థితి విషయం కూడా మామూలుగా వ్రాశాడు. ఆ జాబులో ఈ విధంగా వుంది —

"విత్తనం గింజలు ఏమీ దొరకడంలేదు, గత సంవత్సరం కూడా పంట లేకపోవడంతో విత్తనపు గింజలు ఎవరిదగ్గర లేవు. ఫలితంగా ఇంటిలో ఎనుములు, కొద్దో గొప్పో బంగారం అమ్మి గింజలు కొంటున్నారు—"

అంటె ప్రతివారి దగ్గర బంగారం వుంటుందని కాదు. మెడలో కాస్తా కూసో ఉన్నా ఏదైనా మిగిలితే అదే కాబట్టి దానినికూడా అమ్ముకొని గింజలు కొంటున్నారన్నమాట.

పనులు లేక జీవిస్తున్నారు. పరిస్థితులు మహా బాధాకరంగా ఉన్నాయి. ఏ గ్రామంలోను రోడ్లు పనులుగాని, కరువు పనులుగాని లేవు మా ఊరిదగ్గర (అంటె పెద్దవడుగూరు, గుత్తి తాలూకా)ఎగువ కాలవ పని పూర్తిగా నిలిపివేసినారు. పారలు, గడ్డపారలు, పికాశలు అన్నీ వాపసు తీసుకొంటున్నారు. మా గ్రామంలో sanction అయిన రోడ్లు పనులు కొంత మొదలుపెట్టి నెలరోజుల క్రిందట ఆపివేశారు. ఇది contractors యొక్క నిర్లక్ష్యమో అధికారుల నిర్లక్ష్యమో యెవరూ చెప్పలేరు. గవర్నమెంటు డబ్బు ఇవ్వలేదని కంట్రాక్టర్లు అంటారు contrator పని చేయడంలేదని officers అంటున్నారు. ఫలితంగా అనేక మంది బీద ప్రజలు ఎర్రగుంట్ల వద్ద రాళ్ళు కొట్టడానికి పోతున్నారు. నిన్న మొన్న మా గ్రామం నుంచి, అంటె చింతల చెరువు గ్రామం నుంచి, దాదాపు 400 మంది ఎర్రగుంట్లకు పోయారు. ఇంటిలో భార్యను కొడుకులును, బిడ్డలును విడిచిపెట్టి పోయేటటువంటి మగవాళ్ళనుచూచి కుటుంబాలంతా ఏడుస్తున్నాయి. నిన్న మా ఊరి హరిజనవాడ అంతా గగ్గో

లుగా ఏడ్చారు. అంతా పోతున్నారని మధ్య తరగతి బీద రైతులంతా ఉన్న కాస్తో కూస్తో బంగారము కుదువపెట్టి లేక అమ్ముకొని కాలము గడుపుతున్నారు బహుశ, ఇక్కడ ఉన్న 700 కుటుంబాలలో ఒక 30, 50 మాత్రము బంగారం అమ్మని కుటుంబాలు ఉండవచ్చును. పది పదిహేను రోజులలో వర్షాలు రాకపోతే పరిస్థితులు తీవ్రతము అవుతాయి. ఇప్పటికే చిల్లర దొంగతనాలు, పశువుల దొంగతనాలు హెచ్చు అయినాయి. మేకలు, పశువులు, ఇక్కడ లేవు.

ఇది ఒక typical ఉదాహరణమన్న మాట. అక్కడ ఉన్న పరిస్థితి గురించి ఒక మిత్రుడు మామూలుగా జాబు వ్రాస్తూ అక్కడి పరిస్థితిని గురించి తెలిపినటు వంటిది. ఈ విధంగా అనేక గ్రామాలలో పరిస్థితి ఉన్నది. కాల్వల మరమ్మతు పనిని, బావుల పనిని తగ్గించడం కాకుండా, మరింత ముమ్మరంగాచేసి వారిని ఆదుకొనవలసివుంది దీనిలో ఎక్కువ శ్రద్ధతీసుకొనవలసి వుంది. ఈ విధంగా అన్ని డిపార్టుమెంట్సు గూర్చి చెప్పవచ్చును. కొన్ని ముఖ్యమైన వాటిని గూర్చి మాత్రం ప్రభుత్వ దృష్టికి తీసుకువస్తున్నాను. ఈనాడు దేశంలో నాయకులంతా జాతీయ సమైక్యత గూర్చి ఉపన్యాసాలు చెబుతున్నారు. అయితే ప్రభుత్వం అవలంబిస్తూన్న విధానం జాతీయసమైక్యత దారితీస్తుందా? అని నేను ముఖ్యమంత్రిగారిని అడుగుతున్నాను. ఇది చాలా సీరియస్‌గా ఆలోచించ వలసిన విషయమని విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ మధ్య జాతీయసమైక్యత పేరుతో ఫారెస్ట్ సర్వీసెస్, మెడికల్ సర్వీసెస్ మొదలైన వాటన్నింటిని ఆల్ ఇండియా సర్వీసెస్‌గా చేయాలని ముఖ్యమంత్రుల సమావేశంలో నిశ్చయించినట్లుగా తెలుస్తున్నది. స్కీము తయారుజేయమని కేంద్రం రాష్ట్రాలకు పంపినట్లు,వీరుఇంకా పంపలేదని తోస్తున్నది. దీనిని ముఖ్యమంత్రులు ఎలా ఒప్పుకున్నారో నాకు అర్థం కావడంలేదు. ఇవన్నీ ఆల్ ఇండియా సర్వీసెస్‌గా చేసేస్తే యిక రాష్ట్రాలకు మిగిలేది ఏమిటి! ఇవన్నీ state subject వీటికి సంబంధించి స్థానికంగా వుత్పన్నమయ్యే సమస్యలను పరిష్కరించుకొనడానికి ఆయారంగాలలో మనకు experts వున్నారు. ఎంతో అనుభవం కలిగిన వారు వున్నారు. ఇప్పుడు ఐ. ఎ. ఎస్. ఆఫీసర్సుకు, ఇతర ఆఫీసర్సుకు జీతాలలో ఎంతో తేడా వున్నది; హోదాలో కూడా వున్నది. ఏరాష్ట్రానికి సంబంధించిన subject ఆ రాష్ట్రంలోని experet ను వుపయోగించుకుని సమర్థవంతంగా నడుపుకొనడానికి అవకాశము ఉంది.ఇప్పుడు ఆల్ ఇండియాసర్వీసెస్ పేరుతో బ్రిటిష్‌సామ్రాజ్యకాలంలోవలెచేస్తే మాత్రం అది దేశాన్ని ఎక్కడకు తీసుకు వెడుతుందో నాకు అర్థం కావడంలేదు. ఇది జాతీయ సమైక్యతకు దారితీస్తూందా లేక విచ్ఛిన్నతకు దారితీస్తుందా? యోచించాలి ఈ మధ్యపత్రికలలో చూస్తున్నాం పోలీసు సర్వీసెస్‌కు కూడ ఆల్ ఇండియా సర్వీసెస్‌గాచేసి కేంద్రం నుండి ముఖ్యమైన పోలీసు ఆఫీసర్సును రాష్ట్రాలకు పంపవలయునని ఆలోచిస్తున్నట్లుగా తోస్తున్నది. ఇది ఏ విధంగా జాతీయ సమైక్యతకు దారితీస్తుంది! సజ్యుడిషియల్ సర్వీసెస్ గూర్చి కూడా అదే విదంగా చెబుతున్నారు ఒక ప్రాంతంనుండి జడ్జిలను తీసుకువచ్చి యింకొక ప్రాంతంలో నియమిస్తే అక్కడ న్యాయంచేకూరుతుంది అనుకుంటున్నారు. ముఖ్యమంత్రిగారు దీనిని గూర్చి చెప్పారు. తన పదవుని వుపయోగించుకుని

తన బంధువులకు, స్నేహితులను అధికారాన్ని వుపయోగించవలయుననే వారు ఎక్కడవున్నా ఆ విధంగా చేస్తారు. అందువలన బయటివారెవరో రావడంవలన న్యాయం చేకూరుతుందను కోవడం సరికాదు. రెండవది, కేంద్రంలోని వారి జీతాలు మనవారికంటె ఎక్కువగా వున్నాయి. ఆ విషయాన్ని మాత్రం గమనించడంలేదు. జాతులలో సమానత్వం తీసుకురమ్మంటే తీసుకురారు. వారి హోదా పెంచడానికి ప్రయత్నించరు. ఇది ఏ విధంగా జాతీయసమైక్యతకు దారి తీస్తుందని అడుగుతున్నాను. అలాగే రివర్ బోర్డు విషయం తీసుకోండి. నిజమే ఇది ఒక్క ఆంధ్రదేశంలో నేపుట్టి సముద్రంలో కలవడంలేదు మూడు, నాలుగు రాష్ట్రాలలో ప్రవహిస్తున్నాయి. ఈ విధంగా చేయడంవలన ఆయారాష్ట్రాలలోని సమస్యలు పరిష్కరింపబడతాయా, ప్రతి రాష్ట్రంలోని ప్రతి విషయానికి ఢిల్లీ నుండి ఆర్డర్సు రావడం సమంజసంగావుంటుందా ? ఆయారాష్ట్రాలలోని expert కూర్చొని, సంప్రదించుకుంటే యివి పరిష్కరింపబడతాయి గాని, యీ విధంగా చేయడంవలన మాత్రం పరిష్కరింపబడవని మనవి జేస్తున్నాను. ఈ ధోరణి సరియైనదికాదు. ఇదివరకు ముఖ్యమంత్రిగారు కూడా అన్నారు. టాటాలు, బిర్లాలకు 400 కోట్ల రూపాయలవరకు వడ్డీలేకుండా యిస్తారు, మనం సింగరేణి కాలరీస్ కొరకు 20 కోట్లరూపాయలు అప్పుగా యివ్వండి అంటే, దీనిని మా చేతికి యిస్తే యిస్తాము అనే ధోరణి అవలంభిస్తున్నారు ! అని అన్నారు అయితే ఈ అన్యాయం ఒక్క ఆంధ్రదేశానికే జరుగుతున్నదని అనడంలేదు. అస్సాంలో ఆయిల్ రిఫైనరీగూర్చికూడా పేచీ వచ్చింది. బీహార్‌లో బొగ్గు, మాంగనీసు గనులవద్దకూడా అటువంటి పేచీ వచ్చింది. బెంగాల్ బొగ్గుగనులను ఒకప్పుడు కేంద్రం స్వాధీనం చేసుకోవాలనుకుంటే అప్పుడు బి. సి. రాయ్ గారు దానిని స్టేట్ సెక్టర్ అంటే ఏమిటో చెప్పి దానిని నిలపెట్టారు. మన ముఖ్యమంత్రిగారు సింగరేణి కాలరీస్ కేంద్రంయొక్క యాజమాన్యంలోకి పోకుండా ప్రయత్నిస్తామని హామీయిచ్చారు. ప్రాగా విషయంలో కేంద్రంయొక్క దృక్పథం ఏమిటి ? కేంద్రం యొక్క వైఖరి మాత్రం రాష్ట్రాల సౌభాగ్యానికి ఎంతమాత్రం దారితీసే విధంగా లేదు. ఈ సందర్భంలో రైల్వే జోన్ గూర్చికూడా చెప్పాలి. ప్రత్యేకంగా ఆంధ్ర దేశానికి రైల్వే జోన్ కావాలని నేను అనడంలేదు. ఏ expert ను అడిగినా ఒకవిషయం చెబుతారు. ఇప్పుడు వున్నది చాలా పెద్దది అయిపోయింది, అందువల్ల effecient గా నడవడంలేదు. దీనిని విభజించడానికి రైల్వే బోర్డు proposals తయారుజేసిందికూడా ఆ విధంగా దీనిని విభజిస్తే, ఆంధ్రదేశంలోకి ఎక్కువభాగం వస్తుంది. ఇది ఒక రాజకీయ కారణం అని మేము యివ్వము అంటున్నారు. అదేవిధంగా పోస్టల్ సర్కిల్సు విషయంకూడా వుంది. బెజవాడలో ఒక సర్కిల్ వుంది, హైదరాబాదులో ఒకటి వుంది. విజయవాడలో చాలా పెద్దది అయిపోయింది. దానిని రెండు జోన్సుగా చేయమని కోరితే దానిపై కేంద్రంలోని అధికార్లు ఏ విధంగా ఆలోచిస్తున్నారో చూడండి. హెడ్ క్వార్టర్సు తీసుకెళ్ళి మద్రాసు తీసికెళ్లాలనుకుంటున్నారు. ఇది జాతీయ సమైక్యతకు ఎంతవరకు దారితీస్తుందో ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

విద్యా విధానం చాల ముఖ్యమైనది చాలమంది నాయకులు జాతీయ సమైక్యత కావాలంటే విద్యాబోధన గురించి సరైన అవగాహన లేకపోతే సాధ్యం కాదన్నారు నేను ఒప్పుకొంటాను అకాడమికదృష్ట్యా విశ్వవిద్యాలయాలలో ప్రాంతీయ భాషలో చదువు చెప్పకపోతే విద్యావిధానాన్ని పెంపొందించడం అసాధ్యం, standards పెంచడం అసాధ్యం అని వైస్-ఛాన్సలర్సు, యింకా యితర విద్యావేత్తలుకూడ అంగీకరించిన విషయమే. కాని, నిన్ననో, మొన్ననో, ముఖ్యమంత్రి సంజీవరెడ్డిగారు ఇంగ్లీషు, హిందీ రెండుభాషలుకూడ మీడియంగా వుండే కాలేజీలు ఆంధ్రప్రదేశ్‌లో వుండాలి అని ఉపన్యసించారు. తెలుగును 'కాదు' అనకుండానే ఇంగ్లీషు, హిందీ మీడియంగా వుండే కాలేజీలు వుండాలన్నారు. విద్యాశాఖ మంత్రి పి. వి. జి. రాజు గారు విద్యార్థులే ఇంగ్లీషులో వ్రాయదలచుకుంటే ఇంగ్లీషులోను, తెలుగులో వ్రాయదలచుకుంటే తెలుగులోను వ్రాయడానికి వారికే option యిస్తే సమస్య పరిష్కారం అవుతుంది అన్నారు. ఇద్దరికీకూడ నేను వినయపూర్వకంగా ఒక విజ్ఞప్తి చేస్తున్నాను. ఈ నాడు విశ్వవిద్యాలయాలలో ఉన్నత చదువులకు చాల కొద్ది మంది మాత్రమే వస్తున్నారు వారుకూడ ప్రజలతో సంబంధం లేకుండా, ప్రజల భాషలో విద్య నేర్చుకోలేక, మాట్లాడలేక, ఏ ఉద్యోగస్తునిగానో, అధికారిగానో, పలుకుబడిగలవానిగనో తయారవడం జరుగుతోంది. అది ఒక ప్రత్యేక category గా వుండవలసి వస్తోంది. బ్రిటిష్‌వారి పాలనలో ఇంగ్లీషు నిర్బంధంగా నేర్పినపుడు నేర్చుకొన్నాము. చాలమంది పాండిత్యం సంపాదించారు. నైజాం ప్రభుత్వం కాలంలో చిన్నప్పటినుంచి ఉర్దూలో నేర్చుకొని చక్కని పాండిత్యం సంపాదించినవారు వున్నారు. అయితే యీ ఉన్నత విద్య వుద్దేశ్యం కేంద్రప్రభుత్వంలో కావలసిన ఉద్యోగులను, రాష్ట్ర ప్రభుత్వంలో కావలసిన ఉద్యోగులను, తయారుచేయడానికి విశ్వవిద్యాల యాలలో మైన్ కావడానికి మాత్రమేనా ? ఈ ఫీల్డ్సులో కావలసిన కొద్దిమందిని తయారు చేయడానికేనా యీ వున్నత విద్య ? మొత్తం ప్రజలందరినీ దృష్టిలో పెట్టుకొని, 50 ఏండ్లయినా, 100 ఏండ్లయినా, మాతృభాషలో ఉన్నతవిద్య నేర్చుకోడానికి ఒక ప్రాతిపదిక కావాలి. ఈనాడు, పుట్టిన ప్రతివాడు 5 వ తరగతి కంటె పైకి పోలేని పరిస్థితులలో అందరికీ యూనివర్శిటివిద్య యివ్వగలిగే అవకాశం యింకొక పది ఏండ్లలోనైనా వస్తుందని నేననుకోవడం లేదు. అందుచేత 50 ఏండ్లకు ఒక ప్లాను వేయండి ప్రజలందరకు సంబంధించిన భాష కావాలి తప్ప యీనాడు కొంతమంది స్పెషలిస్టులను, ఎక్స్‌పర్టులను తయారు చేయడమేకాదు మనకు కావలసింది ఈ సమస్య ఆవిధంగా పరిష్కారం కాదు. అయితే పరిష్కార మార్గం ఏమిటి ? భారతీయ సమైక్యతకు హిందీ భాష నేర్చుకోవాలన్నారు అయితే, అందరూ నేర్చుకోవాలని నిర్బంధం చేయడం అవసరమా ? ప్రజలు రెండుమూడు భాషలు నేర్చుకోనే స్థితికి వచ్చినప్పుడు ఎవరు కాదంటారు, అంతా నేర్చుకుంటారు హిందీ, ఇంగ్లీషే కాదు. రష్యన్ భాష కూడ నేర్చుకుంటాము. ప్రపంచమంతా సమైక్యం చేయడానికి నాలుగైదు భాషలు కావాలంటేకూడ నేర్చుకోవచ్చు. కాని, ఆ దశ, ఆ శక్తి మనకు

వెనువెంటనే వస్తుందని ఎవరూ అనుకోవడం లేదు. హిందీ భాష ఎవరికి అవసరం ? ఇతరరాష్ట్రాలకుపోయి కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు చేసే మన స్టేటువారికి, కేంద్ర ప్రభుత్వంలో ఉద్యోగాలు చేసేవారికి, ఇతర సాంఘిక, రాజకీయ మార్గాలవలం బించేవారికి హిందీ భాష అవసరం అటువంటివారు హిందీభాష తప్పకుండా నేర్చుకుంటారు. కాని యిప్పుడు 5 వ తరగతి నుంచీకూడ హిందీ భాషను కంపల్సరి చేసి పాస్ మార్క్స్ వస్తేనే అవతలి తరగతికి ప్రమోట్ చేస్తామం టున్నారు విద్యా విషయకమైన స్టాటిక్‌టిక్స్ చూస్తే మొదటి తరగతిలో 5 లక్షలమంది వుంటే 5 వ తరగతి వచ్చేసరికి 2 లక్షలమందికంటే ఎక్కువ చదవడం లేదు. ఎస్ ఎస్. ఎల్ సి. కి వచ్చేసరికి 25—30 వేలమంది కంటే ఎక్కువమంది అడ్మిట్ అయ్యేవారు లేరనేసంగతి మనకందరకూ తెలిసినదే. ఈ చదివినవారందరూ ఇతర రాష్ట్రాలకువెళ్లి కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు చేస్తారా ? హైద్రాబాదులో కేంద్రప్రభుత్వ ఉద్యోగాలు చేసేవారికి తెలుగు వచ్చినా యిబ్బంది లేదు అందువల్ల, హిందీని కంపలసరీ చేసి అందులోకూడ పాసయితేనే పైతరగతికి ప్రమోషను అనేది పెట్టకూడదు. అన్ని స్కూల్సులోను హిందీ నేర్పే ఏర్పాటు చేయాలి. హిందీ నేర్చుకొని పాసయినవారికి మెరిట్ వుందని ఆ క్వాలిఫికేషను యివ్వవచ్చు అంతేకాని, పాస్ కాకపోతే పైతరగతి పోవడానికి వీలు లేదు అంటే, యిది దైనందిన జీవితానికి ఉపయోగపడకుండా, అసంతృప్తిని కల్గిస్తుంది. ఇటువంటి ఆర్డరును ప్రభుత్వం జారిచేసింది ఆంధ్రప్రదేశ్‌లో ఏ ఉద్యోగిఅయినా హిందీగాని, ఉర్దూగాని మూడేండ్లలో నేర్చుకొని, పరీక్ష పాస్‌కాకపోతే ఇంక్రిమెంట్సు ఆపు చేస్తాము అన్నారు. హైదరాబాదులో రెండుభాషలు కలిసివున్నాయి కాబట్టి రెండవభాష నేర్చుకోవాలని కంపెల్ చేసినా అర్థం వుంది. కాని మొత్తం రాష్ట్రంలో ఏ ఉద్యోగస్తుడైనా హిందీగాని, ఉర్దుగాని నేర్చుకోకపోతే ఇంక్రిమెంట్సు ఆపుచేస్తామనడం ఏ రీతిగా న్యాయమో నాకు అర్థం కావడం లేదు నేర్చుకున్నవారికి అదనంగా ఇంక్రిమెంట్సు యిస్తాము అంటే సంతోషం.

ప్రపంచంలో వుండే విజ్ఞానం నేర్చుకోవాలన్నా, సైన్సుకు సంబంధించిన విషయాలు నేర్చుకోవాలన్నా ఇంగ్లీషు అవసరం కాబట్టి నేర్చుకోవాలి అంటున్నారు. డోర్ ఆఫ్ ది వరల్డ్ గా ఇంగ్లీషుభాష వుంటున్నది కాబట్టి నేర్చుకోవాలంటున్నారు ఇందుకు నాకభ్యంతరం లేదు. ఏదో ఒకభాష మొదలు పెట్టితే నేర్చుకుంటారు మూడవ తరగతి నుంచి ఇంగ్లీషు భాషను కంపల్సరీ చేయబోతున్నాము అని, ఇదివరకే నిర్ణయం తీసుకున్నాము అని విద్యాశాఖ మంత్రిగారు ప్రకటించారు. మూడవ తరగతినుంచి ఇంగ్లీషు నేర్చుకుంటే విశ్వవిద్యాలయాలలో చదివేవారికి ఉపయోగిస్తుందంటారు. కాని మూడవ తరగతి నుంచి నేర్చుకున్నవారిలో విశ్వవిద్యాలయపు విద్యకు ఎంతమంది వెడుతున్నారు? సౌకర్యాలు కలుగజేసి సైన్సు చదివేవారికి ఇంగ్లీషులోకూడ పాస్ అవ్వాలనేది పెట్టవచ్చు. ఇంగ్లీషు పాస్ అయినవారికే యూనివర్శిటీలో సైన్సు కోర్సులో సీటు యిస్తాము అనవచ్చు. తెలుగువున్నా, అడిషినల్‌గా ఇంగ్లీషు అవసరమని చెప్పవచ్చు. కాస్తో, కూస్తో చదువుతో—5 వ తరగతితో

ముగించేవారు, 7 వ తరగతితో ముగించేవారు నూటికి 90 మంది వుంటున్నప్పుడు వారందరిచేత నిర్బంధంగా ఇంగ్లీషు చదివించడం విద్యాభివృద్ధికి తోడ్పడదు. హిందీ, ఇంగ్లీషు కూడ నేర్పాలనుకుంటే ఒక తరగతినుంచి రెండూ నేర్పడానికి ఏర్పాటు చేయండి. నేర్చుకోగలవారు నేర్చుకుంటారు. ఫెయిలయితే పై తరగతికి పోవడానికి వీలు లేదు అనేది మాత్రం పెట్టకూడదని నా సూచన హిందీ క్లాసు వేరే పెట్టి పాస్ అయితే మెరిట్ క్రింద భావించవచ్చు అంతే కాని పాస్ కాకపోతే పై సెక్షనులోనికి పోవడానికి లేదు, భవిష్యత్తు లేదు అనే విధంగా మాత్రం చేయకూడదు ఏడు ఏళ్ల ఇంటిగ్రేటెడ్ కోర్సువచ్చి ఎలిమెంటరీ కోర్సు అయిపోతే, 12 వ సంవత్సరంనుంచి ప్రతి స్కూలులోనూ ఆప్షనల్ ఏర్పాటు చేయవచ్చు 12 ఏండ్లలోపు వయస్సుగల ఓడ్డ చిన్నతనం నుంచీ రెండు మూడు భాషలు నేర్చుకుంటాడనే ఉద్దేశంతో కంపల్షన్ పెట్టితే ఏ భాషలోకూడ పాండిత్యం లేకుండా పోతారు అట్టి పరిస్థితి మాత్రం తేవద్దని కోరుతున్నాను. ఈ విధంగా హిందీ, ఇంగ్లీషు భాషలు నిర్బంధం చేస్తే జాతి సమైక్యతకు దారితీయకుండా వేర్పాటు కలలు వేస్తుందనే భయం నాకు వున్నది. అందువల్ల మంత్రులు దీనిని జాగ్రతగా ఆలోచించవలసియున్నది మొత్తానికి ఈ దృక్పథం ఎందుకు వస్తోంది అంటే జాతీయ సమైక్యతకు దగ్గర మార్గం అని. ఒకే రాష్ట్రం ఉంటే అన్నీ ఢిల్లీలోనే ఉంటాయి—జాతీయ సమైక్యత అది; అన్ని భాషలవారు హిందీ నేర్చుకుంటే అది జాతీయ సమైక్యత అందరూ ఇంగ్లీషు నేర్చుకుంటే, హిందీ నేర్చుకుంటే బాగానే ఉంది కాని అది మార్గం కాదు అవకాశాలు ఉన్నప్పుడు అందరూ నేర్చుకుంటే నేర్చుకుంటారు. ఈ లోపల అవకాశం ఉంటే భాషను నేర్చుకుంటే బాగుంటుంది మూడు భాషలలో medium of instruction పెట్టి ఏర్పాటు చేస్తామంటే ఒకటి రెండు కాలేజీలకు పెడితే పెట్టవచ్చును ప్రభుత్వం కేంద్రంలోనూ ఇక్కడ ఇంగ్లీషులో జరుగుతూంటే, ఇక ముందు హిందీలో జరుగబోతూంటే, తెలుగులో ఎవరు నేర్చుకుంటారు? ఉద్యోగాలు రావనేది చిన్న aspect కాదు. తెలుగులో నేర్చుకోవాలన్నా నేర్చుకునే సమస్య రాదు జాతీయ సమైక్యత అనే పేరుతో కేంద్రీకరణ అనేది జరుగుతోంది Central Services ఎక్కువ చేయడం, River Boards, పరిశ్రమలు అన్నీ కేంద్రం తీసుకునే ధోరణి ఇది ఎక్కువ taxation ఇదివరకే తీసుకున్నారు. సేల్సుటాక్సు మెల్లిమెల్లిగా తీసుకుంటున్నారు కేంద్రీకరణ జరుగుతోంది కాని జాతీయ సమైక్యత జరగడం లేదు. ఎడ్యుకేషన్ విషయంలో ఇదే జరుగుతోంది. కేంద్రం ఎంతో డబ్బు ఖర్చు పెట్టి హిందీని బోధనా భాషగా చేయగలుగుతోంది హిందీలో 'లా' పుస్తకాలు translate చేయడానికి పరిపాలనా వ్యవహారం నడపడానికి మూడు నాలుగు కోట్లు ఖర్చు చేస్తున్నారు. ఆ విధంగా రాష్ట్రాలు ఖర్చు పెట్టి ఆయా భాషల విషయంలో చేయగలవా అంటే చేయలేవు. తరువాత హిందీలోనే తయారు చేశాము, అందులోనే నేర్చుకోవాలంటే అది జాతీయ సమైక్యతకు దారి తీయదు, విచ్ఛిన్నతకు దారి తీస్తుంది. హిందీకి ఆ స్థానం రాదు, ఎప్పటికి ఇంగ్లీషును పట్టుకొని ఊగే

పరిస్థితి ఉంటుంది  ఈ రకమైన పాలసీని జాతీయ సమైక్యత అనే పేరుతో తీసుకోడం వల్ల రాష్ట్రాలకు ఉన్న కొద్ది అధికారాలు ఇంకా సంకుచితమై పోతున్నాయి  ప్లాన్ ఆ కొంత మేరకైనా జయప్రదం కావాలంటే ఇవన్నీ మంత్రివర్గం, డిపార్టుమెంటులు పరిశీలించాలని కోరుతూ ముగిస్తున్నాను

*Sri P Anthony Reddy* (Ananthapur) Mr Speaker, Sir, our Chief Minister while introducing the Demand, really made a very frank statement He never denied that there are certain defects in the administration There are certain frailties among our officials Eevery one of us, the members of the legislature and the public should co-operate in order to minimise these things This reminds me Sir, of the statement made by Henry Clay once that "Good Government is a trust The officials of the Government are trustees and the trust and the trustees are created for the benefit of the people" If this wise statement of Henry Clay is attempted to be implemented, I am sure our administration will be better, purer and more efficient and it will lead to the well-being of the people at large Unfortunately Sir, our Chief Minister said that even among high officials, there is corruption When he said corruption, I am sure he did not mean only bribery He must have meant also favouritism and nepotism Some of our officials Sir, are really excellent, but there are a few who are victims of the prejudices of caste, creed and community Unless they eschew these prejudices and behave with some sort of determination and rise above these prejudices our administration can never be purified. Panditji two years back or so while speaking somewhere—I do not exactly remember the place—said that when power is given to our officials, it also involves heavy responsibilities. but our officials are unfortunately, remarked, not giving enough of importance to their responsibilities, and are thinking more of their status and emoluments I think this is a very true statement of facts which none of us can deny Every one likes status and emoluments, but that should not make us blind to our responsibilities This, our officials should not forget I have to think the leader of the opposition in almost corroborating the points raised by the Chief Minister in his statement I quite agree with him when he said that red-tapism is not tackled properly in our State Unfortunately, the Administrative Reforms Committee in their 24th recommendation said that the existing system of office procedure in the Secretariat, office of the Board of Revenue, heads of departments and the District Offices need no change It is really very very unfortunate The whole country is agitating that there is too much of red-tapism and this red-tapism should be controlled at every stage Even administrative experts—some of them foreign are condemning this red-tapism in our procedure but our Administrative Reforms Committee was blind to these statements because most of the members of the Committee were only I C.S or I A S officers and no administrative expert from the University or some other literary department was there If they had been there, I am sure they would have drawn their attention to these defects and would have given their wiser advice

When the Government implemented this Panchayat Raj system, as our leader of the opposition said, there was a real decentralisation

It may not be perfect There are a lot of defects in it, but still an attempt is made at decentralisation If the same system is adopted in our services and some decentralisation is introduced I am sure to a great extent our red-tapism and cumbersome procedure can be reduced By way of illustration, I give a simple example. Suppose a petition is given to the Minister It goes to the Secretariat From there, it passes through so many hands till it goes to the despatch section Despatch Section sends it to the heads of departms. The heads of departments send it again to the district heads and so on One paper for which a reply could be got within a few weeks takes months and months Take for example the questions that are put by our M L As Though the rule says that the answers should be got within one month, it takes six months and even more and some times the questions that are put by the M L As become stale by the time the answer is got Therefore, Sir, it is high time that our Government as well as our officials think of a simpler procedure in our administration and see that red-tapism is minimised to a very great extent

Another point with which I agree with the Leader of the Opposition is that the Legislature Secretariat should be separated from the G A D I think that has been almost the custom in all the advanced countries all over the world including the Parliament. In the Parliament, I think Sir, the legislature secretariat is separate from the G A D I think if the suggestion of the leader of the opposition is followed, it will be very good and the legislature secretariat will be more independent and more efficient

I do not agree with certain of his suggestions. First he said that the institution of the Governors has no place I do not agree with him The institution of the Governor forms the symbol of the State or a country and it is existing throughout the world. No doubt, he has not many functions but he forms the symbol of the country and the State and he adds some sort of dignity to the various procedures of the State and helps also to co-ordinate the activites of the gives various Departments and some times he some sort of advice or suggestions capacity to the various departmental heads or to the Ministers toretify some of their pitfalls So the system should exist as it is existing erywhere If I remember a right, in Russia also there is the President who is kept as symbol of the State

*Sri P Sundarayya* —The head of the State is at Delhi. Ours are only administrative States.

*Sri P. Anthony Reddy* —Supposing the Government falls you must have to some unifying force like a Governor to carry on the various departments, but if his complaint is that too much money is spent on it I agree with him You can make some retrenchment in it and see that the amount to be spent is reduced to a certain extent.

Another thing I would like to say is about the educational policy. Our Leader of the Opposition was remarking that he was not quite in favour of English or Hindi for expression or teaching in the Universities also I think the world is becoming nearer and nearer intenationally. We realise that everyed ucated man in any country

must learn the language which is more international than our own native language We know Sir, that all of us are accustomed to English for the last 150 years I think the safest and easiest method is to encourage study of English so that our literary people and our scientists and our administrators and our ambassadors may have one medium of expression when they go to foreign countries I think English is the only language at present we have and which you can easily follow About Hindi, our leader of opposition was feeling that a pass is absolutely necessary for University course of study If a candidate gets 15 per cent in Hindi, he will be declared eligible and I do not think that such a low minimum will deprive him of getting eligibility to higher courses of study So we require, as in other countries even at our elementary stage and high school stage, opportunities to study one or two more languages other than our own mother-tongue I am sure such opportunities are necessary internationally as nationally and I am sure if these two languages along with our Telugu are encouraged, it leads to national integration as well as international integration

* శ్రీ వి. రామారావు —అధ్యక్షా, మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును నేను బలపరుస్తున్నాను. వారు ఉపన్యాసము యిచ్చిన తరువాత యిక మిగిలిన అంశాలు ఏమీ లేవని భావించుచున్నాను. మన రాష్ట్ర అభివృద్ధి విషయంలో అడ్మినిస్ట్రేషనుకు సంబంధించిన సాధక బాధకాల గురించి వారు చెప్పారు Clean administration కు కావలసిన సహకారం మన శాసన సభ్యులది ప్రజలది అత్యవసరమని వారు చెప్పారు. అందులో వారు ఏమి చెప్పారంటే నిజముగా మనదేశం ఆర్థికంగా సాంఘికంగా నైతికంగా వ్యవసాయకంగా బాగు పడాలంటే మనకు కో ఆపరేషన్ అవసరం ఈ నాడు మన ఆంధ్రప్రదేశ్ చుట్టుప్రక్కలనున్న ప్రదేశ్‌లకంటె అన్ని విషయాలలోను వెనుకబడిన సంగతి మన శాసన సభ్యులకు బాగా తెలుసును మన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు ఉల్లాసముగా, ఉద్రేకముగా, ఉత్సాహముగ మనకు యిచ్చిన message చాల అద్భుతమైనదని నేను భావిస్తున్నాను అయితే నాది ఒక చిన్న మనవి. ఈ రాష్ట్రంలో హరిజనుల కొరకు ప్రత్యేకంగా నియమించిన గవర్నమెంటు ఆర్డరు ప్రాక్టికల్‌గా ఇంప్లిమెంట్ కావడానికి మన ముఖ్యమంత్రిగారు చాల ఆలోచించి కార్యమానంలో వచ్చేటట్లు ప్రయత్నం చేస్తారని నేను యీ ప్రకారంగా వారిని ప్రార్థిస్తున్నాను మనం ఒక నెలరోజులుగా యీ అసెంబ్లీలో కూర్చుండి మన రాష్ట్రానికి సంబంధించిన సాధక బాధకాలను మన రాష్ట్రంయొక్క డిమాండ్ల ప్రకారంగా సాధించుకున్నందుకు మనమంతా ముఖ్యమంత్రిగారికి కృతజ్ఞత చెప్పవలసి ఉన్నది మనం తప్పక మన ముఖ్యమంత్రిగారితో సహకరించి మన రాష్ట్రాన్ని యితర రాష్ట్రాల లేవెల్‌కు తెచ్చి ముందుకు తీసుకొని పోగలమని ఆశిస్తూ విరమించుకొంటున్నాను.

श्री रामचन्द्र राव देशपांडे (नारायनखेड) —अध्यक्ष महोदय। आज जब कि जनरल अेडमिनिस्ट्रेशन के डिमांड के साथ साथ डिमांड नंबर ९ और १० भी हमारे सामने हैं मैं कुछ आवश्यक सूचानायें हाउस के सामने लाना चाहता हूं। विशेषत हेड्स आफ स्टेट्स और मिनिस्टर्स के प्रबन्ध में कुछ बाते कहनी जरूरी हैं। इसमें टी एज के नाम से दो लाख स त हजार रुपये का डिमांड रखा गया है। यहां मैं यह बात सरकार की दृष्टि में लाना चाहता हूं कि हमारे मिनिस्टर्स के बहुत से दौरे तो होते हैं। इन दौरो का कुछ न कुछ उद्देश्य होता लकिन वास्तव में देखा जाये तो आपको मालूम होगा कि उन दौरो से वह उद्देश्य पूरा नही होता। उदाहरणार्थ मैं यह बतलाऊंगा कि गुजशता एप्रेल मेंज ब कि जालाबारी हुअी थी त सेमाननीय माल मंत्री जी मेदक जिले के दौरे पर तशरीफ लाये थे। और हेल स्टार्म से तबा हुअे ११।।। नारायनखेड के ११ ग्रामो के दौरे का प्रोग्राम बनाया गया। वहा के लोग प्रतीक्षा करते रहे कि समाननीय मंत्रआयेंग तो हम अपने हालात उनकी दृष्टि मे लायेंगे और वे आशा कर रहे थे कि इस प्रकार उनका कुछ रीड्रेस मिलेगा। लेकिन बहुत ही खेद की बात है कि [illegible] और केवल एक ही गाव का दौरा करके चले जाते हैं। इसके बाद उनके पास प्रतिनिधित्व किया गया कि आप आये हैं तो पूरी परिस्तितियो को देखलीजिये तो वह कहते हैं कि मेरे पास समय नही हैं। समझ में नही आता कि जब कोअी उद्देश्य से कोअी काम किया जाता है और उसी काम के लिये यह मिनिस्टर्स टी. एज भी लेते हैं तो फिर वह परिस्थितियो को देखे बिना कैसे उद्देश्य को पूरा कर सकते हैं। और इस प्रकार जो उद्देश्य है वह किस तरह से पूरा होसकता है। मैं यह सूचना देना चाहता हूं कि यह टी. एज का डिमांडा जो रखा जाता है और जब टी एज लिये जाते हैं तो जिस उद्देश्य के लिये टूर किया जाता है तो मिनिस्टर्स को भी चाहिये कि वे अपना समय दे। वहा जाकर परिस्थितियो को देखे वह की [illegible] को देखे वहा के लोगो की कठिनाईयो को देखे। यदि अैसा न किया जा तो टूर्स और टी एज का उद्देश्य ही फौत हो जाता है।

साथ ही साथ मैं यह भी कहूंगा कि हमारे पास कई इनागरेशन्स के लिये मिनिस्टर्स जा रहते हैं। इन इनागरेशन्स पर भी काफी रुपया खर्च होता है। उसी पैसे को कोअी अच्छ काम में लगाया जा सकता है। मैं छोटी सी मिसाल देकर बतलाऊंगा। एक मिनिस्टर्स साहब इनागरेशन के लिये जाते हैं तो वहा के इन्तेजामात के लिये वहा कलेक्टर को आना पडता है डिप्टी कलेक्टर को आना पडता है। कई आफीसर्स को आना पडता है। उनके टी एज का हिसाब लगाया जाये तो उसी पैसे से कोअी अच्छा कार्यक्रम पूरा होसकता है कोअी भी काम हो सकता है। इस सूचना को दृष्टि मे रखा जाये तो योग्य होगा।

मैं एक और बात सभा की दृष्टि मे लाना चाहता हूं। हाल हाल मे लॉ एंड ओर्डर के सबन्ध मे एक अहम बात कही गई। हमारे पास जुडीशरी और एकजिक्युटिव है। यह बताया गया है कि हमारे पास लॉ एंड आर्डर कुछ गडबड मे है। मैं इसके सबन्ध मे एक बहुत ही जिम्मेदार आफीशल की कही हुअी बात यहा पेश करना चाहता हूं। हमारे एडवकेट जनरल श्री नरसाराजू ने हाल ही मे एल्लूरू बार एसोसीअेशन के सामने भाषण देते हुये कि ए

हमारा एकजिक्युटिव डेमोक्रेटिक प्रिन्सपल्स को छोड कर हमारी जुडीशरी के इनडिपेनडे मे बाधा बन रहा है। उन्हो ने यह भी कहा कि इसके परिणाम स्वरूप न तो हमारी एकजिक्युटिव की इनटीग्रिटी बाकी रही है और न जुडीशरी के इनडिपेनडेन्स बाकी रहा है। मेरी समझ मे नही आता कि जब एकजिक्युटिव की इटीग्रिटी और जुडीशरी का इनडिपेनडेन्स बाकी न रहे तो इन दोनो को जीने का क्या अधिकार है। इतना बडा एलीगेशन लगाया गया है और वह एलिगेशन भी किसी साधारण आदमी का नही एडवकेट जनरल का है और इस पोस्पर अैसा ही आदमी रखा जाता है जो हाइकोर्ट का जज बनने की योग्यता रखता हो। इतने बडे और जिम्मेदार आदमी का यह कहना है। और यहा चीफ मिनिस्टर साहब यह कहते है कि (I want to give a clean administration.) और (integerity of the executive) की भी बाते की जाती है। जब अैसा है तो क्या इस बात की आवश्यकता नही है कि एडवकेट जनरल को यहा लैजिस्लेचर के सामने बुलाया जाये और उनसे अपन एलिगेशन को साबित करने के लिये कहा जाये। यदि वह अपन एलिगेशन को साबित न करे तो उनके खिलाफ एक्शन लिया जाये और यदि उनकी बात साबित होजाय तो एकजिक्युटिव को जीने का अधिकार नही रहता। क्योकि एकजिक्युटिव और जुडीशरी दोनो पर इलजाम लगाये गये है।

इसके बाद मे एक और बात बतलाना चाहता हू। यह समझा जाता है कि पुलिस जनता का सरक्षण करने और लॉ एड आर्डर मेनटेन करने के लिये है।। लैकिन यह एक आम बात है कि हमारे पास सबारडिनेट कानिस्टेबलरी मे डिसिपिलिन बाकी नही रहा है। परिणाम यह है कि वह लोग लोगों का सरक्षण करने की बजाये भक्षण करने लगे है। और लोगो को सताने लगे है। इसका उदाहरण मै आपको बतलाऊगा। हमारे ताल्लुके मे कई केसेस सुपरिन टेनडेट आफ पुलिस के सामने रखे गये लैकिन आजतक उसका कोअी फायदा नही हुआ। और हर प्रकार से लोगो को सतान की कोशिश हो रही है। इस ओर भी सरकार को दृष्टि आकर्षित करना जरूरी है।

आर. टी. ए. के बारे म भी मै कुछ कहूगा। यदि शहर म कोअी सब से ज्यादा करप्ट आफिव है तो वह आर टी. ए. का आफिस है। देखा जाता है कि वहा कार्स रजिस्ट्रशन और लाइसेस के लिय जाते है तो वहां रेगुलर दल्लाली चलती है। दल्लाली के बगर किसी कार का रजिस्ट्रशन नही होसकता। और न कोअी लाइसेस इश्यु होता है। यदि कोअी लर्निंग लाइसेस लेना चाहे तो इसके लिय उसको कई महीन लग जाते है। और बिना पैरवी के उसका काम नही निकलता। खद की बात है कि सरकार इस ओर कोई दृष्टि नही करती।

बस डिपार्टमेट के सबन्ध मे एडमिनिस्ट्रशन रिपोर्ट के पृष्ठ ५० पर यह बतलाया गया है कि

यह ६० ६१ की रिपोर्ट है। जब हमारा उतपन्न बढ रहा है हमारी आमदनी बढ रही है तो पासिनजर्स को सुविधा को ओर कोओी ध्यान नही किया जाता। मै हूंगा कि कम से कम १०० मिल से अधिक सफर करने वालो के लिये जो बसे है उनमे रेडियो या इसी प्रकार की सुविधाये फराहम की जाये।

मै आशा करता हू कि इन बातो की ओर सरकार ध्यान देगी।

मै कुछ बाते पुलिस डिपार्टमेट के सबन्ध मे भी कहना चाहता हू। मै बतलाना चाहता हू कि कितना क्लीन एडमिनिस्ट्रशन ह। पुलिस पर सरकार की ओर से काफी रुपया भस खर्च किया जाता ह। लकिन देखिय कि पुलिस का क्या हाल ह। करेट ( ) नाम से जो पेपर निकलता उसकी २८ एप्रल की पत्रिका मे यह बतलाया गया ह कि हमारे पास के पुलिस सुपरिनटनडेट जसे बड अधिकारी पुलिस के कानिस्टबल्स और हेड कानिस्टबल से जो उनके तहत ह लॉ एड आर्डर का काम लेन की बजाय अपनी खानगी बिलडिग बनानी का काम ले रहे है। इसका पसा पबलिक एक्सपेनडीचर पर पडता ह। यह बतलाया गया ह कि ८ कानिस्टबल्स और हेड कानिस्टबल्स की सेवा से वह गगन महेल रोड पर अपनी बना रहे है। सेमेट आनक्रिट और लोहा आदि भी वह इधर उधर से लाकर अपनी बिल्डिग बना रहे है। लकिन इसपर कोओी विचार नही होता। उनको तनखाह तो पुलिस डिपार्टमेट से मिलती ह और यह लोग पुलिस सुपरिनटनडेट का बगला बनान का काम करते है। सरकार को इसपर अपना ध्यान आकर्षित करना चाहिय। यदि असा ही होता रहे तो मै पूछता ह आपको क्लीन और आनस्ट एडमिनिस्ट्रशन कहा मिलेगा। और आपका यह कहना केवल कहन ही की हद तक रह जायगा। असा न होना चाहिय। मै कहूगा कि इस बारे मे एक योग्य इनक्वायरी कमेटी बिठाकर कोओी निर्णय लिया जाय तो ज्यादा अच्छा होगा।

लॉ एड आर्डर के सबन्ध मे मै और एक बात कहना चाहता हू। हमे एडमिनिस्ट्रशन रिपोर्ट दी गई ह। उसमे बताया गया ह कि स्टट मे हथयारो के लाइसस कहा कहा और किस किस को दिये गये है। इस रिपोर्ट को देखने से यह पता चलता ह कि वरगल ओर श्रीकाकुलम जिलो में किसी के पास हथयार नही ह। समझ मे नही आता कि यह हथयारो के देने की क्या पालिसी है। क्या वहा के लोगो को इनकी आवश्यकता नही है। पुलिस के बारे मे तो यह बात आम है कि वह किसी हादेसे के समय पर तो नही जाती केवल हादसे का पोस्ट मार्टम करना उसका काम है। अैसी सूरत मे वरगल और श्रीकाकुलम के लोगो को उनके सरक्षण के लिये हथयारों के लाइसेस न दिया जाना विचारनीय है। यह बात एडमिनिस्ट्रेशन रिपोर्ट के पृष्ठ ८४ पर बताई गई है।

శ్రీ జి. గంగారెడ్డి (ముధోల్) :—అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశ పెట్టిన డిమాండును బలపరుస్తూ General Administration లో జరిగే జాప్యము గురించి కొద్దిగా చెప్పదలచుకొన్నాను. ఉద్యోగములో చేరకముందే ఏ డిపార్టు మెంటులో ఎక్కువ లాభము వుంటుంది, ఎక్కువ లంచాలు దొరుకుతాయి అని ఆలోచించుకొంటారు. చదువుకొన్నందుకు ప్రభుత్వము ఇచ్చే జీతము అని, లంచము నిత్యముచేసే శ్రమ ఫలితమని కొన్నిచోట్ల అనుకొనడము విన్నాను. పూర్వపు హైదరాబాదు రాష్ట్రములో ఇంత లంచగొండితనము, జాప్యము వుండేదికాదు. కాని ఇప్పుడు భయము, భక్తి రెండూ శూన్యము అయిపోయినవి. ఈ లంచగొండితనాన్ని ఎట్లా ఆపడమో అర్థము అవడములేదు. భయము భక్తి కల్గించే దానికి ఉపాయాలు ఆలోచించాలి అప్పుడే జాప్యము లంచగొండితనము దూరము అవుతుంది హైదరాబాద్ స్టేటులో దొంగతనాలు కాని, dacoity లు గాని జరిగితే దాని విమర్శ అయ్యేవరకు constables కు జీతం దొరికేదికాదు. కాని ఈ కాలములో ఎన్ని ఖూనీలు, దొంగతనాలు అయినప్పటికి అటువంటి దేమీలేదు ఒక విషయము అబ్కారీశాఖ మంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఆకస్మికముగా tours వేసుకొని కల్లుదుకాణాలను check చేస్తే విషపూరితమైన పదార్థాలు కల్లులో కలిపాడా లేదా అనేది తెలుస్తుంది. కాబట్టి అటువంటి tours వేసుకొని check చేయాలని మనవిచేస్తున్నాను. ఈనాడు అడవులు సర్వ నాశనం అవుతున్నాయి. ప్రభుత్వం దానిని గమనించటం లేదు. చౌకీదారుకు ఎంత area వున్నదో తెలియదు. అడవులలో మేకలను మేపుకోకూడదంటారు. కాని దొంగతనంగా మేపుకొంటూ వుంటారు. అందువల్ల మంత్రి ఆకస్మికంగా వెళ్ళి చెక్ చేస్తే అన్ని విషయాలు తెలుస్తాయి. పూర్వం హైదరాబాదు స్టేటులో సర్ మిర్జా ఇస్మాయిల్ మంత్రిగా వున్నప్పుడు పల్లెలలో వుండేవారు కూడ భయపడేవారు ఆయన ఎప్పుడూ ఆకస్మికంగా టూర్ చేసి చెక్ చేస్తూ వుండేవాడు. సరిగా లేకపోతే వెంటనే డిస్మిస్ చేసేవాడు. అందువల్ల గ్రామాలలో పటేల్ పట్వారీలు లంచం తీసికొనటానికి భయపడేవారు. ఇప్పుడు కూడా మంత్రులు అలా ఆకస్మికంగా టూర్ చేసి చెక్ చేస్తే లంచగొండితనం తగ్గుతుంది. లంచగొండి తనమును నిర్మూలించటానికి ఒక శాఖవుంది. దానిలో ఆఫీసర్లను కాకుండా non-Officials ను వేస్తే బాగుంటుంది. కనీసం జిల్లా లెవెల్ లోనైనా ముందు వేస్తే బాగుంటుంది విద్యవిషయం చూస్తే చాలా అధ్వాన్నంగా వుంది. అందుకే ధనవంతులు తమ పిల్లలను ఆ schools కు పంపరు. గ్రామాలలోని, పట్టణాలలోని ప్రభుత్వ schools సరిగా లేవనటానికి అదే నిదర్శనం. తహసిల్ లో పనులు సరిగా జరగటంలేదు. పటేల్ సరిగా వ్రాస్తున్నాడా లేదా అని తహసిల్దారు చెక్ చేయడు గిర్దావర్ కు ట్రైనింగ్ లేదు అతనికి నక్ష వగైరాలేవీ తెలియవు. పట్వారి ఏదివ్రాసినా గిర్దావర్ సంతకం పెడతాడు. సేకదార్లపని గిర్దావర్లు, గిర్దావర్ల పని సేకదార్లు చేస్తున్నారు వారికి ఎలా వ్రాయాలో తెలియదు. అటువంటి వన్నింటిని సరిచేయాలని కోరుతూ సెలవు తీసికొంటున్నాను.

శ్రీ తెన్నేటి విశ్వనాథం (మాడుగుల).—అధ్యక్షా, ఈ పద్దును ప్రవేశపెడతూ ముఖ్యమంత్రిగారు చేసిన ప్రసంగం చాల మట్టుకు మంచి వాతావరణాన్ని

కల్పించిందని చెప్పటానికి సంతోషిస్తున్నాను. సాధారణంగా ఇక్కడ మెంబర్లు చెప్పే మాటలవల్ల, మంత్రులుచెప్పే మాటలవల్ల ఒక వాతావరణం ఏర్పడుతూ వుంటుంది. ఆ కారణం చేతనే నేను నిస్కర్షగా ముఖ్యమంత్రిగారు చెప్పిన మాటలవల్ల చాలావరకు Administration లో నూతన దృక్పథం వస్తుందని ఆశిస్తున్నాను. ఈనాడు పరిపాలనకు సంబంధించి మూడు భాగాలు వున్నాయి.

1. మంత్రులు. 2. శాసనసభ్యులు 3. ఉద్యోగస్తులు. ఈ మూడు భాగాలలో కూడా Code of Conduct ఏర్పాటుచేసుకోవాలి ఒకరిపై ఒకరు అనవసరమైన వత్తిడి తీసుకురాకూడదని మనమంతా self denying ordinance pass చేసుకోవాలి నేను శాసనసభ్యుడినికదా, నాకు మంత్రులవద్ద పలుకుబడి వుంటుందని భావించి వత్తిడి తీసుకురాకూడదు. అలాగే మంత్రి నేను మంత్రినని ఉద్యోగస్తులపై వత్తిడి తీసుకురాకూడదు. అలాగే ఉద్యోగస్తులు వీరెదో పలుకుబడిగలవారనో లేక మంత్రుల స్నేహితులమనిచెప్పివచ్చేవారి వత్తుడులకు లొంగిపోకూడదు అందువల్ల ఆంధ్రరాష్ట్రం మార్గదర్శకంగా వుండాలంటే ఈ భాగాలను సమన్వయంగా ఉన్నత స్థాయిలో వుంచుదాము అలా ఈ అయిదు సంవత్సరాలు నడిపితే భావిభారతదేశానికి నూతనమైన పునాది మనం వేయటానికి వీలవుతుంది. అలాంటి దీక్ష, దృఢనిశ్చయంతో మనంవుంటే తప్పక నూతనాధ్యాయం ప్రారంభించటానికి వీలవుతుంది. అందుచేతనే నిన్న ముఖ్యమంత్రిగారు చేసిన ఉపన్యాసం బాగుంది అని నేను చెబుతున్నాను.

పూర్వకాలంలో బడ్జెటుకు పవిత్రత, ప్రాధాన్యత వుండేది. ఇప్పుడు చిన్నచిన్న ఉద్యోగస్తులను బంధించటానికి, ఎవరైనా అడిగినదానికి provision లేదని చెప్పటానికి పనికివస్తున్నది తప్పితే పూర్వం మోస్తరుగా ఆదరణలేదు Audit report ను నేను 5, 6 సంవత్సరాలనుండి చూస్తున్నాను. లెజిస్లేచర్ శాంక్షన్ లేకుండా చాలా ఖర్చు అవుతున్నది. సప్లిమెంటరి బడ్జెట్సు హెచ్చుగా వస్తున్నాయి. అంటే అసలు budget making లోనే లోపం వుందన్నమాట. అసలు బడ్జెటులో ప్రొవిజన్ లేకుండా, sanction లేకుండా, estimates లేకుండా చాలా హెచ్చుగా expenditure అవుతున్నవి. ఇది ముఖ్యంగా P. W. D. లో జరుగుతూవుంటుంది. ఏ పని చేసినా అది P. W. D. చేతుల్లోకి వెళ్ళకతీరదు. పౌల్ట్రి డెవలప్‌మెంట్‌కు కట్టవలసిన గూళ్ళుకూడా P. W. D. వారు కట్టవలసిందే. వారికి excess powers వున్నాయి. ఎస్టిమేట్స్‌కంటే హెచ్చు మొత్తం sanction చేసే powers ఇంజనీర్లకు వున్నాయేమో. జనవరి ఫిబ్రవరి నెలలలో మంత్రిగారు బడ్జెటు సమావేశంలో వున్నప్పుడువచ్చి మనం ఇప్పుడు revised expenditure గా ఒప్పుకోకపోతే పని ఆగిపోతుంది, ఖర్చు పెట్టిన డబ్బు waste అవుతుంది కాబట్టి last moment లో బడ్జెటు శాంక్షన్‌కు రావటం మామూలు అయింది. యింకో ఉదంతం మనవిచేస్తాను. 1951 వ సంవత్సరంలో తుంగభద్రకు మన వైపు ఖర్చు final estimates లో ఎంతని అడిగితే 15 కోట్లు అని చెప్పారు. 1953 లో ఆంధ్రరాష్ట్రంవిడిపోయినతరువాత division of assets విషయం తీసుకువచ్చినప్పుడు ఆ రెండు సంవత్సరాలలో

15 కోట్లనుండి 22 కోట్లవరకు అయింది, అంటే 7 కోట్ల రూపాయలు పెరిగింది. తరువాత ఒక సమయం వచ్చినప్పుడు, ఏలాగయ్యా రెండేళ్లలో అయిదుకోట్లు పెరిగింది, పెద్ద changes ఏమీలేవే అంటె, ఇప్పుడు explanation అడిగి లాభం లేదు. No one can explain అని పెద్దవారు చెప్పారు. అయితే పాతది ఎందుకు చెప్పుతున్నాను అంటె ఇప్పటిది చెప్పితే ఎవరికైనా మనసుకు కష్టంగా ఉంటుందని, కనుక, అలాంటివి జరుగుతూ ఉంటాయి. Audit Report చూస్తే నూటికి 33 పాళ్లు Budget sanctions లేకుండా excess expenditure జరుగుతున్నట్లు తెలుస్తున్నది. మామూలుగా నూటికి 25 పాళ్లు ఆవిధంగా కనిపిస్తూ ఉంటుంది. అందుచేత ఇది కొంచెము జాగ్రత్తగా చూచుకొన్నట్లయితే, ఇటువంటిదంతాకూడా చాలావరకు తగ్గగలదని నాయొక్క గట్టి విశ్వాసము అని మనవిచేస్తున్నాను తరువాత, legislation చేసే విషయంలోకూడా, చాలా కాలంనుంచి వస్తున్న problems అయినప్పటికికూడా, వాటినిగురించి legislation కు drafting సమయం వచ్చేటప్పటికి ఏ కారణంచేతనో, అది తొందరపాటుగా చేయడం జరుగుతూ ఉంటుంది ఈవేళ ప్రశ్నోత్తర సమయంలో ఒక విషయం వచ్చింది. Possession లో ఉన్నటువంటి tenants ను vacate చేయకూడదని ఎన్నాళ్లనుంచో అనుకొన్నాము. దానిని గురించి ఒక తీర్మానం మనం చేసుకొని ఉన్నాము. ఒక శాసనం చేయబడి ఉన్నది. దీనిని ఎప్పుడూ extent చేసుకొనే వస్తున్నాము. ఉన్నవాళ్లను తప్పించకుండా చేయాలని చేస్తున్నాము కాని ఈవేళ ప్రశ్నోత్తర సందర్భంలో తేలిందేమిటంటె, ఎంత legislation ఉన్నప్పటికి, High Court Judgement భూస్వామి పక్షములోనే ఉన్నదని మంత్రిగారు జవాబు చెప్పారు. కనుక, మనం అనుకొన్న ఉద్దేశం శాసనంలోకి వెళ్లడంలేదు. ఎందుకంటే ఈ legislation అంతా తొందర తొందరగా జరుగుతుంది వారికి కష్టం కలగకుండా ఉంటె ఒక ఉదాహరణ చెప్పుతాను. ఇప్పుడు ఈ Land Revenue Bill చూడండి. దీనిని ఈ Budget Session లోనే ప్రవేశపెట్టి, వెంటనే Select Committee వేసి, ఈ session లోనే దీనిని pass చేయాలని ఎంత తొందరగా చేస్తున్నామో, ఆవిధంగా చేస్తే legal గా కొన్ని యిబ్బందులు వస్తాయి. తరువాత అది litigation లోకి వెళ్లుతుంది తరువాత మార్పులు వస్తాయి. అనేకమైనటువంటి legislations Budget Session లో పెడుతున్నారు. ఈ legislations తీసుకురావడం ఎందుకు ఆలస్యమైందని ప్రశ్నలు అడగడం నిజమే. కాని అన్ని Bills వరుసగా Budget Session లో తొందరగా పెట్టినట్లయితే, వాటిలో చాలా lacunas వస్తూఉంటాయి. Legislation అనేది పవిత్రమైనటువంటిది. ఒకమారు చేసినటువంటిదానికి, మాటిమాటికి amendment చేయడం అవసరం లేకుండా స్థిరంగా, లోపాలు లేకుండా చేయవలసియుంటుంది. చూడండి, 1872 లో పాస్ చేసినటువంటి Property Act కానివ్వండి, Evidence Act కాని, ఆ కాలంలో ఏవిధముగా అయితే స్థిరమైన భావముతో చేశారో, ఆ విధంగానే ఇప్పుడు మన legislation లో drafting అంతాకూడా బాగా స్థిరమైన భావాలతో చేసుకోవలసియుంటుంది. Drafting అనేది మనం జాగ్రత్తగా ఆలోచనచేసి తయారు చేసుకోవలసియుంటుంది

ఇప్పుడు రైతులను tenants తొలగించకూడదని మనం అనుకోవడమూ, తీరా కోర్టుకు వెళ్లేటప్పటికి, అది రద్దు అయిపోయి ఉండడం అనేటటువంటిది జరిగింది అందుచేత ఈ legislations లో drafting అనేది బాగా ఆలోచించి ప్రతిదీ కొంత time తీసుకొని చేసినట్లయితే బాగుంటుంది. లేకపోయినట్లయితే ఎప్పుడుకూడా ఇటువంటి ఇబ్బందులు వస్తాయి. High Court లో ఇవి చెల్లకుండా ఉన్నాయంటే, తప్పకుండా మన legislation లో తప్పుఉండిఉంటుంది, ఏదో పొరబాటుఉంటుంది. ఇవి చేయడంలో మనం ఈ తొందర తగ్గించినట్లయితే, మనం మంచి శాసనాలను చేయడానికి శక్తి ఉన్నటువంటి వాళ్ళమేనని మనవిచేస్తున్నాను. తరువాత legislation సందర్భంలో legislators జ్ఞాపకం వస్తున్నారు, వాళ్ళు జ్ఞాపకంవస్తే, వాళ్ళ facilities కూడా జ్ఞాపకం వస్తాయి ఈ మధ్యనే మూడు పార్టీలవాళ్లము మాకు కొన్ని facilities కావాలని ముఖ్యమంత్రిగారికి ఒక memorandum దాఖలు చేశాము. అది కొంచెము వారు దృష్టిలో ఉంచుకొంటారని నేను ఆశిస్తున్నాను. ఇంకొక విషయం, మనము ఇక్కడికి వచ్చినతరువాత Administration Reports publish చేయడం అనేది ఎందుచేతనో మానివేశారు. ప్రతి department యొక్క Administration Report చాల అవసరము. అది లేని దానివలన చాల ఇబ్బందిగా ఉన్నది. వాటిని publish చేయించడం తిరిగి ఆరంభించవలెనని నేను కోరుతున్నాను. రెండవది, మాకు ఈ బడ్జెట్ కాగితాలు ఇస్తున్నారు. వీటిలో కొన్ని మార్పులుచేస్తే బాగుంటుంది ఈ సంవత్సరం బడ్జెట్‌లో ఏవైతే special features ఉంటాయో, వాటి abstract ఇస్తూ, ఆ salient features తో ఒక చిన్న పుస్తకము I Volume గా మాకు అందరికి అర్థం అయ్యేలాగు prepare చేసియిస్తే బాగుంటుంది. క్రిందటిసారికంటె ఈసారి కొత్తగా ఏమి మార్పులు చేయదలచుకొన్నది అనేది సర్వ సాధారణంగా అందరికి అర్థం అయ్యేలాగు Part I or Volume I అని ఒకటిన్నీ, రెండవ part లో, detailed estimates, sanctioned strength of officers ఇవన్నీ ఉండేటట్లు, ఈ విధంగా two Parts లో గనుక ఇచ్చినట్లయితే, మాకు reference కు చాలా పనికివస్తుంది ఇప్పుడు ఇచ్చినటువంటి పుస్తకములో బడ్జెటులో ఫలానిది ఉన్నదో లేదో వెదకడం కష్టంగా ఉన్నది. బహుశః legislators సులభముగా విషయాలు ఇందులో చూచుకోగలిగితే, ఊరికే ప్రశ్నలు వేస్తారు కాబోలు అని దీనికి index వేయడంకూడా మానివేశారు. ఇదేకాకుండా list of gazetted officers అనేది చాలా ఆలస్యంగా publish అవుతూ ఉంటుంది. దాంట్లోకూడా index మానివేశారు. చాలావరకు అన్నిటిలోను కొత్త పద్ధతులు అవలంబించారు. మరి ఇది printing press యొక్క లోపమో లేక అన్ని భోగట్టాలు వెంటవెంటనే తెలియకూడదనే ఉద్దేశమో తెలియదు. కాని మంచి ఉద్దేశంతోనే చేసివుంటారని అనుకొంటాను. కారణం అడిగితే చెప్పుతారు. కాని అదేమీ అడగకుండానే, పూర్వం మోస్తరుగానే ఈ publications హెచ్చు ఉపయోగం ఉండేవిధంగా చేయాలని మనవిచేస్తున్నాను. తరువాత legislators కు సంబంధించి, అందరికి పార్టీ రూములు ఇవ్వాలని, ప్రతి పార్టీకి ఒక రూము ఉండేటట్లు చేయాలని నేను ప్రార్థిస్తున్నాను. రెండవది Government servants విషయమై చాలా ఇబ్బందిగా ఉంటున్నది. వాళ్లంతా మా voters కాని వాళ్ల విషయమై M. L. As ఎక్కడా

చెప్పడానికి వీలులేదు. వాళ్ళ విషయమై నిష్కర్షగా చెప్పడానికి వీలు లేదని ముఖ్యమంత్రిగారు అన్నారు ఈ విషయంలో ఏమైనా relaxation ఇస్తారేమోనని నేను ప్రశ్న వేశాను చేయను అని జవాబు చెప్పడం జరిగింది. అది నాకు సంతోషమే కాని వారియొక్క ఇబ్బందులు తీర్చడానికి వేరే ఒక పద్ధతి అయినా ఉండవలసిన అవసరం ఉన్నది. ఒక officer తనను అన్యాయంగా punish చేసినప్పుడు. లేక తనను నొక్కి వేస్తున్నప్పుడు, అతనిద్వారా appealచేస్తే దానిని ఒకొక్కప్పుడు అతడు forward చేయడంలేదు. అనేక స్థాయిలలో ఉద్యోగులు ఇబ్బందులు పడుతున్నటువంటి సందర్భాలు చెప్పుతూ ఉంటారు. నేను మనవి చేసేది కేవలం political influences లోకి పోకుండా, executive లోనే కేవలం ఒక superior officer చేతిలోనే అధికారం అంతా ఉండకుండా, Administrative Tribunals ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుంది. District level లో ఒక District Tribunal ను, State level లో ఒక Tribunal ను ఏర్పాటు చేసినట్లయితే, ఈ ఉద్యోగస్తులకు rules ప్రకారంగా న్యాయం జరిగిందా లేదా అనేదానికి Administrative Tribunal కు పోతారు మంత్రులకు ఇప్పుడు వచ్చేటటువంటి files లో 30 to 40 per cent service matters వస్తూ ఉంటాయి. ఈ Tribunals వల్ల మంత్రులకు చాలావరకు ఆ తలనొప్పికూడా తగ్గుతుంది. Administrative Tribunals అనేవి France లోను, ప్రతిచోట కూడా చాలా successful గా ఉన్నాయి. ఉద్యోగస్తులకు కూడా నాకు న్యాయం జరిగింది, నా superior officer నన్ను నొక్కి పెట్టలేదు అనే సంతృప్తి ఉంటుంది. ప్రభుత్వానికి కూడ ఈ బాధంతా తొలగిపోయి, policy matters చూచుకొనేందుకు మంత్రులకు చాలా కులాసాగా ఉంటుంది. కాబట్టి, district level లో ఒక retired District Judge ని అతనిని 60 ఏళ్లు వచ్చేవరకు ఉంచేటట్లుగాను, State level లో ఒక retired High Court Judge ని Tribunal క్రింద ఏర్పాటు చేస్తే చాల బాగుంటుందని, ఇది కాస్త ఆలోచించవలెనని నేను మనవిచేస్తున్నాను. తరువాత administration లో ఈ red—tape తో చాలా ఇబ్బందిగా ఉన్నదని చాలా మంది చెప్పుతున్నారు. ఈ red—tape ను cut చేయడం అనేటటువంటిది చాలా సులభమే. కాని అది పెద్ద temptation. సాధారణంగా proper procedure follow కాకపోవడం వల్లనే మనం తప్పులు చేస్తూఉంటాము. అందువల్ల, ఈ red—tape అనేది proper procedure కొరకే ఏర్పాటు అయింది. అయితే ఇప్పుడు ఏమి అయిందంటె, red—tape ముఖ్యమై పోయింది, పని ప్రాముఖ్యం తగ్గింది.

*(Mr. Speaker in the Chair)*

రెడ్ టేప్ ఉన్నప్పుడు తొందరగా పనిచేసే విధానం నేర్చుకోవాలి. రెడ్ టేప్ ఎంత తగ్గించినా రూలులో ఎంత వ్రాస్తారో అంత వెళ్లాలి ప్రొసీజర్ డిలేస్ ఉంటే మార్పులు చేయవచ్చును. ఆ మార్పులు చేయకుండ రెడ్ టేప్ కట్ చేస్తే చాల తప్పులకు అవకాశం కలుగుతుంది. Short circuiting procedure అని ఎక్కడా చేయకూడదు.

సెంటర్ విషయమై ఇతర స్టేట్సు విషయమై సుందరయ్యగారు మాట్లాడారు. ఈ విషయంలో మనం గట్టిగా ఉండాలి. మొన్న P W. D, Minister 1951 అగ్రిమెంటు విషయం చెప్పారు. నిజలింగప్పగారు (మైసూరు ముఖ్యమంత్రి) అంగీకరించాలని చెప్పారని అన్నారు ఇవాళ పత్రికలలో చూస్తే అది చాల అన్యాయం, వప్పుకొనేది లేదని వారు చెప్పినట్లు తిరిగిపడింది. వారంతా తెలివైనవారు—మైసూరువారు, ఒరిస్సావారు కేంద్ర ప్రభుత్వంవారు వారితో వ్యవహారాలలో చాల గట్టిగాను, మెలకువతోను ఉండాలి.

చాల పర్యాయాలు అపోజిషన్ యావన్మంది సహకరిస్తే చాల బాగుంటుందని చెబుతున్నారు. తప్పకుండ సహకరిస్తారు ఈ సభా రంగంలో అందరూ సమానమైన ప్రతిపత్తి కల వారనే భావం అందరికీ కలగాలి. గవర్నమెంటు అనే ఈ మహాఉద్యమంలో ఉన్న శాసనసభలో సభ్యులు ఏపార్టీ వారయినా అందరికీ భాగము ఉన్నదనీ, అందరికీ సమాన గౌరవం ఉన్నదనే భావం కలిగినప్పుడు తప్పక సహకారం యిస్తారు. అది లేకుండ మీరు తక్కువ వారని గవర్నమెంటుకు మాకు చైనీస్‌వాల్‌గా పరిస్థితులు ఏర్పడితే కష్టం. సెలెక్టు కమిటీ వద్ద నుంచి పెద్ద మెజారిటీలో తమ పక్షంవారిని వేసుకొని మేము చెప్పేది ఆలోచించుటకు, వినుటకు కూడ వీలులేని ఏర్పాటు జరిగితే కష్టము అవుతుంది. అపోజిషన్‌లో ఉన్నంత మాత్రాన ప్రతిదీ ఎదిరిస్తారని అనుకోకూడదు. మీరు position లో మేము opposition లో ఉన్నాము అంతకు తప్ప భేదంలేదు. అందుచేత సమానమైన గౌరవం ఉంటే, సమానమైన సహకారం లభ్యం అవుతుందని మనవిచేస్తున్నాను.

*శ్రీ యల్. లక్ష్మణదాస్ (పాతపట్నం):— అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన ఈ డిమాండును బలపరుస్తూ కొన్నిసూచనలు చేయదలచుకొన్నాను. నిన్న ముఖ్యమంత్రిగారు కరప్షన్ విషయంలో మాట్లాడారు. సభ్యులుగాని, ఎవరైనాగాని ఈ విషయంలో మాట్లాడకుండా ఉండి, బయట స్టేటుమెంట్సు కూడ చేయకుండ ఉంటే ఈ కార్యక్రమం బాగా నిర్వహించటానికి వీలుంటుందేమో పదేపదే కరప్షన్ అని అందరూ మాట్లాడటం తప్ప ఆచరణలో సరిగా జరగటానికి అవకాశం లేకుండ పోతోంది. సలహాలు యిస్తే తప్పకుండా పాటిస్తామని హామీ యిచ్చారు. దానివల్ల ముమ్ముందు ఈ కార్యక్రమం ఎక్కువ జయప్రదం చేయటానికి అవకాశం ఉన్నదని నా నమ్మకం. విశ్వనాధంగారు చెబుతూ శాసన సభ్యులు, మంత్రులు, పెద్ద ఉద్యోగస్థులకు code of conduct ఉంటే బాగుంటుందని చెప్పారు. ఈ విషయంలో రాజాజీగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఒక ప్రయత్నం చేశారు. శాసనసభ్యులు ఉద్యోగస్థులకు దూరముగా ఉండటం మంచిదని 1½ సంవత్సరాలు అక్కడ experiment చేశారు. కొంత వరకు జయప్రదం అయినదని చెప్పుకొనుటకు అవకాశాలు ఉన్నవి. కరప్షన్ ఉన్నదని ఏ ఉద్యోగస్థునిమీదనో పడకుండ మన బాధ్యతకూడ గుర్తించి, ప్రభుత్వానికి సంపూర్ణ సహకారం యిచ్చినప్పుడు కరప్షన్ తగ్గిపోవటానికి అవకాశాలు ఉన్నవి. 1937లో ప్రకాశంగారు మంత్రి అయిన తరువాత

యూనివర్శిటీకి వచ్చి మాకుచెప్పారు. ఇంగ్లాండులో ప్రధానమంత్రి మంత్రులపైన పార్లమెంటు సభ్యులపైన సి. ఐ. డి. లను వేసి వారి పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకొంటారని చెప్పారు ఎంతో అభివృద్ధిచెందిన ఇంగ్లాండులోనే అటువంటి కార్యక్రమం ఉన్నప్పుడు ఈ దేశంలో కూడ కొంతవరకు అవసరమేమో, ఆ విధంగా చేసుకుంటే చాలవరకు ఈనాడు కరప్షన్ తగ్గుతుందనేది కూడ యోచన చేయవలసిన విషయం.

స్వరాజ్యం వచ్చినతరువాత దేశంలో అనేక కార్యక్రమాలు సాగుచున్నవి. కాని దేశంలో అసంతృప్తి ఉండటానికి ప్రధాన కారణం— ఉద్యోగస్థుల సంపూర్ణ సహకారం లేకపోవటంవల్లనేమో అని చెప్పటానికి బాధగా ఉన్నది. ఉద్యోగస్థులందరూ దేశం నాది, ఈ కార్యక్రమాలలో నేనుకూడ భాగస్వామిని, ఇవి జయప్రదంగాచేస్తే నా తరువాత వచ్చే తరాలవారికి మేలుచేసిన వాడిని అవుతాను— అనే దీక్షతో పని చేసినప్పుడే ఇటువంటి చిక్కులు లేకుండ పోతాయి. మా పాతపట్నం తాలూకాకు హెడ్ క్వార్టర్సు లేవు. పర్లాకిమిడిలో ఉద్యోగస్థులు నివసిస్తూంటారు. వెనక సంజీవరెడ్డిగారు ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు వచ్చి చూచి పరిస్థితులు గమనించి బిల్డింగ్సు కట్టించాలని, ఉద్యోగస్థులకు ఇళ్లు కట్టించాలని 11 లక్షలు శాంక్షను చేశారు. వారి చేతులతో పునాదిరాయి వేశారు భవనాలు అద్భుతంగా తయారయినవి. తరువాత ఏ కారణంవల్లనో ఉద్యోగస్థులకు ఇళ్లు అక్కరలేదని ఆ స్కీము తీసివేయటం జరిగింది. అక్కడ foundation వేసిననాడు land acquisition late అవుతుందని, రైతులే వలంటరీగా యివ్వాలని కలెక్టరుచెబితే నేను రైతులకు చెప్పి కాగితాలు వ్రాయించి నేటికి మూడేళ్లయినది. ఆ భూమి తాలూకు సొమ్ము యివ్వరు— నేనుకూడా ఎంతో ప్రయత్నించిన తరువాత నాకుకూడ విసుగెత్తి ఆ నష్టానికి నేనే కారకుడనని, నన్నే నిందించమని ఆ రైతులకు చెప్పాను. ఇటువంటి విషయాల్లో నిందించటానికి అవకాశాలు ఉన్నవి. కాని మనం ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు సాధించుకొంటున్నాము, పంచాయితీరాజ్యం స్థాపించుకొంటున్న ఈరోజుల్లో ప్రతి శాసనసభ్యుడు ప్రభుత్వంతో సహకరిస్తే ఎంతో ముందుకు పోగలం. లేకపోతే ప్రమాద పరిస్థితులు రాగలవని అనిపిస్తోంది. ఈ administration ఎంత కట్టుదిట్టాలతో చేసుకుంటే అంత కట్టుదిట్టంగా పంచాయితీలు, పరిషత్తులు, సమితులు పనిచేసి పంచాయితీరాజ్య ఫలితాలు ప్రజలకు అందుబాటులో ఉంటాయి ఒక సూచన చేస్తున్నాను. ప్రతిజిల్లాలోను ఏ కార్యక్రమం గురించి అయినా ఒక పిటిషన్ పెట్టుకుంటే ఆ కాగితం ఏమవుతుందో తెలియదు. అందుకు ప్రతిజిల్లాలోను Public Relations Office స్థాపించాలి. రాష్ట్ర లెవెల్ లో కూడ ఉండాలి. అది ఇతర డిపార్టుమెంటుల క్రిందగాక ఒక మంత్రి చేతుల్లో ఉంచి, కంప్లయింట్సు వస్తే దానిని గురించి దానికి సంబంధించిన డిపార్టుమెంటులో తెలుసుకొని ఆ భోగట్టా ఆ పిటిషన్ పెట్టినవారికి తెలియజేయాలి. జిల్లా ప్రజలకు తగు భోగట్టా తెలియజేయటానికి జిల్లా లెవల్ లోకూడ ప్రభుత్వం పబ్లిక్ రిలేషన్స్ ఆఫీసర్స్ ను ఏర్పాటుచేస్తే చాలా ఉపయోగకరంగా ఉంటుంది. అందుకు హెచ్చు డబ్బుకూడ ప్రభుత్వానికి ఖర్చు

కాదు ప్రతి పిటీషన్‌కు ఒక రూపాయి ప్రజలు ఇచ్చుకొంటూనే ఉన్నారు. పిటిషన్‌కు రూపాయికాదు, రెండు రూపాయలు చొప్పున అయినా, ప్రభుత్వానికి ఇచ్చుకోటానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు. పదేళ్ల క్రిందట ఇనాము శాసనము చేసి ఇనాందార్లనుండి భూములు తీసుకొన్నాము, ఇనాందార్లకు నష్టపరిహారము ఇచ్చాము. అయితే ఆ ప్రాంతాల్లోని చెఱువులు మరమతులు లేకుండా అలాగే పడి ఉన్నవి వాటిని మరమతు చేయటానికి ఏవో టెక్నికల్ అబ్‌జక్షన్స్ ఉన్నవి అన్నారు. శ్రీ జె. వి. నరసింగరావుగారు మంత్రిగా ఉన్నప్పుడు—రూల్సు రిలాక్స్ చేసి, ఎటువంటి అబ్‌జెక్షన్స్‌లేకుండా ఆ చెరువులన్నీ మరమతు చేయిస్తామన్నారు. ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహిస్తూ, ప్రజలను సంతృప్తి కలిగించుచున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఎంతో గర్వపడవలసిఉంటుంది. మన ముఖ్యమంత్రిగారు ఎడ్మినిస్ట్రేషన్ చక్కబరచి, అభివృద్ధి కార్యక్రమాలు అమలుజరిపి, దేశాన్ని ముందుకు తీసుకుపోయి ముందుతరాలవారికి మార్గదర్శకులుకాగలరని ఆశించుతూ విరమిస్తున్నాను

శ్రీ కె. వి నారాయణరెడ్డి.—అధ్యక్షా, మనము సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించుకోవాలనే ఉద్దేశ్యంతో పరిపాలనా వికేంద్రీకరణ పద్ధతిని ఏర్పాటు చేసుకొన్నాము. దానిఫలితంగా గ్రామసీమలు బాగుపడాలని ఆశించు చున్నాము మనము ఆర్థిక అసమానత్వము పోవాలని ప్రణాళిక వేసుకొన్నాము. మన ప్రణాళిక విజయవంతంగా అమలు జరగాలంటే, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా ఉండాలి. సమర్థులైన, యోగ్యులైన ఉద్యోగులు ఉంటేనేగాని, మన ప్రణాళిక విజయవంతంకాదు; ఇప్పుడున్న ఆర్థిక అసమానత్వమును దూరము చేయలేము. మన ప్రభుత్వ యంత్రాంగము చాలా పెద్దది. మన ప్రభుత్వ ఉద్యోగులలోనే ఆర్థిక అసమానత్వము ఉన్నది. అటువంటప్పుడు బయట సమానత్వము రావాలంటే చాలా కష్టము అవుతుంది. మామూలు ఉద్యోగికి నెలకు 50 రు. లు జీతం దొరుకుతుంది. నెలకు 5,500 జీతము తీసుకొనే ఉద్యోగి కూడ ప్రభుత్వములో ఉండెను. ప్రభుత్వ ఉద్యోగులలోనే ఆర్థిక అసమానత్వము హెచ్చుగానున్నది ప్రభుత్వ యంత్రాంగములో అవినీతి, లంచగొండితనం పెరగ టానికి ఇదియే కారణమై ఉండవచ్చును, అనుకొంటున్నాను. ఈస్ట్ ఇండియా కంపెనీ కాలంలో ఉండిన ఆఫీసు ప్రొసీజర్—టాకెన్‌హాంసిస్టమ్—యీరోజువరకు అట్లాగేఉన్నది దానిలో మార్పులు రాకపోవటం ఆశ్చర్యంగానే ఉన్నది. ప్రభుత్వ యంత్రాంగంలో తీసుకురావలసిన మార్పులు సూచించటానికై గత పది, పదిహేను సంవత్సరాలనుండి అనేక కమిటీలు, కమీషన్‌లు వేయబడినవి. అపిల్‌బీ కమిటీ, గోర్వాలా కమిటీ మొదలైనవి ఏర్పాటు కాబడినవి. అయితే ఆ కమిటీలు కమీషన్‌లుఇచ్చిన సలహాలను ప్రభుత్వం ఎంతవరకు పాటించారని అడుగుతున్నాను. ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు తీసుకురావటానికి ప్రభుత్వం ఏమి కృషి చేస్తున్నది ఇంకా ఏదైనా కమిటీ వేయటానికి ఆలోచిస్తున్నారా? సెంట్రలై జేషన్ ఆఫ్ సర్వీసెస్ కొన్ని జరిగాయి. అందులో లోపాలు లేకపోలేదు. ఐ. పి. ఎస్; ఐ సి. ఎస్, పూర్వము ఉండేవి. ఇప్పుడు ఐ. ఏ. ఎస్. ఏర్పాటు చేసుకొన్నాము. కొన్ని సర్వీసెస్‌లో సమర్థులైనవారు లేకపోవచ్చును. రెవెన్యూ

డిపార్ట్ మెంట్ లో ఐ. ఎ. ఎస్. కోటా పెంచాలని నేను కోరుతున్నాను. సెక్రటరీస్ ఎడిషనల్ సెక్రటరీస్, జాయింట్స్ సెక్రటరీస్, స్పెషల్ సెక్రటరీస్ హోదాలు పెట్టారు డిప్యూటీ సెక్రటరీస్, అండర్ సెక్రటరీస్ పదవులు క్రియేట్ చేశారు. ఈ మాదిరిగా సెక్రటేరియట్ లో యీ పది సంవత్సరాలలో ఎంతో స్టాఫ్ పెరిగింది. జాయింట్ సెక్రటరీ, స్పెషల్ సెక్రటరీ, ఎడిషనల్ సెక్రటరీ చేసేపని ఏమీఉండదు. డైరక్టరేట్ లో, సెక్రటేరియట్ లో మామూలుగా ఎల్. డి. సి నోట్ పుటప్ చేస్తే, దానిపైన సూపరింటెండెంట్ ఏదైన వ్రాసి సిగ్నేచర్ చేస్తాడు. తర్వాత సిగ్నేచర్ మంత్రివరకు జరుగుతుంది. సెక్రటరీగాని, అసిస్టెంట్ సెక్రటరీ గాని, జాయింట్ సెక్రటరీగాని ఆలోచించి చేసేదిలేదు. వరుసగా సంతకాలు పెట్టుకొంటూపోతారు ఈ ఆఫీస్ ప్రొసీజర్-యీ టాటన్ హామ్ సిస్టమ్-మార్చాలి. ప్రజలకు పనులు తొందరగా అయ్యేటట్లు చూడాలి. ఈ ఆఫీస్ ప్రొసీజర్ మార్చక పోతే, ప్రభుత్వ యంత్రాంగాన్ని సంస్కరించకపోతే, మనం సోషలిస్టు సమాజ వ్యవస్థను స్థాపించటం సాధ్యంకాదు సెంట్రల్ సెక్రటేరియట్ లో, జిల్లా ఆఫీసు లలో ఆఫీసు ప్రొసీజర్ మామూలు మనిషికి అర్థంకాదు కాబట్టి ఒక ఎంక్వయిరీ ఆఫీసును సెంట్రల్ సెక్రటేరియట్ లో తప్పకుండా ఏర్పాటు చేయాలని కోరు తున్నాను. ప్రజాప్రతినిధులు ప్రభుత్వానికి పంపుకొన్న మెమోరాండాలకు, పిటీషన్ళకు వారంరోజులలో ఎక్నాలెడ్జ్ మెంట్ అయినా ప్రభుత్వంనుండిరావాలి. ప్రభుత్వం ఆ ఏర్పాటు చేస్తారని ఆశిస్తున్నాను. మనం స్టేటస్టికల్ బ్యూరో ఒకటి ఏర్పాటు చేసుకొన్నాము. యీ స్టేటస్టిక్స్ తయారు చేయటం మన ప్లానుకు చాల ముఖ్యము; చాల అవసరము మాకు 1958, 1959 స్టేటస్టిక్స్ సప్లయి చేస్తున్నారుగాని, లేటెస్ట్ స్టేటస్టిక్స్ మాకు అందజేయటంలేదు. ప్లానింగ్ లో ఇవాల్యుయేషన్ కమిటీ ఒకటి ఏర్పాటు చేసుకొన్నారు. బ్యూరో ఆఫ్ ఎకనా మిక్స్ ఉంది. డిస్ట్రిక్ట్ గెజిటర్స్ అని వేరే శాఖ ఒకటి పెట్టుకొన్నారు. ఇన్ ఫర్మేషన్ ఆఫ్ బ్యూరో క్రిందకూడ కొన్ని ప్రచురణలు జరుగుతున్నవి. ఇదంతా డూప్లికేషన్ ఆఫ్ వర్క్ అనుకొంటున్నాను. వీటన్నింటినీ రీ—ఆర్గనైజ్ చేసి బ్యూరో ఆఫ్ ఎకనమిక్స్ అండ్ స్టేటస్టిక్స్ అని ఒకటే ఏర్పాటుచేస్తే చాలా బాగుంటుంది. మన ఇన్ ఫర్మేషన్ బ్యూరో చక్కగా పనిచేస్తున్నదని ముఖ్యమంత్రి గారు చెప్పారు. మహారాష్ట్ర ప్రభుత్వంకూడ ఇన్ ఫర్మేషన్ బ్యూరో ఏర్పాటు చేసుకొన్నది. అది మహారాష్ట్ర ఆర్థిక, సామాజిక, సాహిత్య, సాంస్కృతిక గ్రంథాలనెన్నింటినో ప్రచురించింది. మహారాష్ట్ర ప్రభుత్వమువారు ఢిల్లీలో కూడ ఇన్ ఫర్మేషన్ బ్యూరోను ఏర్పాటు చేసుకొన్నారు. వారి సంస్కృతిని, వారు సాధించిన అభివృద్ధిని, వారి చరిత్ర గొప్పతనాన్ని ఢిల్లీలో ఉన్న తమ ఇన్ ఫర్మేషన్ బ్యూరోద్వారా అందరికీ తెలియజెప్పటం జరుగుతున్నది మనంకూడ ఒక ఇన్ ఫర్మేషన్ సెంటర్ ఢిల్లీలో ఏర్పాటు చేసుకొని, మనంసాధించిన అభివృద్ధిని మన చరిత్రను ఇతరరాష్ట్రాల వారందరికికూడ తెలియజేస్తే బాగుంటుంది. ఆంధ్రు లెవరో, ఆంధ్రులు సాధించినదేమిటో, వారి పరిస్థితులు ఏమిటో ఇతర రాష్ట్రాల వారికి కూడ తెలిసే అవకాశం ఏర్పడుతుంది. దానివల్ల మనకు పబ్లిసిటీకూడ వస్తుంది. దానివల్ల మన స్టేటస్ పెరుగుతుంది. మన ఉస్మానియాయూనివర్శిటీలో

ఉన్న మహారాష్ట్ర ప్రొఫెసర్స్‌కు మహారాష్ట్ర చీఫ్ మినిస్టర్ లెటర్ వ్రాసి, ఫలానా విషయాలపై కంట్రిబ్యూట్ చేయమని వారిని ప్రోత్సహిస్తూఉంటారు. అయితే ఆంధ్రులుయిక్కడఉండనీ, ఇతర రాష్ట్రాలలో ఉండనీ, వాళ్ళనుంచి contribution తీసుకొనేటటువంటి అవకాశాన్ని కల్పించాలని ముఖ్యమంత్రిగారికి సూచన యిస్తున్నాను. Estimates Committee, Public Accounts Committee, ఈ రెండు ముఖ్యమైన కమిటీలు legislature లో 10 సంవత్సరాల నుంచి ఎన్నో reports present చేసినారు reports ను ఎంతవరకు అమలు పెట్టినారు అని పరిశీలించినట్లయితే, ఆ recommendations లో 100 కి 20 భాగాలు కూడ అమలులో పెట్టలేదు. ఎన్నో financial irregularities చూపించారు. ఎంతో మంది ఉద్యోగులపైన అసమర్థత చూపించారు దానిపైన ఏమి చేయకుండా అట్లానే తుడిచివేసినారు. Public Accounts Committee, Estimates Committee యివే ముఖ్యమైన కమిటీలు. ప్రతిపక్షనాయకులు గాని, సభ్యులు గాని, ఏమైన విమర్శ చేస్తూ ఉంటే, ఆ విమర్శను విమర్శ తీరుగా చూడక, contribution తీరుగా తీసుకొని, అసెంబ్లీలో చెప్పినవిగాని బైట పత్రికలలో ప్రకటించినవి గాని ఆలోచించడానికి Information Bureau లో ఒక officer ను నియమించి నట్లయితే బాగా ఉంటుంది. Leaders గాని, శాసన సభ్యులు గాని గవర్నమెంటు పైన ఏ విమర్శలు చేసినా, విమర్శ అనుకోకుండా వాటిని ఆలోచించి, ఏమి చేసినారో ఆ replies ఆ సభ్యుడికి పంపిస్తే బాగా ఉంటుందని సూచిస్తున్నాను. ముఖ్యమంత్రిగారు ప్రభుత్వ యంత్రాంగంలో మార్పులు తప్పక రావాలి, అవినీతి ఉన్నదని అంటూ, ప్రతి గవర్నమెంటులో ఉంటుంది. ఆంధ్ర ప్రదేశ్ గవర్నమెంటుకే కాదు. ఇండియా గవర్నమెంటులో గాని ఇతరదేశాలలో అయినా ఎక్కడైనా ఉంటుంది అని చెపుతూ bureaucracy అవసరమే గాని చాల పెరిగి పోయింది అన్నారు. అవినితి చాల పెరిగి పోయింది కాబట్టి గవర్నమెంటు ఉద్యోగులపైన పత్రికలలో గాని ఎక్కడైనాగాని విమర్శ వచ్చి నట్లయితే ఊరికే పేపరులో వచ్చినదికదా అని కాకుండా Intelligence department ద్వారా నిజమా కాదా అని enquiry చేయించడం చాల అవసరం అది తేలకపోయినట్లయితే, నిజం కాకపోయినా warning యిచ్చి సమర్థనీయంగా, ఉండేటటువంటి code of conduct క్రిందకు తీసుకురావాలని అంటున్నాను. మన ఆఫీసర్స్ ఎంతోమంది 1946 కంటె ముందు నుంచి ఉన్నారు. వాళ్ళ దృక్పథం మారలేదు ఎన్నో legislatures వచ్చినాయి. Gazetted Officers, Assistant Secretaries level లోనే కాదు. Secretaries level లో కూడ కొందరిని నేను చూచాను అసలు ఈ legislature కు ఏమి ప్రాముఖ్యం ఉన్నది. ఈ యంత్రాంగానికి ఎంత ప్రాముఖ్యం ఉన్నది ? ఎట్లా జరుగుతున్నది ఈ విషయాలన్నీ వారికి తెలియజేయుటకు re-orentation course ఒకటి పెట్టి నట్లయితే బాగా ఉంటుంది. శాసనసభ్యులు, మినిస్టర్లు కూడ దానిలో పాల్గొంటే బాగా ఉంటుంది అనుకుంటాను మనం మార్చుకున్నటువంటి ప్రభుత్వ విధానాలకు వాళ్ళు అలవాటు పడలేదు. అలవాటుపడాలని కోరుతూ, యిటువంటివి

ఏర్పాటు చేసినట్లయితే చాల బాగా మనం ప్రభుత్వ యంత్రాంగాన్ని నడుపుకో గలుగుతామని సూచన చేస్తూ విరమిస్తున్నాను.

శ్రీ పి. వెంకటరెడ్డి (ఉదయగిరి) :— అధ్యక్షా, ముఖ్య మంత్రిగారు ప్రవేశ పెట్టిన రెండు డిమాండ్లను బలపరుస్తూ ఒక ప్రధానమైన విషయాన్ని వారి దృష్టికి తీసుకురావాలని ప్రయత్నిస్తున్నాను. స్వతంత్రం వచ్చిన తరువాత ప్రగతి పథంలో మన దేశం పయనించడం మొదలు పెట్టినది. తరతరాలుగా దేశంలో అట్ట అడుగన వుండి సాంఘికంగాను, ఆర్థికంగాను, అన్ని విధాల వెనుక బడిన జాతులు, కులాలు కొన్ని ఉన్నాయి. ప్రత్యేక రక్షణ యిస్తే తప్ప ఆ కులాలు, ఆ జాతులు ఎప్పుడూ బాగుపడవు. బాగుపడిన వాళ్ళే యింకా పైకి పోతూ ఉంటారు. వాళ్ళు యింక ఎప్పటికీ బాగుపడరు అనే ఉద్దేశ్యంతో స్వతంత్రం వచ్చిన తరువాత, రాజ్యాంగ రీత్యా అయితే ఏమి, చట్టాలు చేయడం ద్వారా అయితే ఏమి వాళ్ళకు ప్రత్యేక సౌకర్యాలు యిచ్చారు అది చాల హర్షించదగ్గ విషయం promotions విషయంలో మాత్రం యిటీవల ఉద్యో గులలో చాల అలజడి, అసంతృప్తి ఉన్నమాట ప్రభుత్వానికి కూడ తెలుసునని అనుకుంటున్నాను. ఆ విషయం సానుభూతితో పరిశీలిస్తారని ఆశిస్తున్నాను. కొన్ని కులాలు, తెగలు అని విభజించి ఫలాని ఫలాని తెగలు, Scheduled castes క్రింద వస్తాయి, ఫలానివి Scheduled tribes క్రింద వస్తాయి, కొన్ని backward classes క్రింద వస్తాయని notify చేసి విద్య విషయంలో ఉద్యోగాల విషయంలో అన్ని విషయాలలో కూడ కొన్ని సీట్లు కేటాయించి ప్రత్యేక సౌకర్యాలు కలిగించారు. విద్యకోసం ప్రత్యేకంగా funds budget లో కేటాయించడం జరుగుతూ ఉన్నది. ఇది చాల హర్షించదగిన విషయం. దేశంలో తరతరాలుగా రాయల కాలంనుంచేకాదు, అంతకు పూర్వం నుండి కూడ ఎట్టి అభివృద్ధికి నోచు కోని కొన్ని ప్రాంతాలు ఉన్నాయి. బ్రిటిష్ ప్రభుత్వంలో అయితే ఏమి, కాంగ్రెసు ప్రభుత్వంలోనేమి ఆర్థికంగా, సాంఘికంగా విద్యా విషయికంగా ఆందోళన జరిగిన చోటనే జరుగుతున్నది కాని మిగతా వెనుకబడిన ప్రాంతాలలో ఆందోళన జరిగే దానికి కూడ అవకాశం లేకుండా పోతున్నది. ఆందోళన లేనందువల్ల ఏమాత్రం అభివృద్ధి చెందకుండా, కాంగ్రెసు ప్రభుత్వం వచ్చి యిన్ని సంవత్సరాలైనా 1,½ మైనరు ఇరిగేషన్ పనులుతప్ప రోడ్లు electricity ప్రతి విషయంలో వెనకబడి అన్ని విధాల అట్టఅడుగున ఉండే ప్రాంతాలు కొన్ని ఉన్నాయి. నిపుణుల కమిటీ నొకటి నియమించి రాష్ట్రంలో ఏ ఏ ప్రాంతాలు మిక్కిలి వెనుకబడి ఉన్నాయో పరిశీలించి, వాటిని backward అనో, more backward, అనో most back word అనో గవర్నమెంటు ఏవిధంగా తలిస్తే ఆవిధంగా notify చేయించాలి. Notify చేయించడంలో రాష్ట్రంలో ఏ జిల్లానో ప్రాతిపదికగా తీసుకుంటే చాల ప్రమాదం వస్తుందని మనవిచేస్తున్నాను. ఉదాహరణకు నెల్లూరు జిల్లా తీసికోండి. Officers గాని, మంత్రులుగాని నెల్లూరు జిల్లాకు వచ్చేటప్పుడు trunk road మీద గాని rail-road లో గాని ప్రయాణిస్తారు. అప్పుడు కేవలం అభివృద్ధి ప్రాంతాలే వారికి కనబడతాయి. నెల్లూరు జిల్లా చాలా సస్యశ్యామలంగా ఉన్నది. అన్ని విధాల అభివృద్ధి చెంది ఉన్నది అనుకుంటారు. వాస్తవానికిరాయలసీమలోగాని,

తెలంగాణాలోగాని ఏ ప్రాంతంలో కూడ అటువంటి backward areas లేవు అని అనిపించే ప్రాంతాలు ఉన్నాయని గట్టిగా మనవిచేస్తున్నాను. ఇంతవరకు తాసిల్దారు కూడ వెళ్ళలేనటువంటి పరిస్థితులలో ఉన్న గ్రామాలు ఎన్నో ఉన్నాయి, నాకు తెలుసు. ఆ విధంగా ఉదయగిరి, కనిగిరి తాలూకాలు ఉన్నాయి. ఆ తాలూకాలో కొన్ని ప్రదేశాల్లు ఎందుకూ పనికిరాని బీడు ప్రదేశాలలో ప్రజలు వలసలుపోయి ఎక్కడనో సంపాదించుకొనివచ్చి అక్కడ బ్రతకడం ఈమాదిరి ఉన్నాయి. అలాంటప్పుడు జిల్లా అని కాకుండా, తాలూకా అని గాని, బ్లాక్ అని గాని, లేదా నియోజకవర్గం అని గాని ఏదైనాసరే యిటువంటి ప్రాతిపదిక తీసుకొని, ఏవి వెనుకబడిఉన్నాయో వాటిని notify చేయించి, ప్రత్యేక రక్షణ నిచ్చి, budget లో ప్రత్యేకంగా funds provide చేస్తే తప్ప ఎప్పటికీ అభివృద్ధి కావు అని ముఖ్యమంత్రిగారికి మనవిచేస్తున్నాను. ఇప్పుడు బ్లాకులు సమితులు పెట్టినారుగదా? అలాంటి వాటికి సౌకర్యం ఉంటుంది అనుకుంటే-దానిలో కూడ డెల్టా ప్రాంతాలు, అభివృద్ధి చెందిన ప్రాంతంలోనే వాటికికూడ పోటీపడవలసి వస్తున్నది. ఈ నాడు middle school గాని, high school గాని రోడ్డుగాని, ప్రతి విషయంలో కూడ contribution కావాలి అంటున్నారు. అందుచేత అభివృద్ధి చెందిన ప్రాంతాలతోపాటు వీళ్ళుకూడ చేసుకోవాలంటే ఏ మాత్రం చేసుకోలేక పోతున్నారు. అందుచేత funds అన్నీ ఊరక నే మిగిలిపోయి surrender చేయాల్సిన అవసరంకూడ ఏర్పడుతోంది. ఏఆఫీసర్ కూడ ఆప్రాంతాలకు వెళ్ళడంగాని, చూడ్డం గాని తటస్థించలేదు. Communications లేనందువల్ల ఎవరుపోలేనందువల్ల అవి ఎట్లా ఉన్నాయోకూడ ఎవరూచూడలేదు. బ్లాకులు నిర్ణయించడంలో కూడ కొన్నిచోట్ల 50, 60 వేల జనాభాకు, 100 చ. మైళ్ళకు కూడ బ్లాకులు ఉన్నాయి. కనిగిరి తాలూకాలో వెనికళ్ళ బ్లాకుఉన్నది 560 చ. మైళ్లకు ఒక్కటే బ్లాక్ పెట్టారు. 61 census ప్రకారం లక్షజనాభా ఉన్నది. అంత పెద్ద ప్రాంతాన్ని వెనుకబడిన ప్రాంతాన్ని ఒక బ్లాక్ చేయడంతో పొందదగిన అవకాశాన్ని కూడ పొందలేకుండా పోతున్నారు ఈ contributionsకు తట్టుకోలేక ఎంతో బాధ పడుతున్నారు. నాగార్జునసాగర్ ప్రాజెక్టు క్రిందగాని మరే ప్రాజెక్టుక్రిందగాని భవిష్యత్‌లో ఏనాటికి నీటివసతికి నోచుకొని ప్రాంతాలుఉన్నాయి. అటువంటి ప్రాంతాలకు priority యిచ్చి ప్రత్యేక సౌకర్యాలు కలిగించి electricity supply చేసి, బావులకు సబ్సిడీలు ఎక్కువయిచ్చి, రైతుల పరిస్థితి మెరుగుపరచి ఏవిధంగా ఆ ప్రాంతాలు అభివృద్ధి చెందుతాయో ఒక పథకం వేయించి దానిద్వారా అభివృద్ధి చేయిస్తే తప్ప ఎన్ని ప్రణాళికలు అమలు జరిపినా ఆ ప్రాంతాలు అలాగే ఉంటాయని నేను వినయపూర్వకంగా మనవిచేస్తున్నాను. గ్రామానికి గ్రామానికి మధ్య ఒక మైలు, 2 మైళ్ళు అయితే contribution మీద వేసుకోగలరుగాని 6 మైళ్ళు 10 మైళ్ళు ఎన్నడూ మనుష్యులు సంచరించడానికి వీలుకాని అడవి ప్రాంతాలలో ఉద్యోగులుపోలేరు. ఎవరు పోలేరు. అటువంటి ప్రాంతాల్లో-రోడ్డు వేసుకోవాలంటే లక్షలు, వేలు అవుతుంది. Contribution ఉంటెనే మీకు రోడ్లు అంటే-రోడ్లు లేకపోతే పోనీలెఅని గమ్మున ఊరుకుంటారు. Block funds లో communications క్రింద 85 వేలో ఎంతో ఉంటుంది. అది ఏమాత్రం చాలదు. అలాంటి పరిస్థితిలో

Highways department అటువంటి వాటికి ప్రాధాన్యతయిచ్చి అక్కడ రోడ్లు వేస్తేతప్ప ఏమాత్రం ప్రయోజనంలేదు. Major Irrigation project లకు వీలు లేనప్పుడు minor irrigation కు అవకాశం ఉండే sources అన్నీ పరిశీలించి వాటికి ప్రత్యేకంగా funds యిచ్చినప్పుడే ఆ ప్రాంతాలు అభివృద్ధికి వస్తాయి. Communal G O పెట్టి అట్టడుగున ఉండే కులాలను తెగలను, ఏవిధంగా వృద్ధిచేయడానికి, వారిపరిస్థితులను మెరుగు పరచడానికి ప్రభుత్వం బాధ్యత వహించి మేలుచేస్తున్నదో, అదేవిధంగా రాష్ట్రంలో చాల వెనుకబడిన ప్రాంతాలు తరతరాలుగా వెనుకబడి ఉన్న ప్రాంతాలను backward areas గా నిర్ణయించి, వాటి విషయంలో ప్రత్యేక శ్రద్ధతీసుకోవాలి కాంగ్రెసు ప్రభుత్వం వచ్చిన తరువాత దేశంలో ఎంతో అభివృద్ధి జరుగుతున్నది. ఎన్నోపనులు చేస్తున్నది. ఎన్నో ఇరిగేషన్ ప్రాజెక్టులు కడుతున్నది ఎన్నో పరిశ్రమలు run చేస్తున్నది అంటున్నారు. మా constituency లో గాని, చుట్టుప్రక్కల తాలూకాలలోగాని ఏ పరిశ్రమ కొరకైనా ఎన్ని మెమొరాండములు ప్రభుత్వానికి యిచ్చుకున్నా అక్కడికి ఆ పరిశ్రమ రావడం తటస్థించదు. ఉదయగిరి ప్రాంతంలో చాలా మంచి మట్టి దొరుకుతుంది. అక్కడ ఒకపింగాణి పరిశ్రమను నెలకొల్పవచ్చును. వెలిగని బ్లాకులో, గుడిపాటిపల్లెలో మంచి మట్టి వున్నదని డిపార్టుమెంటువారు పరిశీలనచేసి సర్టిఫై చేశారు. అయితే ఎవరైనా వచ్చి పరిశ్రమ నెలకొల్పడానికిమాత్రం 'విద్యుచ్ఛక్తి లేదు' అంటున్నారు ఈ విషయాల నన్నిటినీ దృష్టిలో పెట్టుకుని వెనుకబడిన ప్రాంతాలను వెనువెంటనే అభివృద్ధిచేసే కార్యక్రమాలు చేపట్టే నిమిత్తం ఒక లెజిస్లేషన్ తీసుకురావలసిందిగా ప్రభుత్వాన్ని కోరుతూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు ధన్యవాదాలు అర్పిస్తూ యింతటితో సెలవు తీసుకుంటున్నాను.

శ్రీ వందేమాతరం రామచంద్రరావు (మెడ్చల్):— అధ్యక్షా, ఈ శాసన సభలో జరిగే చర్చల తీరులో గమనించవలసిన ఒక విషయ మున్నది. ప్రభుత్వ పక్షం, ప్రతిపక్షం అని రెండు పక్షా లున్నాయి, "మంత్రిగారు ప్రవేశపెట్టిన ఫలానా తీర్మానాన్ని నేను సమర్థిస్తూ" అని ప్రభుత్వపక్ష సభ్యుడు లోపాలను ఎత్తి చూపుతాడు ప్రతిపక్ష సభ్యుడుకూడా అదేవిధంగా లోపాలను ఎత్తి చూపుతాడు. అంటే యిద్దరూకూడా విమర్శిస్తారన్నమాట. జనరల్ అడ్మినిస్ట్రేషన్ పైకూడా అలాగే చర్చ జరిగినది. "తప్పులు లేకపోలేదు, తప్పు లున్నాయి, వాటిని దిద్దుకోవాలి'' అని ముఖ్యమంత్రిగారు అన్నారు ఆ విధంగా దిద్దుకొనేటప్పుడు ప్రతిపక్షంకూడా సహకరిస్తే బాగుంటుందని చెప్పారు. వారి విధంగా అపీల్ చేయడం మంచిదే మేము సహకరించడానికి సంసిద్ధంగా వుంటాము. అయితే మా సహకారాన్ని పొందడానికి సంసిద్ధంగా వున్నారా ? అని అడుగుతున్నాను. సహకారం అనేది ఒకవైపుతో ఆగిపోయేది కాదు, యిరువైపులా వుండేది. మా సహకారాన్ని తప్పకుండా పుచ్చుకోండి. నేను సహకరించడానికి సిద్ధంగా వున్నానని తమద్వారా ముఖ్యమంత్రిగారికి తెలియ జేస్తున్నాను.

తరువాత, శాసనసభా వ్యవహారాలలోని మరొక విషయంగూర్చి చెప్పాలి. సభ్యుడు ఉపన్యసిస్తున్నప్పుడు time limitation గూర్చి హెచ్చరించడం తమకు తప్పించుకోలేని ఒక బాధ్యత. ప్రతివారికి మీరు కావలసినంత సమయం యివ్వ లేకపోతున్నారు. రూల్సులోకూడా అదేవిధంగా వుంది. "Duration of speeches గూర్చి చెబుతూ"—

(Rule 152):—"No member except the Minister or the Leader of the Opposition or a member moving a bill or a no-confidence motion shall speak for more than 30 minutes except with the permission of the Speaker"

ఇక్కడమాత్రం అపోజిషన్ మెంబర్ అని, మంత్రిగారు అని చెప్పడం జరిగింది సభ్యులు ఎంతో ప్రయాసతో, ఎన్నో విషయాలు సేకరించి చెప్పవలయుననే ఉద్దేశంతో యిక్కడికి వస్తారు. అసలు కొంతమంది సభ్యులు పూర్తిగామాట్లాడ కుండా కూర్చోవలసివస్తున్నది. మీకు అవకాశం యివ్వాలని వున్నప్పటికీ, ఇవ్వ లేకపోతున్నారు దీనిలో మీరు కొన్ని మార్పులను తీసుకురావలసిందిగా కోరు తున్నాను. కొంతమందికి కమిటీలలో ప్రవేశించి అక్కడ పనిచేద్దామన్నా అవకాశం దొరకడంలేదు ఇక్కడ అసెంబ్లీలో మాట్లాడడానికి సమయంలేక, అక్కడ కమిటీలలో అవకాశంలేక యింక తన Contributionఏమిటో సభ్యునికి తెలియని పరిస్థితి ఏర్పడుతున్నది. కనుక ఈ విధానములో ఏమైనా మార్పులు తీసుకురావడానికి ఆలోచించవలసిందిగా కోరుతున్నాను.

తరువాత, ప్రభుత్వం ప్రమాణ స్వీకరణ చేసేప్పుడు "We will be loyal to the Constitution" అంటారు. కాని, ఆ తరువాత Constitution కు వ్యతిరేక మైన రూల్సు చేస్తూవుంటారని చెప్పవలసివస్తున్నది, శాసనసభా వ్యవహారాలు ఏ భాషలో జరగవలయుననే విషయానికి సంబంధించి రూలు 243 అనుకుంటాను, చూడండి—

"Language of the Assembly (Rule 243) — "The Business of the Assembly shall be transacted in English."

Constitution లోని ఆర్టికల్ 210 ఏవిధంగా వుందో చూడండి—

Art. 210:—"Notwithstanding anything in Part XVII, but subject to the provisions of Article 348, business in the Legislature of a State shall be transacted in the official language or languages of the State or in Hindi or in English..."

ఇది Constitution లో చెప్పినదానికి వ్యతిరేకంగా చేయడమే అవుతుందిగదా. దానిని సవరించాలంటే ఆర్టికల్ 208 కు వెళ్ళవలసి వుంటుంది. ఇటువంటివాటిని సవరించడానికి residuary powers తమకు వున్నాయి. దీనిని మార్చడానికి ఆలోచించవలసిందిగా మనవిచేస్తున్నాను.

ముఖ్యమంత్రిగారు పరిపాలనా విభాగాన్నిగూర్చిమాట్లాడుతూ అధికారుల conduct గూర్చికూడా మాట్లాడారు. 'అధికార్లు దేవతలు కారు, వారిలోకూడ

లోపాలు వుండవచ్చు' అన్నారు. అందుకే Anti-Corruption Department ఏర్పాటుచేశామన్నారు. ఇది చాలా వుపయోగకరమైన పనిచేస్తుందని నేను అనుకొంటున్నాను. అయితే దానికి తగినంత staff లేదు. ఎన్నో కేసులు వీరికి refer చేయబడతాయి. వాటిని వెనువెంటనే పరిష్కరించడానికి అవసరమైనంత staff లేదు. ఒకసారి స్టాఫ్ లేనందువల్ల సంవత్సరాలపాటుగా అట్లా ఇన్వెస్టిగేషనులోనే వుండిపోతున్నాయి. ఒక ఆఫీసరుకు వ్యతిరేకంగా అప్లికేషను వచ్చినా అతను అక్కడే వుంటాడు, యింకా కావలసినంత కరప్షన్‌లో ఇండల్జ్ అవుతూ వుంటాడు. దానిని చెక్ చేయడానికి మనదగ్గర సాధనం లేదు. ఆఫీసరును సస్పెండు చేయవచ్చుననవచ్చు ఈనాడు పైరవిచేయడం చాల చౌక అయింది. ఏమంత్రి దగ్గరకోవెళ్లి అక్కడే వుండడానికి ప్రయత్నం చేసుకొని అక్కడనే వుంటాడు. అందువల్ల, త్వరగా ఇన్వెస్టిగేషను చేయడానికి ఏంటీ కరప్షన్ బ్యూరోకు తగినంత స్టాఫ్ వుండాలని మనవిచేస్తున్నాను. అడ్మినిస్ట్రేషన్ చక్కబడాలంటే మెంబరుల సహకారం అత్యవసరమని వారు గ్రహించారు, అది చాల మంచిది. మెంబర్లు కూడ సహకరించడానికి సిద్ధంగా వుంటారు. సహకారం పొందడానికి వారుకూడ సిద్ధంగా వుండాలని మనవిచేస్తున్నాను. ఏంటీ కరప్షన్ బ్యూరోకు సంబంధించిన స్టాఫ్‌ను యింకా పెంచాలని మరొకసారి మనవిచేస్తున్నాను. మనమంతా కలిసి మన లెజిస్లేటివ్ కౌన్సిలును నిర్మాణం చేసుకున్నాము. లోకల్ బాడీస్ నియోజకవర్గాలుగా కొంతమంది సభ్యులు అందులోకి వస్తారు. ప్రస్తుత వాతావరణంలో రూలింగు పార్టీ తమ అనుచరులకు కొంతమందికి అందులో అవకాశం కలిగించడానికి అవి ఉపయోగిస్తున్నట్లు కనబడుతోంది. Loaves anc fishes మాదిరిగా వుంది. ఇట్లా చెప్పడానికి నాకు చాల దుఃఖంగా వున్నది. కౌన్సిలుకు టీచర్స్ కాన్‌స్టిట్యూయన్సీస్ వున్నాయి. గ్రాడ్యుయేట్స్ కాన్‌స్టిట్యూయన్సీస్ వున్నాయి. అసెంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీస్ కూడ వున్నాయి. అసెంబ్లీ కాన్‌స్టిట్యుయన్సీస్ కూడ వున్నాయి ప్రభుత్వ పక్షంవారు కొంత మందిని, ప్రతిపక్షంవారు కొంతమందిని నిలబెట్టి నెగ్గించుకోడానికి ప్రయత్నాలు చేస్తూంటారు. కౌన్సిలుకు మన అనుచరులను కొంతమందిని పంపిస్తున్నాము. మనవారికి కొంత అవకాశం కల్పిస్తున్నాము అనే మనోవృత్తితోచేయడంవల్ల లక్ష్యం మంచిదైనా మనోవృత్తి మంచిది కాకపోవడంవల్ల అనేక దుష్పరిణామాలు కలుగుతాయని మనవిచేస్తున్నాను. రివర్ వాటర్స్‌గురించి ఇంటర్ స్టేట్ డిస్ప్యూట్ మీద యిదివరకు మన అసెంబ్లీలో చర్చలు జరిగాయి. అది సహజం, అటువంటి సమస్యలు వచ్చినప్పుడు తప్పకుండ చర్చించవలసివుంటుంది. కాని, అట్లా చర్చించేటప్పుడుమాత్రం మనం అఖండభారతదేశానికి సంబధించిన వారమనే విషయం మరువకూడదు. ఇంతకుపూర్వం అసెంబ్లీలో రైపేరియన్ పాలసిగురించి చర్చలు జరిగాయి. అప్పుడు కొంతమంది సభ్యులు నాకు భారత దేశములో సంబంధంలేదు. నేను భారతదేశానికి దూరమైన వ్యక్తిని అనే స్పిరిట్‌తో మాట్లాడినారు. అటువంటి వాతావరణం యిక్కడ కనుపించింది. ప్రభుత్వ పక్షానికి సంబంధించినవారు, బాధ్యతగలవారు మాట్లాడుతూ ఆంధ్ర

జాతి, ఆంధ్రతేజం అనే శబ్దాలుకూడ ఉపయోగించారు. నేను ఆంధ్రుడను, నా మాతృభాష తెలుగు అని చెప్పడానికి నేను గర్విస్తున్నాను. కాని నేను ఆంధ్రుడను అయినప్పటికి భారతీయుడను అనే విషయంమాత్రం మరువకూడదు. జాతి అనే పదానికి తెలుగులో ఒక అర్థం, హిందీభాషలో మరొక అర్థం వుంది. ఉత్తర భారతంలో జాతి అని ఉపయోగిస్తే ఒక కమ్యూనిటిక్రింద, సాంప్రదాయం క్రింద వస్తుంది. తెలుగులో జాతి అంటే నేషన్ అనే అర్థంలో ఉపయోగిస్తాము. ఆంధ్ర జాతి అంటే-do the Andhras constitute a separate Nation? మంత్రులైనా, సభ్యులైనా, ప్రభుత్వపక్షానికి చెందినవారైనా, ఎవరైనానరే జాతి అనే శబ్దానికి సరైన అర్థం తెలుసుకొని ఉపయోగించాలని మనవిచేస్తున్నాను. శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య గారంటే నాకు చాల ఆదరం. అసెంబ్లీ డెలిబరేషన్స్‌కు వారు చాల కంట్రిబ్యూట్ చేస్తూంటారు. వారు రైపేరియన్ పాలసి గురించి మాట్లాడుతూ "We are surrounded by States inimical to us." అన్నారు ఈ స్టేట్సు భారతదేశంలో వున్నవేకాని ఇతర దేశంలోనివి కావు. వారు ఎనిమికల్‌గా వున్నారంటే కొన్ని పాలసీల మీద మాత్రమే అట్లా వుండవచ్చు. కాని అక్కడి ప్రజలు ఎనిమికల్‌గా లేరనే విషయం మరువకూడదు. వారుకూడ మనదేశంలో ఒక అంతర్గతంగా ఒకభాగంలో వున్నారు. కొన్నిపాలసీలమీద వారికి మనకూ భేదాభిప్రాయాలుండవచ్చు కృష్ణా, గోదావరి వాటర్స్ డిస్ప్యూట్ వచ్చినంతమాత్రాన వారు అన్ని విషయాలలోను మనకు వ్యతిరేకంగా వుంటున్నారు, మనం ఎనిమికల్ స్టేట్స్‌తో సరౌండ్ అయివున్నాము అనేవిధంగా ఆలోచించడం బాగా లేదని సవినయంగా మనవిచేస్తున్నాను. Andhras constitute a separate Nation అనే థీరీకూడ ప్రతిపాదించేవారున్నారు. ఇటువంటి ఫిసిఫేరియస్ టెండెన్సీస్ మనదేశంలో వున్నాయి. పాకిస్తాన్ ఏర్పడ్డది ఇటువంటి ఫిసిఫేరియస్ టెండెన్సీస్ వుండడం వల్లనే లాంగ్వేజ్ బేసిస్‌పైన మనం కొన్ని ప్రాంతాలు ఏర్పాటు చేసుకుంటున్నాము. ఫిసిఫేరియస్ టెండెన్సీస్ వచ్చి భారతదేశాన్ని వల్కనైజ్ చేయడానికి ప్రయత్నం చేస్తాయనే భయం ఉద్భవిస్తోంది, పెద్దపెద్ద దేశాలలోకూడ పూర్తి అటానమస్ స్టేట్స్ వున్నాయి అని సోవియట్ రష్యాను అనాలజీగా కూడ కొంతమంది యిస్తుంటారు. ఆ విధంగానే యిక్కడకూడ నిర్మించకూడదా అని అంటూవుంటారు. అక్కడ సావరిన్ స్టేట్స్ అన్నీ ఒక సంఘంగా కలిసిపోయాయి; మనదేశం ఎప్పుడూ ఒక రాజ్యంక్రిందనే వున్నది కాని చిన్నచిన్న సావరిన్ స్టేట్స్‌గా ఎప్పుడూ లేవు, చిన్నచిన్న పెట్టికింగ్‌డమ్స్‌గా వుండవచ్చుగాని ఫారిన్ స్టేట్స్‌గా వుండి ఇంటెగ్రేట్ అయిన పరిస్థితి యిక్కడ లేదు. ఒక సావరిన్ స్టేట్ క్రింద అడ్మినిస్ట్రేటివ్ కన్వీనియన్స్ కోసం కొన్ని ప్రాంతాలను ఏర్పాటు చేసుకున్న పరిస్థితి యిక్కడ వున్నది. అందువల్ల ఆ దేశాల అనాలజీ యిక్కడ అనువర్తించదని మనవిచేస్తున్నాను లాంగ్వేజ్ బేసిస్‌పైన మనం స్టేట్లులను ఏర్పాటు చేసుకున్నప్పటికీ కూడ మనం భారత భూభాగంలో అంతర్గతమైన స్టేటులో వున్నామనే విషయం మాత్రం మరువకూడదు. ఇటువంటి విషయాలపైన చర్చలు వచ్చినప్పుడు సెంటిమెంటుపైన

కంట్రోలు వుంచుకొని మాట్లాడితే బాగుంటుందని తమద్వారా హెచ్చరిక చేస్తూ యీ అవకాశం యిచ్చినందుకు తమకు కృతజ్ఞత తెలుపుతూ ముగిస్తున్నాను.

* శ్రీ దామోదరరెడ్డి — అధ్యక్షా, ముఖ్యమంత్రిగారు ప్రవేశపెట్టిన స్టేటు లెజిస్లేచర్, హెడ్స్ ఆఫ్ స్టేట్స్, మినిష్టర్స్‌కు సంబంధించిన డిమాండును బలపరుస్తూ కొన్ని విషయాలు చెబుతున్నాను వారు నిన్న తమ గంభీరమైన ఉపన్యాసంలో అవినీతిని నిర్మూలించి, సమర్థవంతమైన, నిష్కళంకమైన పరిపాలన స్థాపించాలని సెలవిచ్చారు. అందుకు వారిని అభినందించవలసి వుంటుంది. కాని, యిది ఎప్పుడు సాధ్యమవుతుంది? మన రాష్ట్రంలోవున్న మొత్తం ప్రజలందరూ సహకరిస్తేనే సాధ్యమయే పని యిది. ఒకవైపు ఉద్యోగులు, యింకొకవైపు నాన్‌అఫీషియల్స్ అందరూ కూడ యిది మన దేశం, మన రాష్ట్రం అని భావించినప్పుడే యిది సాధ్యమవుతుంది. మనదేశంలోని వారందరిలో దేశభక్తి పెరిగినప్పుడు యిది సాధ్యమవుతుంది నిన్న వారి విషయంలో అక్కామడేషన్ ఆఫీసరుల విషయం చెప్పారు. ఈ పట్టణంలో ప్రభుత్వానికి అవసరంవున్నా, ఉద్యోగులకు అవసరంవున్నా బిల్డింగులను, వసతిని కేటాయించడానికి ఒక అక్కామడేషను ఆఫీసరు అవసరమని వారుచెప్పారు. ఇప్పుడు ఒక ఆఫీసరు వున్నారు. హైదరాబాదు, సికిందరాబాదు సిటీలలో రెంటు కంట్రోలర్స్ వున్నారు, హైదరాబాదులో ఇద్దరు, సికిందరాబాదులో ఒకరు వున్నారని తెలుస్తోంది వీరు రెంటు ఫిక్సుచేయడానికి, టెనెంట్సును తొలగించి యజమానులకు యిళ్లు యిప్పించడానికి నియమింపబడ్డారు. ఆ పనిని వారు చూస్తున్నారు. Accommodation Controller అని ఇదే గ్రేడువారొకరు సెక్రటేరియట్‌లో ఉన్నారు ఆయనవద్ద ఎక్కడ ఇండ్లు కాళీలున్నాయో తెలుసుకొనడానికి కావలసిన statistics ఉండవు. Rent Controller వద్ద దావాలు వేసినపుడు ఏ ఇళ్లు ఖాళీగా ఉంటాయో statistics ఉంటాయి, ఈ పనికూడా వారికే అప్పగిస్తే బాగుంటుందని నా అభిప్రాయం. ఇద్దరు ఉద్యోగులు same grade వారే. ఇద్దరు తహసిల్దారు గ్రేడునుంచి వచ్చినవారే. పైగా Accommodation Controller కు రు. 100 లు కూడా ఇస్తున్నారు. ఎందుకో నాకు బోధపడడంలేదు. Rent control చట్టం 30-35 సెక్షన్ల మీద ఆధారపడిన చట్టం, అందులో సెక్షన్ 3 క్రింద మాత్రమే ఇప్పుడు Accommodation Controller చూస్తున్నాడు. మిగతా అన్ని సెక్షన్లు Rent Controller చూస్తున్నాడు ఆయనకే ఈ పనికూడా అప్పగిస్తే సులభంగా సమర్థవంతంగా సాగుతుందని నా అభిప్రాయం. మరొక విషయం—దేశ ఆర్థిక పరిస్థితులబట్టిచూస్తే మన సిబ్బందిఖర్చులు burdensomeగా ఉంటున్నది. అందరు సభ్యులు దీనిని ఒప్పుకుంటున్నారు. దీనికొరకు ఎన్నో కమిటీలు వేయబడ్డాయి. పరిశీలన చేసారు. నేటివరకు retrench చేసి ఆర్థికసోమతును బట్టి వారిని ఉంచాలనేది అమలులోనికి రావడంలేదు. దానినిగురించి శ్రద్ధవహిస్తారని నా అభిప్రాయం. నిన్న వారి ఉపన్యాసంలో గవర్నరుగారు 10 % తమ salary లో నుంచి తగ్గించుకున్నారని సెలవిచ్చారు. చాలా మంచివిషయం. ఇది మన దేశం; గవర్నరు, రాష్ట్రపతి మన దేశంవారే. రాష్ట్రపతిగారుకూడా

తమ salary లో నుంచి 1/2 వ వంతు మాత్రమే తీసుకుంటున్నారు. అనేకమైన ఆర్థిక ఇబ్బందులలో ఉంటున్నాము కనుక శాసనరూపంగా కాకున్నా తమంత తాముగా అయినా ఇంకా ఈ salaries ను తగ్గించుకుంటే బాగుంటుందని నా అభిప్రాయం Information Bureau అనేది ఈ demand లోనే వస్తోంది. దేశ అభివృద్ధి కార్యక్రమాలు ఎన్ని ఉన్నాయో rural population కు తెలియడం లేదు. Publicity కొరకు ఎక్కువ films ను గ్రామాలలో చూపిస్తే మన దేశంలో ఏమి జరుగుతుందో కనీసం rural population కైనా తెలుస్తుంది. వారి సహకారం మనకు లభిస్తుంది. నేను చేసిన సూచనలపై శ్రద్ధవహిస్తారని ఆశిస్తూ సెలవుతీసుకుంటున్నాను.

శ్రీ ఎన్. మోహనరావు (ఘన్‌పూర్) — అధ్యక్షా, ఈ చర్చ సందర్భంలో కొన్నివిషయాలు ప్రభుత్వ దృష్టికి తెస్తున్నాను. దేశ ఆర్థిక పరిస్థితులను సక్రమంగా రూపొందించడానికి సహకార సంఘాలు పనికివస్తాయని అనుకోవడం జరిగింది. అయితే ఈ రోజున జరుగుతున్న పద్ధతులనుచూస్తే సహకారసంఘాలు సామాన్య ప్రజానీకానికి ఏమీ ఉపయోగపడకుండా కేవలం సొసైటీలలో కొంతమంది ఏండ్లతరబడి ఆధిపత్యంచేత పెట్టుకొని వేలరూపాయలు కాజేస్తూ లక్షల రూపాయిల నష్టాన్ని తెస్తున్నాయని అనేక సొసైటీలగురించి అనేక ఫిర్యాదులు వచ్చినమాట తెలిసినదే. వరంగల్లు జిల్లాలోని ఇల్లెందు సొసైటీ సెక్రటరీ కొన్నివేల రూపాయిలు కాజేసాడని ప్రభుత్వంవద్ద చెప్పుకొన్నా దానినిగురించి విచారణ జరిగినా, ఇంతవరకు దానిపై ఎలాంటి చర్య తీసుకో లేదు. భోనగిరి తాలూకాలోని సాయిగూడెం గ్రామంలో రూరల్ బాంకుకు సంబంధించిన ప్రశిడెంటు 50 వేల రూపాయిలు స్వాహా చేశాడు. దానికి వ్యతిరేకంగా అక్కడి సెక్రటరీ కరప్రతం వేయడం, రైతాంగం ప్రతిపక్ష ఉప నాయకురాలు కమలాదేవిగారి నాయకత్వాన ప్రాతినిధ్యం చేయడం జరిగింది. ఇంతవరకు చర్యతీసుకోలేదు. కల్లు గీత పనివారికి సంబంధించి వరంగల్లు జిల్లాలో మొదట ఆదర్శ సొసైటీగా వరంగల్లు పట్టణాన్ని తీసుకు న్నారు. మూడులక్షలు రూపాయలు నష్టపోవడం జరిగింది, కొన్ని సంవత్స రాలనుంచి చర్యలు, వాదోపవాదాలు జరుగుతున్న విషయమని ప్రభుత్వానికి తెలుసు. అంత తీవ్రనష్టానికి సొసైటీని గురిచేసిన వారినుండి డబ్బు రాబట్టడానికి ఎటువంటి ప్రయత్నం చేసినట్లు కనబడదు. అధికారులు పరీక్షకై అటువంటి వారిని కాపాడడానికి పైనుంచి ఆజ్ఞలు, ఇతర సూచనలువచ్చి కేసులు pending లో ఉంచుతూంటే, లక్షలు రూపాయిలు దుబారా అవుతున్న విషయం ప్రభుత్వానికి చెబుతున్నాను. ఇప్పుడైనా ఎవరివల్ల ఆ నష్టం వచ్చిందో వారి నుంచి ప్రభుత్వడబ్బు రాబట్టడానికి ప్రయత్నం చేయాలి జిల్లాపరిషత్తు బిల్డింగ్ శంకుస్థాపనకై ఈమధ్య 30 వ తేదీన ముఖ్యమంత్రిగారు వరంగల్లు వచ్చారు. ఆ సందర్భంలో జిల్లాపరిషత్తు వైపునుంచి విజ్ఞాపనపత్రం ఇచ్చిన సందర్భంలో వరంగల్లు పట్టణానికి కావలసిన నీటిసప్లై పరిష్కారానికి ఒక సూచన చేయడం జరిగింది. దమ్మసాగర్ చెరువుద్వారా వరంగల్లుకు నీరు వస్తోంది. పట్టణం బ్రహ్మాండంగా అభివృద్ధి అవుతోంది. అది నీటికరువు ఉన్నప్రాంతం. నీటిసమస్య

పరిష్కారంకావడానికి గండిరామారం ప్రాజెక్టు కట్టడంవల్ల వేల ఎకరాలు భూమి ఖాస్‌కువచ్చి లక్షల రూపాయిలు ప్రభుత్వానికి రావడమేకాకుండా వరంగల్లుకు నీటి ఇబ్బందిలేకుండా ఉంటుంది. దానిని పరిష్కారం చేయడానికి పూనుకోవాలి. ఆ ప్రాజెక్టును మూడవ ప్రణాళికలో పూర్తిచేయవలసిన అవసరం ఉందని అనేకసంవత్సరాలనుండి చెప్పుకోవడం జరుగుతోంది. ఇంత వరకు అటువంటికృషి కనపడడంలేదు. ధర్మసాగరు ఊరిలో పోలీసుకాంపులు పెట్టి రైతాంగానికి ఖాస్ చేసుకోడానికి నాలుగైదు రోజులక్రితం 450 ఎకరాలు ఇచ్చారు దానివల్ల వ్యవసాయం పెంచడం, ఉత్పత్తి హెచ్చించడం ఎట్లా జరుగుతుందనుకొన్నారో తెలియదు ఈ ప్రాజెక్టును కట్టడంవల్ల ప్రభుత్వానికి ఆదాయం వస్తుంది. ప్రజల అవసరాలు తీరుతాయి మా జిల్లాలోని మానుకోట తాలూకాకు సంబంధించి గతసమావేశంలో ప్రభుత్వదృష్టికి తెచ్చాను. సెషన్ అయిన తరువాత నేను ప్రతిపక్ష ఉపనాయకురాలు శ్రీమతి కమలాదేవిగారు తాలూకా పర్యటనకు వెళ్ళినపుడు ఎంత దీనావస్థలో ఉన్నారో, ఎంత అధ్వాన్నంగా పరిపాలన జరుగుతుందో గుర్తించాము. అధికారుల సహకారం ప్రజలకు దొరకడంలేదు ప్రభుత్వపార్టీ చిన్నవిషయాలలో కూడా మంత్రిగారి చలువ, మెప్పు సంపాదించడం ఎట్లా అనే రీతిగా ప్రభుత్వయంత్రాంగం పనిచేస్తోంది, అక్కడ భయానకమైన పరిస్థితులు ఏర్పడ్డాయి గ్రామాదులలో కార్యకర్తలతో దాడులు చేయడం, రానురాను ఎంతవరకు వచ్చింది అంటే గూడూరు గ్రామములో కమ్యూనిస్టుపార్టీకి చెందిన ఒకవ్యక్తిని హత్యచేశారు. మేముపోయి విచారించిన తరువాత పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. శాంతిభద్రతలు లేవని, పోలీసు ప్రతిపక్షానికి ఏ సహాయంచేయక మంత్రిగారి ఆదరణ ఎట్లా సంపాదించాలనే విధానంపై నడుస్తోందని అక్కడ వెంటనే శాంతియుత పరిస్థితులు కల్పించడానికి చర్యతీసుకోవాలని కోరినాము. కాని యిప్పుడు మరల గత కొన్నిరోజులలో అక్కడజరిగిన భయానక సంఘటనలు చూస్తే డిపార్టుమెంటు ద్వారా ప్రజానీకానికి సహకారం దొరక్కపోవడమే కాకుండా అక్కడ ప్రజల యొక్క ప్రాణాలకు రక్షణలేకుండా పోవడం జరుగుతోంది. దానికి నాందిగా గూడూరులో ఒక అమాయకుని హత్యజరిగింది. ఈ భయంకర పరిస్థితులను గురించి ముఖ్యమంత్రిగారు బాధ్యతగా ఆ తాలూకాలో ఏ కారణాలవల్ల జరుగుతున్నవో వెంటనే విచారించి పరిష్కారమార్గం ఆలోచించి వెంటనే అదుపులో పెట్టకపోతే యింకా ఆశ్చర్యకరమైన పరిస్థితులకు దారితీయవచ్చు. వరంగల్లు జిల్లాలో నాలుగురోజులలో నాలుగు హత్యలు, ఒకరోజులో మూడు హత్యలు జరగడానికి దారితీసిన పరిస్థితులు ఏమిటని ఆలోచించాలి. అక్కడ ఏది జరిగినప్పటికీ "మనకు పైనఉండే అధికారులు, మంత్రులయొక్క సహకారం దొరుకుతుంది" అనుకునే వాతావరణం కొన్ని సంవత్సరాలనుంచి రావడంవల్ల దాని ఫలితంగా జిల్లాలో శాంతిభద్రతలు పూర్తిగాలేకుండా పోయినవి. ప్రజలప్రాణాలకు రక్షణ లేకుండా నాలుగు రోజుల్లో నాలుగు హత్యలు, ఒక రోజులో మూడు హత్యలు జరగడం మామూలు అయిపోయింది. దానికి కారణాలు ఏమిటో విచారించి తీవ్రమయిన చర్యలు తీసుకుని ఆ ప్రాంతంలో శాంతియుతమైన

వాతావరణం ఏర్పరచడానికి చర్యతీసుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నాను. అది జరుగకపోతే రానురాను చాల విషాదకరమైన పరిస్థితులు తయారయి తీవ్రమైన పరిస్థితులకు దారితీస్తుంది. కాబట్టి ముఖ్యమంత్రిగారు ప్రత్యేకంగా శ్రద్ధ తీసుకోవాలి పోలీసు డిపార్టుమెంటు ప్రజలకు సహకారం చేయడానికి బదులు ప్రతి విషయములో భూస్వాముల, పలుకుబడికలిగిన వ్యక్తుల ప్రాబల్యానికి గురి అయి రకరకాల ఒత్తిడులకు గురికావడం సర్వసాధారణంగా మానుకోట తాలూకాలో జరుగుతున్నది మానుకోట తాలూకాలో ఒక సర్‌పంచ్ ఒకరి పైన చేయి చేసుకోవడం సబ్ఇనస్పెక్టరుకు రిపోర్టు చేస్తే సబ్ఇనస్పెక్టరు "మీపైన ఉల్టా కేసు పెడతాను" అని బెదిరించే పరిస్థితిలోకి దిగజారడం జరిగింది. అందువల్ల ముఖ్యమంత్రిగారికి చేసే విజ్ఞప్తి ఏమంటే—వెంటనే అధికారులకు ఖచ్చితమైన ఆదేశములు యిచ్చి శాంతియుత వాతావరణం ఏర్పడడానికి అడ్మినిస్ట్రేషను చాల సక్రమంగా ఏలాంటి పక్షపాతంలేకుండా నిష్పక్షపాతముగా జరిగేటట్లు instructions యిచ్చి ఎప్పటికప్పుడు జిల్లాలో డైరక్టు సంబంధం ముఖ్యమంత్రిగారు పెట్టుకుని పై అధికార్లు క్రింది అధికార్లకు అదే విధముగా ఆదేశములు యిచ్చేటట్లు చేసి ఆ జిల్లాలోపల తాలూకా లోపల ఖచ్చితమైన స్వచ్ఛమైన పరిపాలన సాగించడానికి ఆదేశాలుయిచ్చి సహకారం చేయడానికి ముఖ్యమంత్రిగారు వెంటనే పూనుకోవాలని విజ్ఞప్తి చేస్తూ విరమిస్తున్నాను.

*Sri P Narasa Reddy* (*Nirmal*) — Mr Speaker, Sir, I support the Demands presented by the hon Chief Minister under the two heads—State Legislature as well as Heads of Departments

The opening speech of the hon Chief Minister that he is in to root out corruption and in that he wants the assistance from all the members of the Legislature is heartening He has also announced that the Anti-Corruption Bureau that is functioning in the State is doing well and in days to come it would continue to do good work In this regard Mr. Speaker Sir, I would invite the attention of the Government through you, that it is not enough to have one Anti-Corruption Bureau at the State level and then refer all such cases wherein complaints are made in the taluk and district level to that Bureau. I would quote an instance from Nirmal taluk where the ryots had complained against the Sub-Inspector of Police for his high-handedness and enormous bribes he had taken. The Superintendent of Police himself had gone to the place and taken statements from the ryots there and came to the conclusion that the Sub-Inspector was actually at fault and then suspended him. Subsequently, the Superintendent of Police was transferred and another Superintendent of Police had taken charge and he wanted to ascertain the facts from the same witnesses and for that purpose those witnesses were summoned to various places to give evidence and witnesses had to cover 12 to 16 miles much to their inconvenience. To add to that injury the concerned Sub-Inspector filed several complaints against those witnesses for the simple fact that they had made statements before the Superintendent of Police, for defamation and so on The poor ryots had to face all such humiliation from the Sub-Inspector and the case is still pending for the last several years. In that the morality of the Police. .. (interruption)

*Mr. Speaker.*—Is the Sub-Inspector of Police still working there? Is he not kept under suspension?

*Sri P Narasa Reddy* -The Sub-Inspector has been re-instated in service. He is working in the same district, but in a different station Such instances were brought to the notice of the concerned senior officials So, this type of enquiry would demoralise the public and no useful purpose wolud be served if any such complaint is made I would also point out that those persons who gave evidence were not quoted as witnesses.

*Mr. Speaker* -You may put it in writing and send a memorandum to the Chief Minister so that necessary action may be taken.

*Sri P. Narasa Reddy* - In this connection, I would suggest that Tribunals may be appointed at the District and taluk levels in order that any person who has been harrassed by any official for bribes and any such thing, could get immediate redressal and the Tribunal so appointed should enquire into such cases and dispose of the matter as soon as possible instead of having a protracted enquiry and go on recording statements Therefore, I would invite the attention of the Government that Tribunals at the District and taluk levels may be appointed

Coming to the other aspect wherein the public are also very much concerned, the administration in the Tahsil in the Revenue department, where the ryot of the village has some work or the other day in and day out, so far as Telangana is concerned, is being continued in the same old manner as it was prior to the reorganisation of the States i.e , in the old days of Nizam It is quite in contrast with what is happening in Maharastra State which is adjacent to most of the Telangana Districts To give an instance, if an application is given by a ryot either for a taccavi loan or regarding any other matter for which he wants immediate redressal, reply is not sent to him for months together In Maharastra State, there are registers wherein a reference is taken whenever any body gives an application and within a fortnight or so, a reply is given to the particular person. If such registers are not maintained here, then here is great scope for corruption. If an application is to be forwarded to the concerned Tahsildar by the concerned clerk, unless some emolument is either promised or given, the application would not move from desk to desk. It can be imagined what the plight of the poor ryot would be if he wants to get any redressal or any information. If, for moving an application from one desk to another, some emolument has to be given, then the purpose of the Revenue department at that level is not served and trying to put into execution so many developmental activities would not do any good to the ryot. I would therefore suggest that the maintenance of registers should be insisted upon so that poor ryots may get redressal very soon. So far as the application of laws are concerned, they are the sole authority and the process is very dilatory. The common man feels that it would take many a day to get redressal. To quote an instance, the Electricity Department in my taluk had cleared certain patta lands so that wires and poles may be established.

In the patta lands most of the gulmohar trees were cut down by the department Now, before the department wanted to remove those trees, permission had to be taken from the concerned Tahsildar The Tahsildar reported the matter to the Abkari officials and the Abkari officials in their turn referred the matter to the Collector. The Collector wanted a report from the concerned Tahsildar So, in this manner the paper was tossed from pillar to post In the meanwhile, some people unknowingly had taken away the trees which were cut by the Electricity department Such type of lathargicness and dilatory tactics may be avoided if some of the simple laws or simple rules are properly looked into. So far as the inspections that are conducted by the senior officers in the lower departments are concerned, they are more or less stereo-typed which do not tend or which do not verify or take out the defects that are existing in those departments. Usually the note put up by the subordinates or given by the subordinate is dittoed without going into the details To quote an instance, if any assignment has been done illegally or contrary to the G. O., the matter is reported to the Revenue Divisional Officer The report that is sought by the Tahsildar is given by a clerk who is a new L D C That report is dittoed by other officials through whom that report passes right up to the Revenue Divisional Officer and if a probe is requested, time and again every officer would try to maintain the correctness of what has been written by the lower official. Such officers do not care to consider the subtilities and so necessary redress could not be obtained by an ordinary person On the other hand, such clerks or the persons concerned are given encouragement I would suggest that where inspections are made, a new dynamic approach should be made. It has to be inspected as to what is the nature of the grievances, in how many cases the grievances have been redressed, in how many cases the petitions were sent back, how many applicationswere attended to, in how many cases action has been taken and how many case are pending and since how long Such inspections should be made. Regarding the Forest Department, so far as Telangana is concerned there is abundance of forests. Inspite of the abundance of forests, the necessary implements which are needed for the ryot are not catered to. To-day the hon. Minister for Forests said that the contractor had been asked to supply the necessary material to the ryots for their agricultural operations. This had not been completed by the contractor, with the result the ryot as usual comes into the forest and illicity fells all the standing trees and gives some amount to the concerned officer and gets back with the necessary implements. These implements are necessary for each and every ryot and in order that those necessary implements are given to them, we have suggested from the Zilla Parishad of Adilabad that depots may be maintained at forest circles so that the ryots may get the necessary implements at fair prices. This suggestion is ruled out by the forest officers saying that to maintain depots at the Ranger's quarters or at the forest quarters is cumbersome and would lead to financial difficulties, and that therefore the suggestion is not feasible. I would respectfully invite the attention of the Government to this aspect, if in spite of the abundance of forests, necessary agricultural implements are not supplied to the ryots, it is needless to say that corruption would increase and forests would also be destroyed.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య (సత్తెనపల్లి) — అధ్యక్షా, సంజీవ రెడ్డిగారు corruption విషయములో చెప్పిన మాటలు చాల సంతోషముగా వున్నవి అయితే అంత సమర్థుడయిన ముఖ్యమంత్రిగారు తానుకూడ ఏమీ చేయ లేను. అని చెపితే ప్రభుత్వమెషినరీ తనచేతినుంచి జారిపోయినదనే భయము ఏర్పడుతోంది. Control చేయలేని స్థితిలో వారికివున్న సమర్థత questionable అవుతుందనే భయము నాకు వుంది. అయినా చేయగలిగినంత చేయమని వారిని కోరుతున్నాను. ఈ విషయములో అందరి సహకారము కావాలని అన్నారు. నేను ఇదివరకే చెప్పాను తిలక్‌గారు responsible co-operation ఇస్తాము అని చెప్పారు. అట్లాగే తయారుగా వున్నాము. మేము ఏ suggestions అయితే ఇస్తామో దానికి వారుresponseఇస్తేదానిని అమలుచేయడానికి మాco-operationను ఇస్తాము. రామచంద్రరావుగారు మధ్యలో వచ్చారు. తమది ఆంధ్రజాతి అని ఉత్తేజపడుతున్నానని చెప్పారు నేను ఉత్తేజపడడమేకాదు, నా జీవితము అందులోనే అంకితము కావాలని దానిలోనే పోవాలని అనుకొంటున్నాను. అఖిలభారతము ఉండాలనే వారిలో నేను ఒకణ్ని జనము చచ్చిపోయినా అఖిల భారతము అనే పేరు ఒక్కటే వుండాలనే అభిప్రాయములేని వాణ్ని నేను అరవింద ఫిలాసఫీని విశ్వసించే వారిలో ఒకణ్ని ఆయన diversity in unity అని చెప్పారు. అంతేకాని unity in uniformity కాదని చెపుతున్నాను. దేశంలో వివిధ శక్తులున్నవి. ద్రవిడనాడు కావాలని కోరుతున్నారు. వారు కోరుతున్నది న్యాయముకాదు భారతదేశము ఐక్యతతో వుండాలి. ఆంధ్రజాతి అణగారిపోయిన తరువాత శ్మశానములో బ్రతికి వుండాలని చెప్పడములేదు. మనరాష్ట్రి అభ్యుదయానికి చుట్టుప్రక్కలవున్న రాష్ట్రాలవాళ్ళు ప్రతి నిమిషము లోను అడ్డువస్తున్నారు దీనిని కేంద్రము బలపరుస్తున్నది. ఈ రెండు శక్తులను ఎదుర్కొనకపోతే ఆంధ్రజాతి survival కాదని మనవి చేస్తున్నాను. ఇక Administrationకు వద్దాము, ఇదిచాల top heavy గా వుందని చెపుతున్నాను. అధ్యక్షా, మన శాసనసభ దగ్గరనుంచి ప్రారంభిద్దాము స్పీకరు గారికి ఈ నాలుగు గోడలమధ్య సంబంధము వుంది తప్ప బయటకు పోయనతరువాత ఏ కాగితము ఏమి చేయాలో స్పీకరుగారికి తెలియదు. ఏ తీర్మానం పంపిస్తే వస్తుందో, ఏ question పంపిస్తే వస్తుందో మాకు తెలియదు. Staff విషయము చూద్దాము. పని చేసేటప్పుడు గాడిద చాకిరి చేయిస్తారు. ఉద్యోగస్థుల విషయము వచ్చేటప్పటికి బయటవారిని నెట్టుకొని వస్తారు. మన Secretariat ను separate చేయడానికి constitutional provision వుంది. Constitution ను గౌరవిస్తున్నాము అని అనుకొంటే Legislature Secretariat ను separate చేసి పూర్తిగా autonomy ని కలుగచేయాలని కోరుతున్నాను. అది చేయకపోతే constitution ను గౌరవించినవారము కాము. శాసన సభ హక్కులను గౌరవించినవారము కాము. తమరు ఇచ్చిన వాగ్దానము మీద విశ్వాసముతో, ముఖ్యమంత్రిగారు constitution ను గౌరవించేవారు కనుక దీనిని separate చేస్తారని, ఇది వరకు విడిచి పెట్టిన సమస్య ఎక్కడ వున్నదో చూసి అక్కడ నుంచి పూర్తి చేస్తారని ఆశిస్తున్నాను. ఈనాడు శాసన సభకు

వున్న హక్కులు ఏమిటా అని సమస్య వచ్చినది. ఉద్యోగులను నిర్ణయించడము వగైరా విషయాలు సెంట్రల్ గవర్నమెంటు కావాలని అంటున్నారు. ముఖ్యమైన పన్నులుంచేవారికి కావాలంటారు. పనులు ఏమైన చేయడానికి ప్రయత్నిస్తే వాటికి corporations ఏర్పాటు చేస్తారు. ప్రతి corporation autonomous body అంటున్నారు. మన పని డిమాండ్సు pass చేయడానికి చేతులెత్తేంత వరకు. ఇది democracy కాదు. ఇది legislation కాదు. ఇది మరొకటి అవుతుంది. కాని ఇంకొకటి కాదని మనవి చేస్తున్నాను. మనకు Electricity Board వుంది. అది autonomous body. S R. T. C. వుంది. అది autonomous body. Industrial Board వుంది, అది autonomous body. ఖాదీబోర్డు, నాగార్జునసాగర్ కంట్రోల్ బోర్డు వుంది ప్రతిదానికి autonomous body ని పెట్టమంటున్నది. ప్రతి దానికి I A S. ఆఫీసరును appoint చేయాలని చెపుతున్నది. వీరిని transfer చేసే అధికారము రాష్ట్రప్రభుత్వానికి వున్నాదా? అందువల్ల Provincial autonomy ని అమలు జరుపక పోతే revolt త్వరలో రాబోతుంది అని చెప్పాలి. కళ్లారా చూస్తున్నాము. ఒక ఉదాహరణ చెపుతాను. బి. సి. రాయ్‌గారు చనిపోయారు కాని బీజము వేసి పోయారు. Industries విషయములో Centre encroach అయితే సహించము అని చెప్పారు. అస్సాము ఎదురు తిరిగినది. కాని ఆంధ్ర దేశము అసమర్థతతో ఊరుకొన్నది. ఎదురు తిరిగితే జవాబు చెప్పలేని స్థితి వస్తుంది అని కేంద్రము జ్ఞాపకము వుంచుకోవాలి. సెక్రటేరియట్‌లో మార్పులు తేవాలని కమిటి చెప్పినదానిని కూడ అమలు చేయుటం ప్రభుత్వానికి చేతకాలేకపోయింది. సెక్రటేరియట్‌ను, డైరెక్టరేట్‌ను mix చేసి మొత్తం ఎడ్మినిస్ట్రేషన్ easy చేయకపోతే సరిగ్గా నడవదు. జరుగుతున్న పనిని పబ్లిసిటీద్వారా చెబుతాం అంటున్నారు పబ్లిసిటి కోసం Public Relations office రాష్ట్రం మొత్తానికి ఒకటి వుంది. దానిలో పూర్తిగా రి-ఆర్గనైజేషన్ మెంట్ జరుగకపోతే అది నిరుపయోగం అవుతుంది. నా ఆంధ్రభాష సరిగా వుండకపోతే నాకు ఆంధ్రరాష్ట్రం అక్కరలేదు. ఆంధ్ర భాష సరిగా వుండాలంటే పరిపూర్ణమైన భాషా పరిజ్ఞానం కల్గిన వ్యక్తి Public Relations Officerగా వుండకపోతే ఆయన చెప్పేది ప్రజలకు తెలియదు, ప్రజలు చెప్పేది ఆయనకు తెలియదు. అందువల్ల తెలుగు బాగా తెలిసిన ఆఫీసరును వేయకపోతే అతను ఎంత సమర్థుడైనా లాభం వుండదు. ఇక Police Administration ఎలా ఉందంటే—రాష్ట్రాధికారులే అన్ని కమిటీలలోనూ వుంటున్నారు. అన్నిటిని ఎటానమస్ బాడీస్ అంటున్నాము. Sports కు సంబంధించి అన్ని కమిటీలకు ప్రెసిడెంట్ I. G. గారే. Badmeintion, Volley ball మొదలైన వాటికి 2, 3 వేల రూపాయలు ఇస్తున్నాము. కాని అవన్నీ ఎటానమస్ క్రింద పోతున్నాయి. వాటిల్లో రాష్ట్రాధికారులు వున్నారు. అధికారులు వున్నందువల్ల నిరంకుశత్వం జాస్తి అవుతుంది.

ఇందాకటి నుండి ముఖ్యమంత్రిగారు లేరు. ఇప్పుడు వచ్చారు కనుక వారికో విషయం మనవిచేస్తాను. మాకు ఒక చిక్కు వస్తున్నది. ఫలానా officer లంచం తీసికొన్నాడు అని ఎసంబ్లీలో అడిగితే వీలైనంత వరకు ఎసంబ్లిలో పేర్లు చెప్పవద్దు, జనరలైజ్ చేయండి అంటారు. జనరలైజ్ చేస్తే పర్టిక్యులర్‌గా

చెప్పండి అంటారు. ఏమిచేయాలో మాకు తెలియటంలేదు. నాకు మూడు subjects మీద అనుమానం ఉంది Finance Department యొక్క finances ఎవరు చూస్తారు? ఎవరు కంట్రోలు చేస్తున్నారు? Finance Department లో staff ను వేసుకోవాలంటే పర్మిషన్ అక్కరలేదు. యింకో department లో వేసుకోవాలంటే Finance department తగ్గిస్తుంది ఇక రెండవది audit department Audit department లో జరిగే అవకతవకలను audit చేసేవారు ఎవరు? అట్లాగే యాంటి కరప్షన్ డిపార్టుమెంటులో వుండె కరప్షన్‌ను ఎవరు పట్టుకొంటారు? ఇవి నాకు తెలియటం లేదు ఈ మూడు సమస్యలను పరిష్కరించాలి' యాంటి కరప్షన్ ఆఫీసుకు పిటిషనలు చాలా వెళ్ళాయి. సరాసరి పేర్లతో పంపించటానికి వీలు లేకపోయినప్పుడు facts వుంటే కింద సంతకం లేకపోయినా బోనఫైడ్ చేసివుంటే ఫరవాలేదని గవర్నమెంటు ఒక policy తీసికొండి. పిటిషన్‌లో వున్న ప్రకారం వెంటనే వెడితే పట్టుకోవచ్చు. కాని ఆ కాగితాన్ని సరాసరి డిపార్టుమెంటు వారికి ఎంక్వయిరి ఆఫీసరుకు పంపిస్తారు, జాగ్రత్తగా వుండండి అని మీరుకూడ సహకరించండి అని మమ్మల్ని అడుగుతుంటారు. సహకరించటానికి మేము సిద్ధంగా వున్నాము కాని ఎవరితో సహకరించాలో మాకు తెలియటంలేదు. గ్రామాలలో ఎవరికైనా వీరు లంచగొండి అయ్యా అని మేము చెబితే అక్కడి కాంగ్రెసు మెంబరో, కమిటియో అతడ్ని వెంటవేసుకొని గ్రూప్ పాలిటిక్స్‌వల్ల అలా అంటున్నారు కాని ఇతను చాలా పెద్ద మనిషి అని certify చేసి higher level వరకు తీసికొని వెడుతున్నారు. దానికి కావలసిన కమిటి వెయ్యండి, Information మేము ఇస్తాము. మా ఇన్ఫర్మేషన్ బోగస్ అయితే మమ్మల్ని త్రోసి పారేయండి. మాకు అభ్యంతరం లేదు.

చివరి విషయం—మనకో విశ్వవిద్యాలయం రావలసి వుంది. 12 విశ్వ విద్యాలయాలు అదనంగా పెట్టబోతున్నట్లు ఫెడరల్ యూనివర్సిటీ వుండాలని నిన్ననే చెప్పారు. గుంటూరు ఫెడరల్ యూనివర్సిటికి తగి వుందని మనవి చేస్తున్నాను. అక్కడ ఆరు కాలేజీలు వున్నాయి 6 కాలేజీలలో 4,500 మంది students వున్నారు. అక్కడ మామూలు గ్రాడ్యుయేషన్ కాలేజి పెట్టకుండా, పోస్ట్ గ్రాడ్యుయేషన్ కాలేజి పెడితే ఖర్చు తక్కువ అవుతుంది. మిగిలిన వాటితో కలిపి ఫెడరల్ యునివర్సిటి కావటానికి వీలవుతుంది కనుక అదికూడా చేయాలని కోరుతున్నాను.

10% రిట్రెంచ్ చేయాలన్నారు. ఇదివరకు ఎకనామి కమిటి వేశారు. వారు కొన్ని సందర్భాలలో రిట్రెంచ్ చేశారు. ఆ రోజు పారలెల్‌గా రిట్రెంచ్ చేస్తే ఈ రోజు పెర్పెన్‌డిక్యులర్‌గా రిజెక్ట్ చేస్తున్నారు. దానిలో మధ్య section లో వున్న వారికి అన్యాయం జరుగుతున్నది. రిట్రెన్చ్‌మెంట్ వల్ల వారు సర్వ నాశనం అయ్యే పరిస్థితి వుంది కాబట్టి అది రేషనలైజ్ చేసే ప్రయత్నం చేయాలని కోరుతూ, సెలవుతీసికొంటున్నాను.

శ్రీ టి. నాగిరెడ్డి (పుట్లూరు) —అధ్యక్షా, నెల రోజులుగా జరుగుతున్న చర్చల సందర్భంలో మొత్తం ఆంధ్ర ప్రదేశ ఆర్థిక అభ్యుదయానికి సంబంధించి, రాష్ట్ర పరిపాలనలో ప్రభుత్వ యంత్రాంగానికి సంబంధించి అన్ని వైపులా వున్న శాసన సభ్యులనుండి అనేక రకాల సూచనలు, విమర్శలు వచ్చాయి ప్రభుత్వం ఆ సూచనలను, విమర్శనలను మరొకసారి జాగ్రత్తగా సార్ట్ అవుట్ చేసి వాటిపై శమదృష్టిని కేంద్రీకరిస్తే తప్పని సరిగా రానున్న బడ్జెటు సమావేశంలోవు ప్రభుత్వ ఆలోచనావిదానాలలోనూ, ప్రభుత్వ యంత్రాంగం పని చేస్తున్న పద్ధతిలోనూ మార్పులు చేయడానికి అవకాశం వుంది కనుక వాటిని జాగ్రతగా పరిశీలించండి అని ముఖ్యమంత్రిగారిని కోరుతున్నాను. శాసనసభ్యులు చెప్పిన విషయాలను అటువారు, ఇటు మేము మర్చిపోవటానికి బదులు వాటిని జాగ్రతగా note చేసుకొని మంత్రులు ప్రభుత్వంలోని సీనియర్ ఉద్యోగులు వాటిపై దృష్టిని కేంద్రీకరించి పనిచేస్తే మనం ఎడ్మినిస్ట్రేషన్‌ను ఎఫిషియెంటుగా నడపగలం కొంతవరకు కరప్షన్‌ను తగ్గించగలంఅనే నా అభిప్రాయం.

ఇక మరికొన్నివిషయాలు వున్నాయి. రోజుపేపరు చూస్తువుంటే కొన్ని విషయాలు కనబడతాయి చిత్తురులో నీటి సరఫరా చేయటానికి వున్న చెరువు బాగాలేదు. దానికి repair లేదు అనే విమర్శ ఒకటి వచ్చింది. అనంతపురం నుండి కర్నూలు వచ్చేటప్పుడు సోమగుడి ? దగ్గర పేదవారికి ఇండ్లు కట్టించింది ప్రభుత్వం, కట్టినప్పటినుండి ఇప్పటివరకూ చూస్తున్నాను. అవిప్రతి సంవత్సరం పడిపోతున్నాయి. ప్రతి సంవత్సరంకడుతున్నారు. రేకులు ఎగిరి పోయాయి, గోడలు పడి పోయాయి. దానికి బాధ్యులైన వారిపై తక్షణం చర్య తీసికోవటం చాలా అవసరం నాకు రెండు రోజుల క్రితం ఒక ఉత్తరం వచ్చింది. పుట్లూరులో సీడ్ స్టోర్స్‌కు కట్టిన ఒక ఇల్లుపై రేకులు గాలికి ఎగిరిపోయాయని. అటువంటి వాటిపై ఇన్‌ఎఫిషియన్సి కన్పించే వాటిపై, తప్పక వెంటనే కఠిన చర్యలు తీసికోవటం ప్రారంభించాలి. ముఖ్య మంత్రి గారు కొంచెం డిక్టిటోరియల్ యాటిట్యూడ్ కల వారిని దేశంలో అప్పుడప్పుడు అందరూ అనుకొంటు వుంటారు. కొంచెం ఆడిక్టిటోరియల్ యాటిట్యూడ్‌ను ఈ ఇనెఫిషియన్సి మీదా, కరప్షన్‌మీద ప్రసారం చేస్తే తప్పని సరిగా ఉపయోగ పడుతుంది. దాని ద్వారా మనం కొంతవరకు బాగుపడటానికి అవకాశం వుంటుందని నాఅభిప్రాయం. ప్రతిసారి అటువైపునుంచి మాట్లాడినప్పుడు ప్రతిపక్ష సభ్యులు constructive suggestions యివ్వాలని అంటూ ఉంటారు. Constructive suggestions చాల యిచ్చాము అని మేము అనుకుంటాము. అవి constructive suggestions కాదు అని అటువైపు వారు అనుకుంటూ ఉంటారు మేము యిచ్చినటువంటి Constructive suggestions సుందరయ్యగారు seed formగురించి చెప్పినవి,expanded nutrition programme గురించి చెప్పినవి లేక poutry scheme గురించి చెప్పినవి, వీటన్నిటికి చేసే ఖర్చు అనవసరమైనవి, ఈ దేశానికి నిరుపయోగమైనవి అని చెప్పినప్పుడు అవి centrally sponsored schemes క్రింద ఉన్నాయి. centre వాళ్లు తప్పనిసరిగా మనం ఖర్చు పెట్టి తీరాలని అనుకుంటున్నారో ఏమో తెలియదు. మనం దానిని రద్దు చేయడానికి వీలులేదు అనో, లేక యివన్నీ all round development of the

nation కు చాల అవసరం అనో అప్పుడప్పుడు వింటూ ఉంటాము. ఇవన్నీ మేము చెప్పితే అంత నమ్మకం ఉండదు American Review అనే magazine లో యిలాంటి schemes అన్నీ ఏ విధంగా నిరుపయోగం అయినాయో అమెరికా దేశంలో ఒక్కొక్కసారి ప్రజల తిరుగుబాటుకు ఎలా దారి తీసినదో గాల్‌బ్రెత్‌గారు American Review లో వ్రాసిన వ్యాసం 4 రోజుల క్రితం చదవాను. అందులో బవేరియాలో Land Grant College అని ఒక college పెట్టారట. అది నిరుపయోగం అయిపోయిందట. అట్లాగే బొలివియాలో Agricultural Experimental stations పెట్టారట. They were so elaborate and so expensive that the Boliviau almost abolished them by occupying them అని ఆయన కొన్ని exmples యిచ్చారు. Seed farms గురించి, Experimental Stations Agricultural Colleges యిలాంటి వాటిని గురించి వ్రాస్తూ "The result is a measure of incoherence, discontinuity, dispersal of scarce energy and inevitability of waste" అని conclusion యిచ్చారు. ఈ schemes అన్ని వచ్చినప్పుడు, ఈనాడు ఆంధ్రదేశం ఉన్నటు వంటి పరిస్థితులలో ప్రప్రథమంగా దేనికి ఖర్చుచేయాలి దేనికి priority ఇవ్వాలి అనేది ఆలోచించకుండా all round development of the State అనే పేరుతో డబ్బునంత disburse చేసేటట్లయితే ప్రమాదం యిప్పటికే ఎక్కువగా జరిగింది. మునుముందు మరింతఎక్కువగా జరుగుతుంది అనే విషయాన్ని గుర్తించుకోమని మనవిచేస్తున్నాను.వాటికి మానివేసినట్లయితే మనeconomyలో అనవసరమైనవాటి మీద(నన్ను ఒకలిస్టుయివ్వమంటేయిస్తాను)పెడుతున్న ఖర్చులో తగ్గించుకోగలము దానిని అవసరమైన వాటికి ఖర్చుపెట్టడం ద్వారా ఆంధ్ర దేశం యొక్క అభివృద్ధి మరింతఎక్కువగా ఉంటుంది అని నేను ప్రభుత్వానికి విజ్ఞప్తిచేయదలచుకున్నాను.

బంజరు భూముల సమస్య ఉన్నది. దురదృష్టవశాత్తు నేను అసెంబ్లీలో ప్రవేశించినప్పుడు, ఓడిపోయిన తరువాత, ఇంకోచోటికి పోయి మళ్ళీ యిక్కడికి వచ్చినాయిది వినపడుతూనే ఉన్నది ఇది ఎప్పుడు వినబడకుండా పోతుందో నాకు అర్థం కావడంలేదు. బంజరు భూముల పంపకం ఎందుకు మనం త్వరగా చేయలేక పోతున్నాం. దీనిలో ఉన్నటువంటి అడ్డంకి ఏమిటి అనేది ఈ రోజు వరకు నాకు అర్థం కాకుండా ఉన్నది. ఒక Special official Cadre ను వేసి బంజరు భూములను త్వరగా distribute చేసి తీరాలనే నిర్ణయానికి ప్రభుత్వం వచ్చేటట్లయితే అది అంత నష్టమైన పని అని నేను అనుకోను. ఒక నిర్ణయం చేస్తేతప్పనిసరిగా దానిని అమలు జరిపే పద్ధతి ముఖ్య మంత్రిగారికి ఉన్నదని చాలమంది అంటూ ఉంటారు. అది సాధారణంగా అలవాటులో ప్రతి ఒక్కరికి తెలుస్తున్న విషయం. తప్పని సరిగా ఈ సంవత్సరంలోనైనా ఒక సంవత్సరంలో కాకపోతే $1\frac{1}{2}$ సంవత్సరంలోపల అయినా బంజరు భూముల పంపకం ఆంధ్ర దేశంలో శేషంగా ఉండకుండా, త్వరపడి పేద ప్రజానికానికి ఆ భూములు యిచ్చి, వాటిని సాగు చేసుకోడానికి అవసరమైన సౌకర్యాలు కలిగించడానికి తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాము, ఇది మా నిర్ణయం అని ప్రభుత్వం ప్రకటించి, ఆ నిర్ణయాన్ని అమలు జరపడానికి పూనుకోవాలని

డిపోల లిస్టు నావద్ద ఉన్నది. గుంతకల్లునుంచి ధాన్యం, గ్రామాలకు తీసుకు పోవాలంటే దానికయ్యే లారీ ఖర్చులు అవన్నీ లెక్కకట్టితే నష్టం వస్తోంది కాబట్టి చాలమంది రైతులుగాని, వ్యాపారస్థులుగాని, ఆ డిపోలకు ధాన్యం తీసుకుపోవటం మానివేస్తున్నారు. తరువాత ఈ డిపోలలో ధాన్యం subsidised rates లో యిస్తే తప్ప ఆ ప్రాంతంలో ఉండేవారికి ఏమాత్రం ప్రయోజనం లేకుండ ఉన్నది.

విత్తనం వేయటానికి వేరుశనగ కొన్నారు, రూ. 10 లకు కొన్నది వాన రాలేదు కాబట్టి దురదృష్ట వశాత్తు తిరిగి అమ్ముకోవలసి వచ్చినప్పుడు రు. 6,7లకు అమ్ముకోవలసిన దుర్గతి పట్టింది. అక్కడ ఇంతవరకు కని, విని, ఎరుగని ప్రత్యేక పరిస్థితి ఏర్పడింది ప్రభుత్వం జాగ్రత్తగాఆలోచించాలి. కాలవ పనిచేయిస్తున్నాము కదా అంటారు. దురదృష్ట వశాత్తు పెదవడుగూరువద్ద ఉన్నకాలవ— north canal వర్షము వచ్చే నమ్మకముతోనో యితర కారణాలవల్లనో ప్రభుత్వం త్రవ్వకంపని ఆపివేసింది అది ప్రభుత్వం తక్షణమే start చేయవలసిన అవసరం ఉన్నది. అనంతపురం జిల్లాలో అన్నిచోట్ల కాలవలు లేవు. లేనిచోట్ల ప్రజల సంగతి ఏమిటి ? ఇప్పటికి గ్రామాలు వదిలిపోయే వారి సంఖ్య పెరుగుతోంది. ఉరవకొండ తాలూకాలో గ్రామాలవారు తిరిగిరాని వారి సంఖ్య అట్లాగే ఉన్నది. వానలు వస్తాయేమోనని కాచుకొని ఉన్నారట. కాలవలు లేనిచోట్ల మరొక పని ఏదైనా చూపించవలసిన అవసరం ఉన్నది ఆ గ్రామాలలో ఉండే ప్రజలు పారిపోకుండ చేయవలసిన అవసరం ఉన్నది. అప్పుడప్పుడు నాకు అనిపిస్తుంటుంది. గంజి కేంద్రాలు పెట్టమని అడగకూడదు, ఎప్పుడూ అడుక్కు తినటమేనా అని బాధ కలుగుతుంది కాని పేదవారిని, ముసలివారిని ఏమీ చేయాలి ? తిండి ఎట్లా ? అందరికీ పని యివ్వలేకపోతే కనీసం గంజి అయినా పోయాలికదా ? కనుక విధిలేని పరిస్థితులలో అదికూడ కోరటం తప్పుటలేదు. ప్రభుత్వం ఈనాడు అనంతపురం జిల్లాలోని ఈ బాధకరమైన పరిస్థితి గురించి తీవ్రంగా ఆలోచించాలని, తగుచర్యలు తీసుకోవాలని కోరుతున్నాను. ఏవిధమైన తాత్సారము చేయకూడదు గత సంవత్సరం కరువు గురించి, 1960-61 కన్న 61-62 లో తక్కువ ఖర్చు పెట్టామని చెప్పారు. అయినప్పుడు ఈ సంవత్సరం ఖర్చుకు వెనకాడకుండ, కనీసం కేంద్రప్రభుత్వం నుంచి అయినా గ్రాంటు తీసుకొని యివ్వాలి Eastern U. P. లో కరువువస్తే కేంద్రప్రభుత్వం అశోక్ మెహతా కమిటీతో ప్రత్యేకం విచారణ జరిపించి, దానికి ఏమీ చేయాలో రిపోర్టు తయారు చేయించారు ఇక్కడకూడ భారతదేశం మొత్తంలో, రాయలసీమ ప్రాంతంలో—రాజస్థాన్ తరువాత అన్నిటికన్న తక్కువ వర్షంపడే ప్రాంతంలో తడవతడవకు వచ్చే కరువుకు permanent relief measures కొరకు కేంద్ర ప్రభుత్వాన్ని ప్రత్యేక గ్రాంటు అడిగి, ఆ గ్రాంటుతో ఈ సంవత్సరం కరువు బాధనుంచి పేదరైతులను, కూలీలను బ్రతికించటానికి, ముమ్ముందు యిట్లాంటి కరువు రాకుండ చేయటానికి తగుచర్యలు తీసుకొనుటకుగాను కేంద్రప్రభుత్వం మీద వత్తిడి తీసుకురావాలని కోరుతూ నేను విరమిస్తున్నాను.

శ్రీ యన్. సంజీవరెడ్డి :— అధ్యక్షా, ఇప్పుడు నేను ఏమిసమాధానము చెప్పాలో తెలియటలేదు మాట్లాడిన వారందరూ ముఖ్యమైన విషయాలగురించి సవ్యమైన భాషలో చాలా చక్కగా మాట్లాడారు దీనిలో నేను అంగీకరించని విషయం ఏమిలేదు. ఎంతవరకు వారిసూచనలు అమలుజరపటానికి వీలవుతుందనే సందేహాంతప్ప చేసినసలహాల గురించి సరైనవికాదనో, మంచివికాదనో చెప్పటానికి సాహసించలేను. సుందరయ్యగారు. రెండుగంటలసేపు దీర్ఘోపన్యాసం చేశారు. చాలాసలహాలు ఇచ్చారు. ప్రతిసలహా గురించి సమాధానం చెప్పటానికి పూనుకుంటే రెండుగంటలైనా కావాలి. కాబట్టి ముఖ్యమైన కొన్నివిషయాల గురించి ప్రత్యుత్తరంద్వారా చెబుతాను. అడ్మినిస్ట్రేషన్ డిసెంట్రలైజ్ చేసి simplify చేయమన్నారు. అదికాదనటానికి వీలులేని విషయం. డిసెంట్రలైజ్ చేయాలనే అభిప్రాయంనాకు మరీహెచ్చుగా ఉన్నదని సుందరయ్యగారికి తెలుసు. చిన్నపనులు క్రింది జిల్లా అడ్మినిస్ట్రేషన్‌లో గాని, ఇతర non-official element గాని తీసుకుంటే, స్టేటులో పెద్దవిషయాలపైన ఇక్కడ concentrate చేయటానికి వీలవుతుంది. లేకపోతే స్కూల్సు, రోడ్సు, భూముల ట్రాన్స్‌ఫర్సు, పట్టాలు, అటువంటివన్ని మంత్రులవద్దకు రావటంవల్ల సెక్రెటేరియట్‌లో టైమువృధా అవుతుందికాబట్టి డి-సెంట్రలైజేషన్ మంచిదని, అవసరమని భావించేవారిలో నేనుఒకడిని కాబట్టి భారతదేశంలో మనమే ముందు పంచాయతీలు, పరిషత్తులు, సమితులు, ఏర్పాటు చేసుకోనటం జరిగింది. కాని ఆవిధంగా, చేసుకొన్నప్పటికీ, ఎంత తప్పించుకోవాలన్నా ఇక్కడ మంత్రుల వద్దకు వస్తూనే ఉన్నాయి. దీనికి

[MR SPEAKER IN THE CHAIR]

కారణం డెమాక్రసీలో ప్రజలకు ఉన్నటువంటి అనుకూలాలు. పూర్వం అందరికీ పై అంతస్తులో ఉన్నవారితో కష్టసుఖాలు చెప్పుకునే అవకాశం ఉండేదికాదు. ఇప్పుడు ముఖ్యమంత్రినైనా, ఏ మంత్రినయినాసరే నిలబెట్టి—"చెప్పవయ్యా, ఇలా జరుగుతోంది" అనటం లేక ఏ M. L A. ద్వారానో, మిత్రునిద్వారానో వచ్చి "చూడు, ఈ అక్రమం జరుగుతోంది" అంటే attention divert అవుతోంది. అందువలన డి-సెంట్రలైజ్ చేసి ఒక finality పెట్టుట నాకూ సంతోషమే. చిన్న తగాదాలు ఈ లేవెల్‌కు తెచ్చుకోవాలని మాకెవరికీ అపేక్షలేదు. ఇప్పుడు చిన్న విషయాలపైన సెక్రటేరియట్, రెవిన్యూబోర్డు కాన్‌సెంట్రేట్ అవుతున్నాయి. ఒక పెటిషన్‌ను ఒకసారి రిజెక్ట్ చేస్తే మళ్లీ ప్రతి సంవత్సరం repeat అవుతూ వుంటోంది. మళ్లీ "put up the file" అని మంత్రులు వ్రాయటం, examine చేయటం, ఈ విధంగా చాలా టైము వేస్ట్ అవుతుంది. డి-సెంట్రలైజేషన్ ఎలా చేయాలి ? రైతులు చెబుతుంటే వినకపోతే, వినలేదే అనేభావం కలుగుతోంది. వినకుండాఉండటం సాధ్యంకాదు. వినటం మొదలుపెట్టితే వచ్చినవే మళ్లీ సెక్రటేరియట్ లెవెల్‌వరకు రావటంజరుగుతోంది. దీనిని సమన్వయపరచాలి. అంతస్తులు తగ్గించి, finality ఏర్పాటుచేసి, పై అంతస్తువరకు చిన్నవిషయాలు రాకుండా ఉండే పద్ధతి ఆలోచించాలి. డి-సెంట్రలైజేషన్ ఎలాచేయాలి, administration ఎట్లా పై అంతస్తులో పనితగ్గించి బాధ తగ్గించుకోవాలని ఆలోచించవలసిన విషయం. వేస్టేజ్‌గురించి సుందరయ్యగారు చెప్పారు. సీడ్ ఫారమ్స్, పౌల్టరీఫారమ్స్‌కు

ఖర్చుపెట్టటం అనవసరమన్నారు. మళ్లీ తమ ఉపన్యాసంలో వారే ఫామిన్ గురించి మాట్లాడుతూ విత్తనమే ఎక్కడా దొరకటంలేదని అన్నారు నిజమే. నాకు అనుభవపూర్వకంగా తెలుసు. నేను కాంగ్రెస్ ప్రెసిడెంట్‌గా ఉన్నరోజుల్లో మా ఊరికిపోయి మా పొలంలో పండించిన వేడీ చూసినపుడు—అది ఏరకమైన పేడియో నాకు అర్థంకాలేదు. ఆంధ్రదేశంలో ఉన్న వెరైటీస్ అన్నీ నా పొలంలో పండిన ధాన్యంలో ఉన్నవి. సరైన సీడ్ లేకపోవటంవల్ల ఆవిధంగా జరిగింది. సీడ్ ఎవరిదగ్గరో కొనివేయటం జరిగింది. గత సంవత్సరం నేను గవర్నమెంట్ సోర్సెస్ ద్వారా — సీడ్ ఫారమ్స్‌నుండి — సీడ్ తెప్పించుకోవాలని చూశాను. ఫారమ్‌నుండి ఒక బస్తా సీడ్ తెప్పించుకోటానికి ఎంతో బ్రహ్మాండమైన పని అయింది అది రెండు ఎకరాలలో వేయించి, సీడ్ తయారుచేసుకోటానికి ప్రయత్నంచేశాను. అడిగిన రైతులందరికీ మేలురకం విత్తనాలు (ప్యూర్ సీడ్) సప్లయి చేయలేకపోతున్నాము. అయితే సీడ్ ఏదైనా వేయవచ్చును రకరకాలైన ధాన్యం పండుతుంది. మంచి ప్యూర్ సీడ్ వేస్తే హెచ్చుపంటకూడ పండించటానికి వీలవుతుంది. కల్తీతోకూడిన విత్తనాలు వేస్తే రైతుకు వేసిన పంట నష్టమవుతుంది తప్పితే, దానివల్ల రైతుకు ఏమీ లాభం ఉండదు. కాబట్టి సీడ్ ఫారమ్స్ అనవసరమని చెప్పటం సరైందికాదు. సీడ్ ఫారమ్స్ బాగా జరగటం లేదనో, సీడ్స్ సక్రమంగా సరఫరా చేయటంలేదనో చెపితే నేను ఒప్పుకొంటాను గాని, అసలు సీడ్ ఫారమ్స్‌యే అనవసరమని చెప్పటం న్యాయంకాదేమోనను కొంటాను. రైతు మంచిసీడ్స్ వేసి, ప్రతి మూడు సంవత్సరాలకు సీడ్స్ మార్చటంవల్ల ఎంతో ప్రయోజనం ఉంటుంది ఈ సీడ్ ఫారమ్స్‌వల్ల నష్టంలేదు. అవి అవసరమే. పౌల్ట్రీకి ఏరెండులక్షలో, మూడు లక్షలో ఖర్చుపెడుతున్నాము.

శ్రీ టి. నాగిరెడ్డి :—యానిమల్ హజ్‌బెండ్రీకి—ఎక్స్‌పెండెడ్ న్యూట్రిషన్ కైతేనేమి, పౌల్ట్రీ ఎక్స్టెన్‌షన్ స్కీము క్రింద అయితేనేమి, పౌల్ట్రీ ఇన్‌టెన్‌సివ్ స్కీముక్రిందనయితేనేమి ౩౩ లక్షలు ఖర్చుపెడుతున్నాము.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— పౌల్ట్రీక్రింద ౩౩ లక్షలు ఖర్చుఅవుతున్నదన్న విషయం నేను తెలుసుకొంటాను దానిక్రింద నాలుగైదు లక్షలకన్నా ఎక్కువ ఖర్చు కావటంలేదని అనుకొంటున్నాను. దానిని గురించి చూస్తాను. ట్రాక్టర్స్ రిపేర్ గురించి చెప్పారు. బాగా పొలం ఉన్నవారు ట్రాక్టర్స్ పెట్టుకొంటున్నారు. ట్రాక్టర్స్ జిల్లాకు రెండు, మూడు, నాలుగు మాత్రమే ఉంటున్నవి. అవి సరిగా పనిచేయటంలేదు వాటిని సరైన పద్ధతిలో పెట్టటానికి ప్రయత్నం చేయాలి.

శ్రీ పి. సుందరయ్య :—ఆ ట్రాక్టర్స్‌కోసం 18 లక్షలు ఖర్చుపెట్టటం న్యాయమా ?

శ్రీ ఎన్ సంజీవరెడ్డి :— నాలుగుకోట్లమంది ఆంధ్రప్రజానీకంలో ౨౦ పర్సెంట్ రైతులు ఉన్న యీ రాష్ట్రంలో 18 లక్షలు ట్రాక్టర్స్‌కోసం ఖర్చు పెట్టటం—అది ఏమంత హెచ్చు ఖర్చుకాదని నా అభిప్రాయము ట్రాక్టర్స్ సరిగా పనిచేయటంలేదంటే అది వేరు విషయము. ట్రాక్టర్స్‌కు అంతమాత్రం ఖర్చు

పెట్టటం అవసరము. అసలు అవి సరైన టైముకు అదనుకు దొరకటమేలేదు. ఎగ్రికల్చర్ డిపార్టుమెంట్‌లో ఖర్చుపెడుతున్న డబ్బులో వేస్టేజ్ రెండుకోట్లు ఉన్నదని అన్నారు అది నిజమో కాదో పరిశీలించమని ఫైనాన్స్ డిపార్ట్‌మెంట్‌కు ఫైనాన్స్ మినిస్టర్‌కు చెబుతాను. ఇందులో డబ్బు సేవ్ చేయగలిగి ఇంకోచోట ఖర్చుపెట్టటానికి వీలుంటే అందుకు తప్పకుండా ప్రయత్నిస్తాము. 1957-58 లో తెలంగాణాలో ఎగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్‌లో ఖర్చు కట్ చేసి, అప్పుడు ట్రాక్టర్స్ మొదలైనవాటి కొరకు కేటాయించింది తొలగించి, దాదాపు కోటి రూపాయలు పైచిలుకు ఎలక్ట్రిసిటీ డిపార్ట్‌మెంట్‌కు ఇచ్చాము. అదేవిధంగా ఇప్పుడుకూడ అర్జంట్ కానటువంటి, పోస్ట్‌పోన్ చేసినా ఫరవాలేదు అనుకొనేటటువంటి ఖర్చులు ఎక్కడైనా ఉంటే, వాటిని పరిశీలించి, అందుకొరకు ఖర్చుపెట్టకుండా, ఆ డబ్బును వేరే ప్రజోపయోగకరమైన వాటిపై ఖర్చుపెట్టే విషయం పరిశీలిస్తామని మనవిచేస్తున్నాను. కొత్త సెక్రటేరియట్ బిల్డింగ్స్ గురించి సుందరయ్యగారు చెప్పారు సెక్రటేరియట్‌కు కొత్త బిల్డింగ్స్ అవసరమా? కాదా?- అనే విషయంలో నామటుకు నేను నిశ్చితమైన అభిప్రాయాన్ని కలిగిలేను. కాని గడచిన ప్రభుత్వంలో ఒక నిర్ణయం తీసుకోవటం జరిగింది. పునాదిరాయి వేయటానికి రాజేంద్ర ప్రసాద్‌గారినికూడ పిలిచినారు. వారు బయలుదేరేరోజున అకస్మాత్తుగా జబ్బుపడటంవల్ల వారి ప్రయాణం ఆగిపోయింది. ఆనాడు వారు జబ్బుపడకపోయివుంటే, హైదరాబాద్ వచ్చి, సెక్రటేరియెట్ నూతనభవనాలకు ఫౌండేషన్ స్టోన్ వేసివుండేవారు. ఈపాటికి బిల్డింగ్స్ కన్‌స్ట్రక్షన్‌కూడ కొంతవరకు జరిగిపోయివుండేది ఆంధ్రప్రదేశ్ ఏర్పడటానికి పది రోజులు ముందు అప్పటి ఆంధ్ర, హైదరాబాద్ ముఖ్యమంత్రులు సెక్రటేరియట్‌కు కొత్త బిల్డింగ్స్ రెండుకోట్లు ఖర్చుపెట్టి కట్టుకోవాలని నిర్ణయం తీసుకొన్నారు. మనం తర్వాత ఆ నిర్ణయం మార్చుకొన్నాము. "ఇప్పుడు బిల్డింగ్స్‌కు రెండుకోట్లు ఖర్చుపెట్టవలసిన అవసరంలేదు; ఇప్పుడున్న బిల్డింగ్స్‌లోనే సరిపెట్టుకొంటే మంచిదని ఉద్దేశించి, అప్పుడు యీ బిల్డింగ్స్ కట్టడమును వాయిదా వేసుకొన్నాము ఆరేళ్లుగా అద్దె ఇళ్లలో గడుపుతున్నాము అద్దెకున్న కొంపలన్నీ కూలిపోతున్నవి. మనం అద్దెలకున్న కొంపలను రిపేర్ చేసుకోటానికి లక్షల రూపాయలు వేస్ట్ అవుతున్నవి. పది లక్షల రూపాయలు మనం అద్దెక్రింద చెల్లిస్తున్నామన్నమాటే కాదు. అక్కడ ఎంతో అసౌకర్యంగా ఉన్నది. డైరక్టర్ ఆఫ్ మెడికల్ సర్వీసెస్ బిల్డింగ్స్‌గాని, రెవిన్యూబోర్డు బిల్డింగ్స్‌గాని చూడండి సికింద్రాబాద్‌లో మనుష్యులు ఉండటానికికూడ వీల్లేని పరిస్థితిలో కొన్ని కోర్టులు ఉన్నవని కొందరు జడ్జెస్ చెప్పారు. ఆరేళ్లు యీ రకంగా జరుపుకొంటూ వచ్చాము. అద్దెలు ఇచ్చుకొంటున్నామన్నదే కాకుండా, ఇన్‌కన్వీనియన్స్‌కూడ సఫర్ అవుతున్నాము కాబట్టి ఇప్పుడు వెంటనే బిల్డింగ్స్ కట్టడంవల్ల మంచిదా? చెడ్డదా? అన్న విషయం మనం నలుగురైదుగురం కలిసి ఆలోచించుకొందాము ఒక కోటి రూపాయలు ఖర్చుపెట్టి కొత్త సెక్రటేరియెట్ బిల్డింగ్స్‌కడితే, ఇప్పుడున్న సెక్రటేరియట్ బిల్డింగ్స్‌లోకి ఇప్పుడు అద్దెఇళ్ళలోవున్న హెడ్స్ ఆఫ్ డిపార్ట్‌మెంట్స్‌ను మార్చటానికి వీలుంటుంది. ఈ దినం కాకపోతే, మరొక

పదేళ్ల తర్వాతఅయినా, యీ కోటి రూపాయలు ఖర్చుపెట్టవలసి ఉంటుంది. మనం అన్ని విషయాలు ఆలోచించే యీ విషయంలో ఒక నిర్ణయం తీసుకోవచ్చు. ఈ కోటి రూపాయలతో మరొక ప్రాజెక్టు కట్టవచ్చును అంటే—ఇప్పుడు కోటి రూపాయలతో సెక్రటేరియట్ బిల్డింగ్స్ కట్టుకొని—పదేళ్లు అయినతర్వాత, యీ కోటి రూపాయలతో ప్రాజెక్టు కట్టుకోవచ్చునుకదా ? ఒక ప్రాజెక్టును కట్టటానికి వీలవుతుందనే ఉద్దేశ్యంతో అత్యావసరమైన పనులు ఎంతవరకు పోస్టుపోన్ చేయ గలము ? సెక్రటేరియట్ బిల్డింగ్స్‌ను ఎయిర్ కండిషన్డ్ చేయటం మాన మంటారా ? ఎయిర్ కండిషన్డ్ చేయటం మానవచ్చును, ఇంకా అనవసరమైన ఖర్చులు మానవచ్చును. అసలు సెక్రటేరియట్ బిల్డింగ్స్ అవసరంలేదు; తలపైన పడేవరకు ఆ అద్దెకొంపలలోనే ఉండాలనే అనుకోవటం మంచిదికాదేమో ? దానినికూడా జాగ్రత్తగా పరిశీలించమని చెబుతున్నాను ఒక ఫరమ్ డెసిషన్‌కు ఇంతవరకు యీ ప్రభుత్వంరాలేదు. పోయిన ప్రభుత్వం ఒక నిర్ణయం తీసుకొంది. కాని, ఇప్పుడు మళ్ళీ పునరాలోచన జరుగుతున్నది. దానికి గౌరవసభ్యులందరి సహకారం అవసరమని కోరుతున్నాను. గవర్నమెంట్ హౌసెస్ ఇతరులకు అద్దెలకు ఇచ్చారన్నారు ఎక్కడ యిచ్చారో విచారిస్తాను. ప్రయివేట్ ఇండి విడ్యువల్స్‌కు గవర్నమెంట్ ఇళ్లు అద్దెకిచ్చి, గవర్నమెంట్ వేరే అద్దెఇళ్లలో బాధపడటం అన్నది ఉంటే, విచారిస్తాను. ఇప్పుడు నిజానికి మాకు కొన్ని ఇళ్లు కావాలి. చిన్నఇళ్లు ఓ నాలుగు కట్టించి ఇమ్మనమని బ్రహ్మానందరెడ్డిగారిని అడిగాను. ఈ మంత్రులకు పెద్దఇళ్లు తీసుకొంటే—అంత బాడుగయిచ్చి తీసు కొన్నారని ప్రశ్నిస్తారు. మంత్రులకుకూడ కొంపఅనేది ఉండాలికదా ? మూడు గదులు ఉన్న చిన్న బిల్డింగ్స్ తీసుకొందామన్నా, వాటికి వెయ్యి, పన్నెండు వందలు రూపాయలు అద్దె అంటున్నారు. మంత్రులకు మూడునాలుగు ఇళ్ళు వెంటనే కట్టించమని బ్రహ్మానందరెడ్డిగారికి చెప్పినాను. పెద్ద భవనాలుకాకుండా—సుఖంగా ఉండటానికి మూడు గదులతోకూడిన చిన్న ఇళ్లు—అన్ని సౌకర్యాలతో కూడినవి—గవర్నమెంట్ కాంపౌండ్‌లోనే కట్టించమని చెప్పాను. మనం ఇంత ఇబ్బంది పడుతున్నప్పుడు, గవర్నమెంట్ ఇళ్లు ఎక్కడ అద్దెకుయిచ్చామో తెలి యదు. అది విచారిస్తామని చెబుతున్నాను. అయితే, 20 ఏళ్ళకు పూర్వం కట్టిన కొన్ని గవర్నమెంట్ ఇళ్లలో (చిన్నచిన్న ఇళ్లలో) అప్పటి ఉద్యోగస్థులు గాని, వారి బంధువులుగాని ఉంటున్న పరిస్థితి ఉన్నది. అప్పటి ఉద్యోగస్థుల, వారి బంధువుల స్వాధీనంలో ఉన్న కొన్ని చిన్న ఇళ్లు ఉన్నవి. వారు 20 ఏళ్ళ నుండి ఆ ఇళ్లలో ఉంటున్నారు. అవి గవర్నమెంట్ బిల్డింగ్స్. కాని వారు ఇప్పుడు ఉద్యోగాలలోలేరు. వారి పిల్లలు ఉద్యోగాలలోలేరు. వారిని ఏమి చేయటానికి తోచని పరిస్థితిలో ప్రభుత్వం ఉంది అవి ఆఫీసులకు పనికివచ్చే పెద్దపెద్ద ఇళ్లుకావు పెద్దపెద్ద ఇళ్లు ఇతరులకు చీఫ్‌గా అద్దెకు ఇచ్చిన సంఘటనలు ఎక్కడైనా ఉన్నవేమో నాకు తెలియదు అలాంటివేవైనా ఉంటే నోట్ చేసుకుని, నాకు తెలుపవలసిందిగా ఆఫీసర్స్‌ను కోరతాను.

పరిశ్రమల గురించి చెప్పారు. నిజమే మనం సిర్ సిల్క్ పరిశ్రమకు యిచ్చిన loan అప్పుడప్పుడు pay చేస్తున్నారు. ఒకతూరి pay చేస్తున్నారు ఒక తూరి pay చేయడంలేదు. సక్రమంగా యివ్వవలసిన వడ్డీ మాత్రం యివ్వలేదు. దాని వాళ్ళు చెపుతున్న కారణం—Balance sheet చూడండి లాభంలేదుగదా ? అప్పు యివ్వడమంటే ఎట్లా ? ఈ industry బ్రతకడానికి గాను మరల కొన్ని కోట్ల రూపాయలు మేము పెట్టవలసివస్తే అప్పు యివ్వమని మీరు అడుగుతూ ఉంటే ఎట్లా అని వాళ్ళు సమాధానం చెపుతున్నారు క్రొత్త shares float చేస్తున్నారు. క్రొత్త shares float చేసినప్పుడు ఈ ధనంలోనే కోటి రూపాయలు share capital క్రింద ఉంచుకోడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తున్నది. అది ఆ కంపెనీ అంగీకరిస్తేతప్ప మనకు అధికారంలేదు. loan amounts ను share capital క్రింద convert చేయడానికి ప్రయత్నాలు జరుగుతున్నాయి. industry suffer కాకుండా additional capital కావాలని వారు ప్రయత్నం చేసు కుంటూ ఉన్నప్పుడు వెంటనే యివ్వాలని, బలవంతంగా కోర్టు ద్వారా గాని యింకో రకంగా గాని ప్రయత్నం చేయడం సరైనది కాదు. industy కి దెబ్బ తగులకుండా ఉండేటట్లు ప్రయత్నం చేసుకోవాలి. foreign collabaration తో fresh capital సంపాదించే ప్రయత్నాలు జరుగుతున్నాయి. అవి సవ్యంగా జరిగి నప్పుడు మనకు యివ్వవలసిన అప్పులో కోటి రూపాయలు shares క్రింద తీసుకో వడం మంచిది అని నా ఉద్దేశ్యం. ఆ రకంగా మేము కంపెనీకి వ్రాసినాము. Government of India వారు కూడ ఈ సూచన యిచ్చారు. కంపెనీ వారు అంగీకరిస్తే అది బాగానే ఉంటుందేమోనని అనుకుంటున్నాను integration గురించి All India services గురించి సుందరయ్య గారు చెప్పారు. If I had not been the Leader of the House or the Chief Minister, I would have made the same speech. దానిని గురించి బ్రహ్మాండంగా నేను చెప్పేది ఏమి లేదు. Health Minister గా ఉన్నప్పుడు 53 లో Health Ministers conference జరిగినపుడు All India service కావాలి Health Department లో, I. M. S. ను మళ్ళీ సృష్టించాలి అని అడిగారు. అంటే, effective గా oppose చేసి postpone చేయించినవాడిని నేను నేను ఏదో వాటినంతా అంగీక రించి, ఢిల్లీ నుంచి అందరు పుణ్యాత్ములే దిగుతారు అని అనుకునే వాళ్ళల్లో ఒకణ్ణి కాదు. ఇక్కడ ఉన్న వాళ్ళల్లో మంచివాళ్ళు ఉన్నారు. ఢిల్లీ నుంచివచ్చిన వాళ్ళల్లో కూడ మంచి వాళ్ళు ఉన్నారు. ఇక్కడ చెడ్డ వారు ఉన్నారు. అక్కడ నుంచి వచ్చినవారిలో చెడ్డవారు ఉన్నారు. మానవస్వభావంలో మంచి చెడ్డ కలిసిఉంటాయి. అన్నీ All India services కావాలనికాదు. నేను ఎప్పుడో ప్రశ్నకు సమాధానం చెపుతూ చెప్పినాను. state subjects పైన, Lobour, Education Health వీటికి All India cadre ఉండవలెనా అనే విషయం నేను cabinet కు refer చేసినాను ఇంతవరకు అంగీకరించలేదు. cabinet లో ఆలో చిస్తాము. దీనివల్ల states లో ఎక్కువ integration వచ్చి దేశంలో బాగా ఉపయోగపడుతుందా, లేక ఉన్న కొద్ది powers కూడ state నుంచి withdraw చేసినట్లు అవుతుందా అనే విషయాన్ని గురించి cabinet వారు ఆలోచిస్తారు.

నాకు ఎప్పుడు ఏ చిన్న సందేహం వచ్చినా సరే నేను సాధారణంగా decision తీసుకోను ఎంత smallestmatterఅయినా సరే I always refe it to the Cabinet. 16 మంది ఉన్నాము మిత్రులందరినలహాలుతీసుకుంటాము. కార్యదర్శులు ఉంటారు. వారిసలహా కూడ తీసుకొని తరువాతనే decision తీసుకుంటూఉంటాము దాదాపు అంగీకరించాము. అన్నట్లు గానే Government of India వారి fileలో ఉన్నది. I said no ఇది cabinet కు పోతూ ఉన్నది. policy matter. దానిని గురించి ఆలోచిస్తాము తరువాత చేస్తాము అని చెప్పాము.

Medium of education గురించి సుందరయ్య గారుచెప్పారు English Hindi కూడ, తగాదాలు తగ్గించడానికి రెండూ చదువు కుందాము అని చెప్పాను, తగాదా పెంచాలని ఉద్దేశ్యం కాదు. ఇంగ్లీషు ఉండాలని కొందరు హిందీనే ఉండాలని కొందరు రాష్ట్రాల మధ్య వచ్చిన వాగ్వివాదాన్ని తగ్గించ డానికి గాను, All India languages ఏదైన ఒకడు హిందీ చదువుతాడు, యింకొ కడు యింకొకటి చదువుతాడు. దేశంలో ఉన్న ఏ భాష అయినా గాని చద వండి అని చెప్పాను ఆ meeting లోనే ఆ portion సుందరయ్య గారి దృష్టికి వచ్చినట్లులేదు ఇదితెలుగుదేశం. ఇక్కడమహారాష్ట్రం చదువుతున్నాడా, కన్నడం చదువుతున్నాడా అని కాదు చదువ రానివాడు చదువునేర్చుకోవడం ముఖ్యం మహారాష్ట్రం చదవండి ఫరవా లేదు. మేము యిదేసహాకారంయిస్తాము. కర్ణాటకం చదవండి మేము యిదేసహాకారం యిస్తాము ఆంధ్రప్రదేశ్ లో అలాంటి భాషా లతో మిమ్మల్ని ఎవరిని అణచిపెట్టము ఏదో ఒకటి చదువుకోండి Let every body be literate అని ఆ దినం ఉపన్యాసంలో చెప్పాను, గాని మేము ఆcontroversy లో interfer కావాలనికాదు హిందీ యా, ఇంగ్లీషా అనికాదు. ఇంగ్లీషు చదవనివ్వండి ఏమి ప్రమాదం ? ఇంగ్లీషు చదవవద్దు. హిందీనే చద వాలి అన్నప్పుడు ఉద్రేకాలు పెరిగిపోవడం, integration దెబ్బతినడం జరుగు తుంది ఇక మన scools లో మన మాతృభాష ఉన్నది. ఇప్పుడు అంతామాతృ భాషలోనే కార్యక్రమంనడుపుకుంటూన్నాము. మాతృ భాషలోనే schools లో అంతా జరుగుతున్నది పూర్తిగా ఇంగ్లీషు వదలి పెట్టాలి. అనే వాళ్ళలో నేను ఒకడిని కాదు దానిని సుందరయ్య గారు కూడ అంగీకరిస్తారు. అనుకుంటాను. ఇంగ్లీషు భాష ఎప్పుడో వచ్చినది మనకు ఇష్టం ఉండనీ, యిష్టం లేకపోనీ 200 సంవత్సరాలుగా ఈ దేశంలో ఒక పద్ధతిలో వచ్చినది. దానిని పూర్తిగా వదులుకోవడంవల్ల మనం నష్టపడతామేగాని లాభపడము. మన మాతృ భాషకు ప్రాధాన్యంయిచ్చి ఇంగ్లీషు నేర్చుకోమని, దానితోపాటు simultaneous గా హిందీకూడ నేర్చుకుంటే మంచిదని, అదికూడ మన schools లో ఏర్పాటు చేశాము. Compulsory గా పెట్టాము కాబట్టి వద్దు అంటారు. Compulsory గా పెట్టకపోతే ఎవడూ చదవడు. Madras లో compulsory గా లేదుగాని హిందీ పెట్టారు ఎప్పుడైన యిద్దరు మాట్లాడుతూ ఉన్నప్పుడు D. M. K. వాళ్లు...నీకు ఎన్నిమార్కులు వచ్చినాయిరా హిందీలో అంటె నాకు సున్న వచ్చిందిరా అంటాడు It is a credit in saying that I have got zero in Hindi ఎందుకుపెట్టారు యిది, farce పెడితే 25, 30 మార్కులు రావాలని, పెట్టండి

Hindi Compulsory కాదు. మార్కులు వచ్చినా రాకపోయినా pass అవుతారు అంటే ఎవరూ చదవరు. They think it a pride and credit in saying "I got zero in Hindi" ఏమిటి ఆ farce వద్దు అనుకుంటే మానివేయాలి.

శ్రీ పి. సుందరయ్య — మనదికూడ యింకోరకంగా farce గా ఉన్నదేమో ? 15% వస్తేనే pass చేస్తాము. లేకుంటే fail చేస్తాము అని.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి:— ఏదైనా పేరు వ్రాయడం అయినా వస్తుంది గదా ? నేను ఆ 15% తెచ్చుకోకపోయినా ఎప్పుడైనా Northern India లో autrograph పెట్టమన్నప్పుడు "నీలం సంజీవరెడ్డి" అని దస్కతు చేయడం నేర్చుకున్నాను. ఏదోకొంత percentage marks వచ్చి pass అయినట్లే లెక్కనాకు.

Concentration of powers at Delhi అన్నారు అది యిక్కడ మాట్లాడవలసిన విషయంకాదు. "ఎందుకయ్యా యిన్ని అధికారాలు తీసికొంటున్నారుమీరు" అని పార్లమెంటు సభ్యులు అక్కడ చెప్పాలి. అక్కడ ఉన్నవారు ఎవరు ? Who are the people that are elected to Parliament? ఆంధ్రదేశంలో ఆంధ్రులు, మద్రాసులో అరవవారు. దేశంలోని ఆయా రాష్ట్రాలలోని వారేగదా ఢిల్లీలో పనిచేస్తూ ఉండేది ఈ రాష్ట్రాలవారు కాకుండా వచ్చినవారు ఎవరైనా ఉన్నారా ? ఢిల్లీలో పార్లమెంటులో ఉన్నవాళ్ళంతా మనం ఎన్నుకున్నవాళ్లే ప్రజాప్రతినిధులే ఉన్నారు. "ఎందుకు ఈ చిన్న powers అంతా తీసుకుంటున్నారు. ఇక్కడనుంచి సింగరేణిని ఎట్లా control చేయగలం ? ఏదైన ప్రమాదంవస్తే పరిగెత్తి పోవడానికి 200 మైళ్ళల్లో ఉన్న ముఖ్యమంత్రికిగాని, యితర మంత్రులకుగాని, Leader of the opposition కు గాని వీలు అవుతుందిగాని ఢిల్లీనుంచి ఎప్పుడుపోతాము" అని అక్కడ ఉన్నటువంటి పార్లమెంటు మెంబర్లు వాదించాలి. Because they also belong to the states. ప్రతిసారి యిక్కడినుంచి చెప్పడం అంటే ఢిల్లీలో ఉన్నటువంటి ప్రభుత్వాన్నిగాని అక్కడ. ఉన్న వాళ్ళనుగాని irritate చేయడమే అవుతుంది. ఎక్కువ ఉపయోగపడదు. మన పార్లమెంటు మెంబర్లు ఈ కార్యక్రమానికి పూనుకొంటారని ఆశిస్తున్నాను. ఆంథోనీ రెడ్డిగారు చక్కగా చెప్పారు ప్రభుత్వం trust అని, ఉద్యోగస్తులు trustees అని గాంధీమహాత్ముడు కూడా చెప్పాడు ఈమాట. చెప్పినమాటలు చాల బాగుంటాయి. 'నిజము మాట్లాడవలెను.' దానిని వచ్చి అబద్ధాలు చెప్పేవాడుకూడ contradict చేయడానికి వీలులేదు. ఇవన్నీ ఎంతవరకు నడుపుతున్నాము అనేది సమస్య. వారు చెప్పినవి చాల బాగున్నాయి. I know he is a pious and Godfearing Christian అలా దేశంలో అందరు ఉంటే ఏమాత్రం యిబ్బంది లేకుండా ఉంటుంది ప్రభుత్వంగాని officials గాని, non-officials గాని అందరు చేస్తున్నది. 'ఒకటేపని Officials అంతా పాపాత్ములు, non-officials అంతా పుణ్యాత్ములా ఏమిటి ? Officials లో నాకు తెలుసు. రోజుకు 12, 13 గంటలసేపు పనిచేసే వాళ్ళను చూస్తున్నాను. ఎంతోమంది direct గా నాకు touch లో ఉన్నారు. ఎంతో కష్టపడి పనిచేస్తూ, simple life lead చేస్తూ, God కు serve చేస్తున్నాము. ప్రజలకుకాదు అనుకునేవాళ్ళు ఉన్నారు. నాకు వేలాదిమంది తెలుసు. కాని

కొందరు దుర్మార్గులు చేస్తున్న పనివల్ల అందరికీ ఒకచే వస్తున్నది. Officials అంతా చెడిపోతున్నారు. అంతా ఈజాతే, అంతా ఈకులమే, అంతా త్రాగుబోతులే, అంతా చెడ్డవారే అనేరకంగా వస్తున్నది. స్వభావం అది. ఈరకంగా వారు చెప్పినదానితో సంపూర్ణంగా ఏకీభవిస్తున్నాను అలాంటి ఉన్నతమైన ఆశయాన్ని ఆచరణలో ఎప్పుడు పెట్టగలుగుతామో చూడాలి. ఇంకా కొంతకాలం పడుతుంది అనుకుంటాను. ఎప్పటికైనాగాని ఆ ఆశయాన్ని చేరగలిగితే అంతకన్న సంతోషకరమైనది ఏదీ ఉండదు. రామారావుగారు చాల చక్కగా మాట్లాడినారు. Demands కు సంపూర్ణమైన బలాన్ని యివ్వడమేకాకుండా ఉత్సాహపూరితంగా, చక్కగా మాట్లాడినారు. గోపిడి గంగారెడ్డిగారి lecture నేను యిక్కడ లేకపోయినా గదిలోనుంచి వింటున్నాను. చాల చక్కగా మాట్లాడినారు. సిద్ధావరు మొదలైన కొన్నిమాటలకు అర్థం తెలియకపోతే ఒకరిని అడిగి తెలుసుకున్నాను మంచి సలహాలు యిచ్చారు. Anti-corruption department గురించి, excise గురించి చెప్పినారు Surprise tours చేయమన్నారు. Surprise గా ఎక్కడైన వెడితే ఆ తాలూకా ఆఫీసులో "నువ్వు ముఖ్యమంత్రివి" అని certificate తెమ్మంటాడు. బోర్డుకట్టుకొని పోవలసివస్తుంది వచ్చినబాధ అది. Surprise tours వస్తే కొంచెం effective గా ఉంటుంది అంటే పోవడానికి సిద్ధంగా ఉన్నాను గంగారెడ్డిగారు వచ్చి నన్ను పిలుచుకుపోతే పోవడానికి సిద్ధంగా ఉన్నాను. అలా చెప్పకుండాపోతే రెండురోజులు rest దొరుకుతుంది surprise tour చేసినట్లు ఉంటుంది నాకేమి ఆక్షేపణలేదు.

తరువాత, విశ్వనాథంగారు మాట్లాడారు. వారు పెద్దలు, చక్కటి సలహా యిచ్చారు code of conduct అన్నారు. నిజానికి, officials కంటే non-officials కే code of conduct ఎక్కువగా వర్తింపజేయాలని నేను అనుకుంటాను. మనం ఒక సూత్రానికి కట్టుబడి ప్రవర్తించినప్పుడే officials ను ఆవిధంగా నడవమని ఆజ్ఞాపించడానికి అవకాశం వుంటుంది. వారిని కంట్రోలు చేయాడానికి అవకాశముంటుంది. ముఖ్యమంత్రి కానివ్వండి, యితర శాసన సభ్యులు కానివ్వండి మనకు అవసరంవచ్చి నప్పుడు వారికి ఫోనుచేసి 'నాకు యీ పని చేసిపెట్టు అంటే రేపు పొద్దున్న అతను అటువంటి పనులు పదిచేసినా మనకు అడగడానికి హక్కువుండదు. 'నువ్వు చెబితేనే గదయ్యా నేను చేశాను' అని అనకపోయినా, అనుకుంటాడనైనా సిగ్గుపడవలసి వస్తుంది. అందువలన ముందు non-officials disciplinedగా code of conduct ను అనుసరిస్తే ఆ తరువాత మనం officials ను కంట్రోలు చేయడానికి వీలుంటుందని మనవి జేస్తున్నాను. మీరు కూడా పత్రికలో చదివే వుంటారు నేను చూశాను. రష్యాలో ఒక కరప్షన్ కేసులో షూట్ చేయమన్నారు. అది మన దేశంలో officials కు వర్తిస్తుందో లేదోగాని, non-officials కు వర్తిస్తే మాత్రం దేశం బాగపడుతుందని మనవి జేస్తున్నాను. విశ్వనాథంగారు చెప్పినదానితో నేను పూర్తిగా ఏకీభవిస్తున్నాను. ఆ విధంగా చేయడానికి వీలుంటే చాలా బాగుంటుంది. 'శాంక్షన్ లేకుండానే ఖర్చులు చేస్తున్నారు' అన్నారు. అది యీనాడు కొత్తగా వచ్చిందికాదు 1951—52 నంగతి తుంగభద్ర ప్రాజెక్టులో ఎస్టి

కోట్లు ఖర్చుపెట్టారు అని చెప్పారు. అప్పటి విషయం అంతగాజ్ఞాపకంలేదు ఆంధ్రరాష్ట్రం వచ్చిన తరువాత మేము శాంక్షన్ లేకుండాచేసిన కోట్ల రూపాయల ఖర్చుమాత్రం బాగా జ్ఞాపకం వుంటే కృష్ణా బారేజి గూర్చి గుర్తు చేసుకోండి అప్పుడు విశ్వనాధంగారు ఆర్థికమంత్రి. నేను ఉపముఖ్య మంత్రిని, పి. డబ్లు డి. శాఖను నిర్వహిస్తువుండే వాడిని, కృష్ణాబారేజి ముందు ఎగ్జామిన్ చేయబడిందా, శాంక్షన్ చేయబడిందా అవేమీ లేకుండానే పని మొదలు పెట్టేశాం. ఇంకా స్త ఆలస్యంచేస్తే ఆనకట్ట విరిగిపోతుంది. ఎంతో నష్టమైపోతుంది.

శ్రీ తేన్నేటి విశ్వనాథం.— నేను వున్నప్పుడు చేస్తే పర్వాలేదు.

శ్రీ ఎన్ సంజీవరెడ్డి — నేను దానిని తప్పు అనడంలేదు, (నవ్వులు) సమర్థి స్తున్నాను. 'నువ్వు యింకా మాట్లాడుతునేవుండు పనులు ఆరంభించకుండా' అని ప్రకాశంగారు కోపడ్డారు కూడా. అటువంటి సమయాలలో ప్రజలకు మంచిదా, కాదా అని ఆలోచించడంతప్ప శాంక్షను అయిందా, లేదా అని ఆలోచిస్తు కూర్చుంటే ఎంతో నష్టం జరిగి పోతుంది అలాగే ఆ పనిని మొదలు పెట్టేశాం. ప్రజలు యిది మంచిపని అని నమ్మాలి అనుకున్నాం. ఆ విధంగా ముందుకు వెళ్లడమే మంచి పద్ధతి అని నా ఉద్దేశం అందులోలోపం వుంటే ప్రజలే గొంతు పట్టుకుంటారు. అందులో సందేహమేమీలేదు. ఆ విధంగా దానిని కడుతున్న ప్పుడు సెంట్రల్ పి. డబ్లు డి. మంత్రి నందాగారు ఒక సమావేశానికివచ్చి బెజ వాడలో 'నేను పి. డబ్లు. డి. మంత్రిని, యిలాంటి బ్రహ్మాండమైన ప్రాజెక్టు యిక్కడ నిర్మాణంలో వున్నదని నాకు తెలియనే తెలియదే!' అన్నారట ఎస్టిమే షన్ లేదు, శాంక్షన్‌లేదు. పదిలక్షల ఎకరాలకుపైగా దానివలన రక్షించబడు తాయి. ఇది మంచిపనిగదా అని ఏమీలేకపోయినా కట్టేయడం ఆరంభించాము.

శ్రీ తేన్నేటి విశ్వనాథం·— ఎస్టిమేషన్ లేకుండాకాదు, శాంక్షన్ లేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి — ఎస్టిమేషన్‌లేనివి కూడా చెబుతాను, అప్పుడు శ్రీకాకుళం జిల్లాలోగానివ్వండి, విశాఖపట్నం జిల్లాలో కానివ్వండి 16 ప్రాజెక్టు ప్రారంభించాము. అదృష్టవశాత్తు ఆ తరువాత మంత్రివర్గంలో కూడ నేను పి డబ్లు. డి. మంత్రిగా వుండడంచేత, ఆ తరువాత ఎస్టిమేట్సు వేయించి శాంక్షన్ చేయడం జరిగింది. అయితే యీ విధంగా తొందరగా జరిగిన పను లలో అక్కడక్కడ కొంత waste జరగకపోలేదు. ఏమైనా అత్యవసరమైన చోట ప్రజలకుమంచి జరుగుతున్నచోట వెనువెంటనే చేయడం అవసరం. ఈ వ్యవహారములో ఎంత ఆలస్యం జరుగుతూ వుంటుందో తెలుసుకోవ ల్యంటే ఒక విషయం చెబుతాను. పి తిమ్మారెడ్డిగారు వ్యవసాయశాఖ మంత్రిగా వుండగా వ్రాసిన ఫైలు ఇంకా వస్తున్నాయి

శ్రీ తెన్నేటి విశ్వనాథం ·— అంత గట్టిగావ్రాశారన్నమాట (నవ్వులు)

శ్రీ ఎన్. సంజీవరెడ్డి .— తరువాత, లెజిస్లేషన్స్ తొందరగా తొందరగా తీసుకువస్తున్నారు, drafting బాగావుండడంలేదు అన్నారు మనకు లీగల్ డిపార్టు

మెంటు వుంది, వారి సలహా ఎప్పుడూ వుంటుంది దానికితోడు మనమొక లా కమిషన్‌ను ఏర్పాటు చేసుకున్నాం. వారుకూడా పరిశీలన చేస్తారు. వాటిని గూర్చి చూసుకొనవచ్చును. శాసనసభ్యులకు కావలసిన సౌకర్యాలగూర్చికూడా విశ్వనాథంగారు చెప్పారు. Indirect గా కన్సెషన్స్ యివ్వడంకంటే, వారు దేశమంతా తిరుగుతూ వుంటారు, ఎన్నో పనులు చేయవలసి వుంటుంది. కాబట్టి రు. 150 నుండి 200 రూపాయలకు వేసుకుందామని మీరంతా అంటే నాకు ఆక్షేపణ లేదు. ఆవిధంగా చేసుకోవచ్చు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— డబ్బుతో యీ సౌకర్యాలను నేను equate చేయలేదు. Money వున్నప్పటికి, మాకు రూమ్స్, సెక్రెటేరియట్ కావాలి. (నవ్వులు)

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— దానికి నాకు ఆక్షేపణ లేదు. ఇదేమీ పెద్ద మొత్తంకాదు. పార్టీలకు ప్రత్యేక రూమ్స్ వుండవలసిందే. అయితే ఎప్పుడు ఏవి పుడుతున్నాయో, ఎప్పుడు పోతున్నాయో తెలీడంలేదు. (నవ్వులు)

శ్రీ తెన్నేటి విశ్వనాథం — మా ప్రాంతంలో 'పురిటిగది' అని ఒక గదిని కేటాయిస్తాము. (నవ్వులు)

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— స్పీకర్ గారికి వ్రాస్తే ఆ విషయం ఆలోచించు కొనవచ్చును.

మిస్టర్ స్పీకర్ — అప్పుడే విశ్వనాథంగారి పార్టీనుండి ఒకరిద్దరు వెళ్ళిపోతున్నట్లుగా నాకు వుత్తరం వచ్చింది.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— నేను వెళ్ళిపోలేదండి, నాకు యివ్వవచ్చు. (నవ్వులు)

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :— "ప్రభుత్వోద్యోగులయొక్క grievances శాసన సభలో చెప్పవద్దు అంటారు" అన్నారు నిజమే. ఆవిధంగా చెప్పడం మంచిది కాదని నా వుద్దేశం. దానివల్ల ఎన్నో యిబ్బందులు వస్తాయి ఆ విషయం విశ్వనాథంగారికికూడా తెలుసు. ఎంతో వత్తిడి వస్తుంది. దానిని తట్టుకోవడం కష్టమవుతుంది. ఎంతోమందిని displease చేయవలసివస్తుంది. ఎక్కడయినా, ఏదయినా జరిగితే ఆ మంత్రిగారికి వ్రాసి కనుక్కోండి. వారు దానికి సంబంధించిన సెక్రటరికి పంపుతారు, కనుక్కుంటారు అంతేగాని, ప్రతి విషయాన్ని శాసన సభలోనికి తీసుకురావడంవల్ల ఆఫీసర్సుకు ఆ విధంగా చేయడానికి చాలా ఆలస్యం చేయడం అవుతుంది. ప్రతివారు ప్రతిసభ్యుని తీసుకువచ్చి వారితో వత్తిడి చేయడం మవుతుంది. అందువలన ఆ పద్ధతి మంచిదికాదని మనవిచేస్తున్నాను. ఇది చాలా ప్రమాదాలకు దారితీస్తుంది. ఏదయినా జరిగితే మాకు వ్రాయండి.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :— నేను అసెంబ్లీలో అనిచెప్పలేదు. ఇంతకూ వారు చెప్పిందేబాగుంది, చేయనక్కరలేదు. కాని అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్ వేయాలనిచెప్పాను

శ్రీ ఎన్. సంజీవరెడ్డి —అవి ఫ్రాన్సులో వున్నాయన్నారు. నేను వారు చేసినంత స్టడీ చేయలేదు కాబట్టియిప్పుడు అవుననిగాని, కాదనికానిచెప్పలేను. ఐయామ్ వేరీసారీ. ఇండియాలో లేవు. ఇంగ్లండులో వుందో లేదో తెలియదు. అందువల్ల, నేనుయిప్పుడు దానినిగురించి ఏమీకమిట్ కాను చాల ఆలోచించాలి. కొత్తగా సెటప్ చెయవలసివుంటుంది. ఇప్పుడేమీలేదు. 'I cannot say. Yes' or No'. I am very sorry.

ఇక, సెలక్టుకమిటీలలో సమాన గౌరవంయివ్వాలన్నారు. గౌరవం వుంది. కాని సెలక్టుకమిటీలలో కూడా పార్టీల బలం రిఫ్లెక్ట్ కావాలి కమ్యూనిస్టు పార్టీకి రెండు, ఇప్పుడే కొత్తగావచ్చిన విశ్వనాథంగారి పార్టీకి రెండు—ఆఫీషియల్ గా నాకు యింతవరకు ఆ పార్టీవచ్చినట్లు తెలియదు. మీరుకూడ అందులో ఎంతమందివుంటారో చూచుకున్నతరువాత తెలియజేద్దామనుకున్నారేమో.— కాంగ్రెసుపార్టీకి రెండు అంటేఎట్లా? విశ్వనాథంగారివంటివారు ఒకరున్నా he is ఈక్వివలెంట్ టు ఎ లార్జ్ నంబర్ ఆఫ్......

శ్రీ తెన్నేటి విశ్వనాథం —మెజారిటీవారినే వుంచుకోమనండి కాని యింత మెజారిటీ ఏమిటి? Excuse me, Sir for interrupting often.

మిస్టర్ స్పీకర్ —ఆది ప్రజలేయిచ్చారు.

శ్రీ తెన్నేటి విశ్వనాథం :—సెలక్టుకమిటీలో మనమిచ్చినదే కదా. 15—9 వుంటే ఎట్లా? 13—11 వుంటే బాగుంటుంది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి —లక్ష్మణదాసుగారు మంత్రులకు యిచ్చే పిటీషన్సు త్వరగా చూడలన్నారు. కాని, కొన్నియిబ్బందులుంటాయి. ఒక్కొక్కసారి క్రిందికి పంపవలసివుంటుంది. ప్రాజెక్టులవిషయంవస్తే యింజనీర్లకు పంపితెల్సు కోవలసివుంటుంది. కనీసం యీ ఒక్కసభ్యులైనా ప్రభుత్వంచేసిన పనులను చేశారనిచెప్పినందుకు నాకుసంతోషంగావుంది. అదిశాలూకా బిల్డింగుకట్టిన దానికి......ప్రారంభోత్సవం చేయడానికి నన్నేరమంటున్నారు. కాని, ఎప్పుడు వీలవుతుందో, ఎప్పుడుపోగలనో యిప్పుడేచెప్పలేను. కాని, చాల సంతోషం. ఇంగ్లాండులో ప్రధానమంత్రి మంత్రులపైనకూడ సి.ఐ.డి.లను వేశారన్నారు. కాని, యిక్కడ మనకు అటువంటిదేమీ అవసరంలేదు. మంత్రులందరి తరఫున నేనే జవాబుదారీ. ఎవరికీ అనుమానం వుండనక్కరలేదు. 16 మంది తరఫున నేనొక్కడనే జవాబుదారి. ఎవరేమిచేసినా— I am prepared to take the responsibility because they are my colleagues

నారాయణరెడ్డిగారు చాల కన్‌స్ట్రక్టివ్ గాచెప్పారు. నాన్—రెవిన్యూ డిపార్టుమెంటులకు కూడ ఐ.ఎ.ఎస్. కోటా ఇన్‌క్రీజు చేయాలన్నారు. దీనికి ఇండియా గవర్నమెంటువారు ఒప్పుకోవాలనుకుంటాను. ఇది మనం యిచ్చేది కాదు. ఇండియా మొత్తానికి వారుఒక పాట్రన్ పాలో అవుతున్నారు. వారు ఒప్పుకుంటే-నాకు ఆక్షేపణలేదు.

ఇతర డిపార్టుమెంటులలోకూడ చక్కగా పనిచేసేవారున్నారు. ఇది మన ఒక్క స్టేటుకు సంబంధించినదికాదు. ఇది అన్ని రాష్ట్రాలకుకూడ వర్తిస్తుంది.

ఎం. ఎల్. ఏలు యిచ్చిన రిప్రజెంటేషన్సు అక్నాలెడ్జ్ చేయాలన్నారు. I left instructions in my Secretariat to acknowledge immediately నేను మా సెక్రటరీకి, పి. ఎ. లకు కూడ వెంటనే రిసీవ్‌చేసినట్లుగా వ్రాయమని స్టాండింగ్ ఇన్‌స్ట్రక్షన్సుయిచ్చాను ప్రతిదానికీ నేను వ్రాయకపోవచ్చు, (we have reeived you reprsentation) అని జవాబు వెంటనే యివ్వమని మా స్టాఫ్‌కు చెప్పాను మిగిలిన మంత్రులుకూడ అట్లాగే చేస్తారు. సెక్రటేరియట్‌లో ఫైనల్‌గా డెసిషన్ తీసుకున్న తరువాత...... అప్పటికి యీ సభ్యులు సభ్యులుగా వుంటారో లేదో... ..

శ్రీ టి. నాగిరెడ్డి—అంతకాలం పట్టుతుందని ముఖ్యమంత్రిగారే చెబుతున్నారు. ఇక మాకు భయమే సరైన సమాధానం రాదనే అనుకోవలసి వుంటుంది.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి—ఫైనల్ అక్నాలెడ్జ్‌మెంటు కోసం వైట్ చేయకుండా ఉయ్ హావ్ రిసీవ్డ్ యువర్ కమ్యూనికేషన్ అని ఎక్నాలెడ్జ్ చేయడానికి ఆ ప్రిన్సిపుల్‌ను నేను ఏక్సెప్ట్ చేస్తున్నాను. ఫైనల్ డెసిషన్ అంటే it depends upon the importance of matter ఇంపార్టెన్సునుబట్టి పుట్ అప్ విథిన్ 8 డేస్ అంటాము. ప్రతి పిటిషన్ మీద పుటప్ విథిన్ 8 డేస్ అంటే సెక్రటేరియట్‌వారిగతి ఏమి కావాలి? ఇంపార్టెన్సునుబట్టి, ప్రమాదంగావుండి, తగాదాలు వస్తుంటే ఒక్కొక్కసారి 8 రోజులుకాదు, టెలిఫోన్‌ద్వారాకూడ ఆర్డర్సు పాస్‌చేస్తాము. అన్నిటికీ ఒకే ప్రిన్సిపుల్ అప్లయి చేయాలంటే కష్టం.

వెంకటరెడ్డి యువకుడు, ఉత్సాహవంతుడు, నెల్లూరునుంచి వచ్చినాడు. ఆయన చక్కగా ఫ్లుయట్‌ంగా, ఫుల్ ఆఫ్ మెటీరియల్ మాట్లాడాడు ఇంకా బాగా ఆ ప్రాంతాలన్నీ తిరిగి ప్రభుత్వ దృష్టికి విషయాలు తెచ్చి, కార్యక్రమాలు చేయించగలడని ఆశిస్తున్నాను. వందేమాతరం రామచంద్రరావుగారు చక్కగా మాట్లాడారు. ఇంటెగ్రేషను గురించి, భారత్ గురించి మాట్లాడారు. వారు చెప్పిన భావాలతో నాకేమీ అభిప్రాయభేదంలేదు. నేను వారితో అంగీకరిస్తున్నాను. దేశంలో అలాంటి భావాన్నే పెంపొందించాలి. లేకపోతే దేశమే వుండదు. రాష్ట్రాలలోనివారుకూడ మా రాష్ట్రం మాజాతి అనుకుంటూ పోతే రాష్ట్రాలుకూడ వుండవని మనవిచేస్తున్నాను అందువల్ల, హిందువులు, మహమ్మదీయులు, క్రిష్టియనులు అనే భావాలులేకుండా, జాతిమత భేదాలు లేకుండా సఖ్యత కోసం యికముందుకూడ కృషిచేస్తారని ఆశిస్తున్నాను. మోహనరావుగారు, నర్సారెడ్డిగారుమాట్లాడారు. వావిలాల గోపాలకృష్ణయ్యగారు మామూలు ధోరణిలోనే మాట్లాడారు. యూనిటీ ఇన్ డైవర్సిటీ అని

స్టేటు అడ్మినిస్ట్రేషన్ గురించి మాట్లాడారు. ఆంధ్ర గురించి వచ్చినప్పుడు వారు కొంత ఉద్రేకంగా మాట్లాడతారు. ప్రభుత్వోద్యోగులపైన జనరలైజ్ చేసి చెబితే లాభం లేదంటారు, పర్టిక్యులరైజ్ చేసి చెబితే ఉద్యోగులు అట్లా చెప్ప కూడదు అంటారు, అన్నారు. కరప్షన్ ఇన్ ఏంటీ కరప్షన్ డిపార్టుమెంటు— దానిని చెక్ చేయడానికి ఎవరిని వేస్తారో, చెప్పండి అన్నారు. నేను ఏమైనా అంటే అన్‌పార్లమెంటరీ అవుతుందేమోనని భయంగాని—దీనివల్ల ఎవరైనా— ఆనెస్ట్‌గా పని చేద్దామనుకున్నా వారికి కూడ యిక లాభంలేదు అనే నిరుత్సాహం వచ్చేస్తుంది. ఇటువంటిది వారి దృష్టికి ఏమైనా వచ్చిందా ? మేము యీసారి మంత్రులమై ఆరు నెలలు అయింది. అధ్యక్షా, ఇదిగో యీ ఆఫీసరు కరప్ట్, యీ ఛార్జ్ అతనిమీద వున్నది, నేను విట్‌నెస్ యిస్తున్నాను. అని ఒక్క సమస్యనైనా తెచ్చారేమో వారినడగండి. మీరూములోకి తీసుకుపోయి అడగండి పర్టిక్యులరైజ్ చేస్తే అసెంబ్లీలో చెప్పాలా ? ఆ ఆఫీసరు నిజంగా కరప్టో కాదో తెలియదు కాని, అతను కరప్ట్ అనే వార్తలు పుట్టిస్తే పాపం. అతనికి ఎంత అన్యాయం చేసినట్లవుతుందో ఆలోచించండి. ఆధారాలుంటే చెప్పవచ్చు. నాకు గాని, ఏంటీ కరప్షన్ డిపార్టుమెంటుగాని, లేక అందుకు సంబంధించిన మంత్రికి గాని ఒక్క కేసుగురించైనా చెప్పలేదు. అసెంబ్లీలో ఎందుకుచెప్పాలి ? చెప్పాలంటే యింకా విధానాలు వున్నాయికదా. గోపాలకృష్ణయ్యగారు పెద్దలు, అనుభవజ్ఞులు, వారికి చెప్పే యోగ్యత నాకు లేదనుకుంటాను. వారిని యిప్పుడు మార్చగలననే ఆశ నాకు అంతకంటే లేదు.

శ్రీ వావిలాల గోపాలకృష్ణయ్య :—వారు మార్చగలరనే ఆశ నాకు కూడలేదు.

శ్రీ ఎన్. సంజీవరెడ్డి :—అట్టి ఆశ వారికీ లేదు. నాకూ లేదు. ప్రయత్నం చేసి లాభం లేదనుకుంటున్నాను. నాగిరెడ్డిగారు బంజరుభూముల పంపకం గురించిచెప్పారు. ఇది ఒక కంటిన్యూయింగ్ సమస్య. రెవిన్యూ మంత్రిగారు వీలయినంత త్వరగా యివ్వడానికి ప్రయత్నం చేస్తారు. ఇప్పటికే పది లక్షల ఎకరాలు యిచ్చారట, ఇంకా 3 - 4 లక్షలుండవచ్చు, కొన్ని తగాదాలలో వుంటాయి. 'A' and 'B' also apply for the same land. రామయ్య, పుల్లయ్య తగాదాలు పడుతుంటారు. నేను పదేండ్లు సాగుచేశానని ఒకరంటే, 5 ఏండ్లని యింకొకాయన అంటారు. తగాదా లేనివి యీ పాటికే యిచ్చేసి వుంటారు. ఇవ్వదలచుకొన్నప్పుడు యివ్వడానికి ఎవరికి ఆక్షేపణ వుండకూడదు. ప్రభుత్వం అంగీకరిస్తోంది. నాగిరెడ్డిగారు ఫారెస్టు లాండ్సుగురించి, కరువుగురించి చెప్పారు. వారికి జాబుల ద్వారా సమాచారం తెలిస్తే నాకు వచ్చిన వంటద్వారా తెలుస్తుంది. అప్పులు తెచ్చి ఖర్చుచేస్తుంటారు, కరువు వున్నది, కాని, నివారించే విధానం ఏమిటి ?.... కొన్ని లక్షల ఎకరాలు సాగులోకి తెచ్చాము. కె. సి. కెనాలు తేవడం వల్ల 80 వేలున్నది 3 లక్షల ఎకరాలకు పెరిగింది. తుంగభద్ర హైలెవెల్ కెనాల్ వున్నాయి. భైరవానితిప్ప ప్రాజెక్టు వున్నది. కొన్ని లక్షల ఎకరాలు క్రొత్తగా సాగులోకి వచ్చింది. ప్రాజెక్టులు టచ్ కాని ప్రాంతాలు కొన్ని

వున్నాయి. నాగిరెడ్డిగారు, నేను—యీ జనరేషన్ చేయలేకపోవచ్చు, కాని కనీసం ఒక ప్లాను, ప్రోగ్రాం అయినా వేసుకుంటే కమింగ్ జనరేషన్స వారైనా చేసుకోడానికి వీలుంటుంది. నా ప్రోగ్రాం ఏమంటే ప్రతి ఫామిలీకి ఒక నూయి ఎలక్ట్రిసిటీ వుండాలి ప్లాను వేశారుకదా యని రేపటినుంచి ప్రశ్నలు వేసి నన్ను బాధపెడితే లాభంలేదు. ఇప్పటికి యిది ఒక ప్లాను. 4, 5 ఎకరాలున్నవారికి ఒక బావి అయినా యివ్వాలి. నూతులు త్రవ్వితే నీరొచ్చేస్థలాలు చాలా వున్నయి. సబ్సిడిని పెంచడానికో, వున్నదానిని చిన్న రైతులకు అందడానికో ఏర్పాటు చేసి, ఎలక్ట్రిసిటీ యిచ్చినట్లయితే పొలం అంతా ఎండిపోయినా సరే ఆ బావి క్రింద మూడు నాలుగెకరాల పంటపండిందంటే—20 ఏండ్ల తరువాత అయినా సరే ఫామిన్ లేకుండా చేయడానికి వీలుంటుంది. నేను ఫైనాన్సు మినిస్టరు, ఫైనాన్సు సెక్రటరీ, ప్లానింగు మంత్రి అంతా కూర్చుని డిస్కస్ చేశాము. ఫామిన్ తగ్గించడానికి యీ ఎయిమ్‌తో ముందుకు పోతామని మనవి చేస్తున్నాను. మీరు యీ అవకాశం యిచ్చినందుకు చాల సంతోషం....

*Mr. Speaker :*

"*Order, Order* · It being 1-30 p.m. now, under Rule 157 (3) of the Andhra Pradesh Legislative Assembly Rules, I proceed successively to put forth the questions on other Demands—

*The question is*—

"That the Government be granted a sum not exceeding Rs. 47,86,000 under Demand No. VIII—State Legislature" and

"That the Government be granted a sum not exceeding Rs. 1,86,48,000 under Demand No. IX—Heads of State, Ministers Head-quarters staff".

The Motions were adopted and the Grants made.

I shall now put the remaining Demands to the vote of the House.

*The question is*—

"That the Government be granted respective sums not exceeding the amounts shown in the third column of the Notice of Demands, dated 20th June, 1962, in respect of the following heads of Demands, entered in the first column thereof —

| *Demands Nos.* | | Rs. |
|---|---|---|
| III | (3) Taxes on Vehicles | 98,97,300 |
| IV | (4) Sales Tax Administration | 56,72,400 |
| V | (5) Other Taxes & Duties Administration. | 8,52,600 |
| VI | (6) Stamps Administration | 16,47,200 |
| VII | (7) Registration Department | 27,94,000 |
| XI | (11) Administration of Justice | 1,17,81,800 |

| | | | |
|---|---|---|---|
| XIII | . | (13) Police .. .. .. | 6,42,57,900 |
| XIV | . | (14) Central Stores Purchase Department, Weights and Measures, etc. | 61,59,200 |
| XV | .. | (15) Miscellaneous Departments .. | 66,71,300 |
| XVI | .. | (16) Mines and Archaeology etc. . | 13,16,100 |
| XXVIII | .. | (28) Interest on Capital Outlay on Multi-purpose River Schemes. | 2,76,18,000 |
| XXXI | .. | (31) Public Works .. .. | 9,39,38,300 |
| XXXII | .. | (32) Famine Relief .. .. | 97,50,500 |
| XXXIII | .. | (33) Pensions .. .. | 2,19,20,000 |
| XXXIV | .. | (34) Territorial and Political pensions | 18,50,000 |
| XXXV | .. | (35) Privy Purses and Allowances of Indian Rulers. | 31,300 |
| XXXVI | .. | (36) Stationery and Printing .. | 1,35,99,600 |
| XXXVIII | .. | (38) Miscellaneous .. .. | 1,77,45,100 |
| XL | .. | (40) Other Miscellaneous Contributions and Assignments. | 95,69,200 |
| XLII | .. | (42) Capital Outlay on Improvement of Public Health. | 54,59,000 |
| XLIII | .. | (43) Capital Outlay on Schemes Agricultural Improvement and Research. | 28,17,000 |
| XLIV | .. | (44) Capital Outlay on Industrial Development. | 4,56,14,700 |
| XLVIII | .. | (48) Capital Outlay on Public Works | 4,55,26,500 |
| XLIX | .. | (49) Other Works .. | 8,00,000 |
| LI | . | (51) Commuted Value of Pensions .. | 37,02,000 |
| LII and | .. | (52) Capital Outlay on Schemes of Government Trading. | 10,15,86,300 |
| LIII | .. | (53) Loans and Advances by the State Government. | 15,91,76,000 |

The Motions were adopted and the Grants made.

1-31 p.m.

The House then adjourned till Half past Eight of the Clock on Friday, the 27th July, 1962.